



# వుదయం







హైదరాబాద్ | బుధవారం, డిసెంబర్ 10, 2025 | CIRCULATED SINCE 25 YEARS TELUGU DAILY Estd. 1999 | సంపుటి : 26 | సంచిక : 274 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | www.voodayam.com | Followus on Social Media: /voodayam


## సోనియా గాంధీకి కోర్టు నోటీసులు..!

- పౌరసత్వం రాకముందే ఓటరు జాబితాలో ఆమె పేరు
- ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ
- వచ్చే ఏడాది జనవరి 6కు తదుపరి విచారణ

12



## ఎస్ఐఆర్ కొనసాగాల్సిందే

- రాష్ట్రాలకు స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- బీఎల్ఓల భద్రతకు తగిన ఆదేశాలు జారీ చేస్తా
- అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటాం : ఎన్నికల సంఘం

12



12

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు

ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోడీ





## రెండో రోజు వెల్లువలా పెట్టుబడులు

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ముందుకొచ్చిన కంపెనీలు

- పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు
- ఫార్మా సెక్టార్.. క్లీన్ ఎనర్జీలో భారీ ప్రాజెక్టులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఒప్పందాలు
- ఫుడ్ ప్రాసెసింగ్.. డేటాసెంటర్లు
- ప్రత్యక్షంగా 10 వేల మందికి..
- పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడను న్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఇన్‌ఫ్రాకీ డిసి పార్క్స్ 150 ఎకరాల్లో 1 గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టేందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన–అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం–వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.

వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్–డ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్...

మిగతా 12లో...

## చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం

- అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- ముఖ్యమంత్రితో సినీ ప్రముఖులు సమావేశం



## చెన్నుపాటి ఆశయాలను కొనసాగిద్దాం

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్




**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి :**

బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి ఉపాధ్యాయుల కోసం సంఘం పెట్టుకునే స్వేచ్ఛను సాధించి, ఎలిమెంటరి టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి, ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడుగా చరిత్రలో నిలిచిపోయిన నేత చెన్నుపాటి లక్ష్మయ్య అని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే యుటిఎఫ్ కార్యకర్తల..

మిగతా 12లో...

TELANGANA RISING GLOBAL SUMMIT

## నేడు గ్లోబల్ సమ్మిట్‌కు స్కూల్ విద్యార్థులు

- ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులు మాత్రమే
- ఎంపిక బాధ్యత రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌దే

12

## ఆర్థిక రంగానికి 'బూస్టర్ డోస్' పర్యాటకమే

- 2047 నాటికి జీఎస్డీపీలో 10% వాటా...
- యువతకు భారీగా ఉపాధి కల్పించడమే లక్ష్యం
- అత్యాధునిక మౌలిక వసతులు, భవిష్యత్ వ్యూహాలు
- వారసత్వ సంపదపై అవగాహన పెరగాలి

పర్యాటక దృష్టికోణాన్ని వెల్లడించిన మంత్రి జూపల్లి




**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం కీలకం కానుందని, 2047 నాటికి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ)లో పర్యాటక రంగం వాటాను 10%కి పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 – గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా "తెలంగాణ అనుభవాలు – వారసత్వం, సంస్కృతి – ఫ్యూచర్ రెడీ టూరిజం" అనే అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు కీలకోపన్యాసం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశంలో జరిగిన ఈ సమ్మిట్‌ను ప్రశంసిస్తూ, 2047 నాటికి $3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని కేవలం సంఖ్యాత్మక సూచికగానే కాకుండా, రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి మార్గంగా మంత్రి జూపల్లి అభివర్ణించారు. తెలంగాణ సాధన కోసం జరిగిన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బలమైన ఆర్థికాభివృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వనరులు తక్కువగా ఉన్న అనేక దేశాలు పర్యాటకాన్ని ప్రధాన..

మిగతా 12లో...

## సీఎం ప్రజావాణిపై హరీశ్‌రావు నిరాధార ఆరోపణలు

- దిగజారి మాట్లాడుతున్న సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు
- సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి



**వుదయం, హైదరాబాద్ :**

సీఎం ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కారంలో దాదాపు 70% సక్సెస్ రేటు ఉందని, కానీ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు సీఎం ప్రజావాణిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణా ళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి అన్నారు. వాస్త వాలు తెలుసుకోకుండా హరీశ్‌రావు మాట్లాడడం సరికాదన్నారు. శుద్ధ అబద్ధాలతో.. తప్పుడు సమాచారంతో హరీశ్‌రావు కాలం గడుపుతున్నారని చిన్నారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని ప్రజాభవంలో అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయన్నారు. కరీంనగర్‌కు చెందిన గొడుగు నాగరాజు...

మిగతా 12లో...

## రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

- ఉస్మానియా వేదిక సీఎం ప్రకటించాలి
- కార్యాచరణకు విద్యార్థి సంఘాలు పిలుపు



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికల నిర్వహించాలని ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ఉస్మానియాలో జరిగే సభలో విధి విధానాలు ప్రకటించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు ఆవశ్యకత" అనే అంశంపై మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పృథ్వి, ఎఐడిఎస్ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీతీష్,పిడిఎస్యూ రాష్ట్ర కార్యదర్శి ఎ.సాంబ, జార్జిరెడ్డి పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు డా.నాగేశ్వర్ రావు, పిడిఎస్యూ విజృం భణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్, తెలంగాణ యువజన సంఘం శశంకార్,కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు ,గాయకుడు తెలంగాణ శ్యామ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గత రెండు దశాబ్దాల కాలంలో జరిగిన ఘటనలు ఆధారంగా విద్యార్థి సంఘాల ఎన్నికలలో నిషేధించారని దాని వలన సమాజంలో రాజకీయాల్లో విలువలు, నీతి, నిజాయితీ తగ్గి రౌడీలు,..

మిగతా 12లో...

## ఇండోనేషియాలో అగ్నిప్రమాదం

పలువురు మృతి

బ్యాటరీ పేలుడే కారణమా?

12

## పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు ఎగ్జామ్స్

- రాష్ట్ర విద్యాశాఖ ప్రకటన
- ఒక్కో పరీక్షకు నాలుగు రోజులు గ్యాప్!



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో 2025–26 విద్యా సంవత్సరానికిగానూ పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అన్ని సాధారణ అకడమిక్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొంది. ఆబ్జెక్టివ్ టైప్ (పార్ట్–బి) ప్రశ్నలకు చివరి 30 నిమిషాల్లోనే సమాధానాలు రాయాలని స్పష్టం చేసింది. ఇక ఫిజిక్స్, బయాలజీ పరీక్షలు

మిగతా 12లో...

# వుదయం సంపాదకీయం

## ఇండిగో సంక్షోభం.. ఇదిగో పరిష్కారం

ఇండిగో సంక్షోభం కారణంగా ఇప్పుడు దేశం మొత్తం పబ్లిక్ రంగం ప్రాధాన్యతపై చర్చ మొదలైంది. వేలాదిమంది సోషల్ మీడియాలో పబ్లిక్ రంగం పాత్ర ఈ దేశ విమానయాన రంగంలో షోషించిన నిర్మాణాత్మక పాత్రపై అనేక చర్చలు జరుగుతున్నాయి. పబ్లిక్ రంగం పాత్రను చరిత్రలోనే మనం తొంగిచూస్తే అనేక విజయాలు మనకు కనిపిస్తాయి. భారత దేశంలో పబ్లిక్ రంగం అనేది సాధారణ ఆర్థిక వ్యవస్థలో ఒక రంగం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యపు సామాజిక, ఆర్థిక బలాన్ని నిలబెట్టే స్తంభం. స్వాతంత్ర్యం తర్వాత ఈ దేశం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రజల అవసరాలను కేంద్రంగా పెట్టుకున్న ఆర్థిక నిర్మాణం అవసరమైంది. అదే బాధ్యతను పబ్లిక్ రంగం నెరవేర్చింది. బ్యాంకింగ్ నుంచి రైల్వేలు, విమానయానం, కోల్ ఇండియా నుంచి స్టీల్ అథారిటీ వరకు, కోట్లాది ప్రజల ప్రయాణాలు, పొదుపులు, ఉపాధి, జీవన ప్రమాణాలు పబ్లిక్ రంగాలపై ఆధారపడి ఉన్న వాస్తవం. లాభాలను కంటే ప్రజల అవసరాలను ముందుకు పెట్టడం, దూరప్రాంతాలకు సేవలు చేర్చడం, సామాజిక సమానత్వాన్ని చూపించడం ఇవన్నీ పబ్లిక్ రంగం నుంచే సాధ్యమయ్యాయి. నిర్లక్షం నిప్పు.. ఎవరిది తప్పు కానీ నేడు ఈ రంగం దాడులు పెరుగుతున్నాయి. ప్రైవేటీకరణను అభివృద్ధి అని అమ్మే ప్రభుత్వాలు పబ్లిక్‌రంగ సంస్థలను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నాయి. లాభాల్లో ఉన్న సంస్థలకూ 'స్ట్రాటజిక్ డిస్ఇన్వెస్ట్‌మెంట్' పేరుతో వేలం వేయడం సాధారణమైంది. ప్రజల సొమ్ముతో నిర్మించిన సంస్థలను కొంతమంది కార్పొరేట్ వర్గాలకు అప్పగించడం ద్వారా ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థను క్రిమినలైజ్ చేస్తున్నాయి. బ్యాంకులను విలీనాలు, మూసివేతల దిశగా నెట్టడం, బొగ్గు బ్లాకులను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం, రైల్వే, ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలను విడదీసి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం ఇవన్నీ ప్రజలపై భారాలు మోపే నిర్ణయాలే. ప్రైవేటు రంగం లాభాలను మాత్రమే చూసే క్రమంలో సామాజిక బాధ్యతలు, ధర నియంత్రణ, గ్రామీణ సేవలు అన్నీ అరుదైపోయే ప్రమాదం ఉంది. భారతదేశం లాంటి అసమానతలున్న దేశంలో పబ్లిక్‌రంగం కేవలం వ్యాపారం కాదు. అది సామాజిక సమీకరణ యంత్రాంగం.లాభాలు లేకున్నా సేవలను విరమించకుండా కొనసాగించగల రంగం ఇదొక్కటే. Also Read అక్రమ బహిష్కరణలు ఆగేదెన్నడు? ప్రైవేటీకరణ పేరుతో పబ్లిక్ రంగాన్ని ముసుగులో హరించడం నేరం. ఒక తరానికి చెందిన సొమ్ము, శ్రమ, కలలతో నిర్మించిన ఈ ఆస్తులు దేశ భవిష్యత్తుకు కేవలం పెట్టుబడులు కాదు, రక్షణ. ప్రస్తుత అసమానతలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో పబ్లిక్ రంగం బలోపేతం అత్యవసరం. ఉపాధి తగ్గిపోతున్న సమయంలో పబ్లిక్ రంగ విస్తరణ తప్ప మరే ప్రత్యామ్నాయం లేదు. చిన్న, పెద్ద, మధ్యతరగతి ప్రజలందరూ ఆధారపడే భద్రతా వల ఈ రంగమే. కాబట్టి పబ్లిక్ రంగాన్ని రక్షించడం అనేది కేవలం గతాన్ని కాపాడడం కాదు, భవిష్యత్తును కాపాడడం. కానీ పాలకులు ప్రజలకంటే, దేశం అవసరాల కంటే పెట్టుబడి దారుల అవసరాలే మిన్నగా ఉంటున్నాయి. అందుకు ఉదాహరణే ఈ ఇండిగో సంక్షోభం అన్నది వాస్తవం. ఇండిగోలో ఇటీవలే బయటపడిన యాజమాన్య, వాటాదారుల మధ్య అధికార పోరు దేశ విమానయాన రంగం ఎంత అస్థిరంగా మారిందో ప్రత్యక్షంగా చూపిస్తున్న సంఘటన. మార్కెట్‌లో 60 శాతానికి పైగా వాటా ఉన్న సంస్థ ఒక్కరోజు అంతర్గత ఒడిదుడుకులకు లోనైతే దేశవ్యాప్తంగా వేలాది ఫ్లైట్లు రద్దయ్యే ప్రమాదం, ప్రయాణికులు ఇరుక్కుపోయే పరిస్థితి, షేర్ మార్కెట్‌లో కోట్లు ఆవిరయ్యే అనిశ్చితి, ఇవి అన్నీ ఒక్కసారిగా వెల్లువెత్తాయి. ఇది కేవలం ఒక కంపెనీ గొడవ కాదు; ఇది విమానయాన రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించిన ప్రభుత్వ విధానాల ఘోర వైఫల్యం. Also Read నెలసరి సమస్యలపై గురి పెట్టి..! ఎయిర్ ఇండియాను భారాలు అవుతున్న పబ్లిక్ రంగం అని తక్కువ చేసి, నష్టాలను ఉద్దేశపూర్వకంగా పెంచిన తరువాత అతి తక్కువ ధరకు ప్రైవేటు చేతుల్లో వదిలేసిన ప్రభుత్వం ఇప్పుడు ఇండిగో సంక్షోభం గురించి పెదవి విప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఒక పబ్లిక్‌రంగ విమానయాన సంస్థ పనిచేసేది కేవలం లాభాల కోసం కాదు; అది జాతీయ అవసరాలను తీర్చే బాధ్యతను కూడా మోసేది. దూరప్రాంతాలకూ, లాభం రానివాటికీ సేవలందించేది. అత్యవసర సమయాల్లో విదేశాల్లో ఇరుక్కున్న భారతీయులను కొలువరించేది. విపత్తుల సమయంలో రక్షణ చర్యల్లో పాల్గొనేది. ఇవన్నీ ప్రైవేట్ రంగం చేయగలదా? వారి బోర్డు సమావేశాల్లో వాటాదారుల ఒత్తిడి ఒక మూలను ఇరుకోబెడితే, ఆ రాత్రే ధరలు ఎగసిపడతాయి; సేవలు నిలిచిపోతాయి. Also Read బాలూ విగ్రహం చుట్టూ.. భావోద్వేగాల చిటపటలు ఇండిగో సంక్షోభం తర్వాత మార్కెట్ ఎలా స్పందించిందో చూస్తే భారత గగనయాన రంగం అనిశ్చితి ఎంత తీవ్రమో అర్థమవుతుంది.షేర్ ధర పతనంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందినా, సాధారణ ప్రజల సమస్య మాత్రం మరింత సూటిగా మెదులుతుంది. ప్రయాణ ఖర్చులు పెరగటం, టికెట్లు అకస్మాత్తుగా దొరక్కపోవటం, సేవా నాణ్యత పడిపోవడం, మార్గాల ఎంపిక పూర్తిగా సంస్థల ఖజాన, లాభాల లెక్కల ఆధారంగా నిర్ణయించబడటం. విమానయాన రంగంలాంటి కీలక రంగాన్ని పూర్తిగా ప్రైవేటుకు అప్పగించడం ఒక దేశ భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికి ముప్పే. విమాన రూట్ల కేటాయింపు, అత్యవసర ఎయిర్‌లిఫ్ట్‌లు, అభివృద్ధి చెందని ప్రాంతాలకు కనెక్టివిటీ వంటి సేవలను ప్రైవేట్ కంపెనీలు తమ బ్యాలెన్స్ షీట్‌లను చూసుకుని మాత్రమే నిర్వహిస్తాయి. అలా లాభం రాకపోతే, ఆ సేవలు నిలిచిపోతాయి. పబ్లిక్ రంగం ఉన్నప్పుడు మాత్రం లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజా ప్రయోజనాలే కేంద్రంగా నిలిచేవి. ఇది పబ్లిక్ రంగం ప్రాధాన్యతను సాక్ష్యాలతో రుజువు చేసే ముఖ్యమైన ఉదాహరణ. ఇండిగోలో జరిగిన మేనేజ్‌మెంట్ విభేదాలు, వాటాదారుల మధ్య అధికార యుద్ధాలు, అంతర్గత చెత్త పాలన దేశ విమానయాన రంగంలో ఒకే సంస్థ ఆధీనత ఎలా ప్రమాదకారకమో చూపుతున్నాయి. ప్రైవేట్ సంస్థల అప్రతిహత అధికారం, ప్రభుత్వ మౌన సమ్మతి రెండూ కలిపి ప్రజలకే భారమయ్యాయి. ఒక సంస్థ గందరగోళం కారణంగా దేశవ్యాప్తంగా వందల ఫ్లైట్లు ఆలస్యం కావటం అంటే, కొద్దిమంది పెట్టుబడిదారుల మీద దేశం మొత్తం ఆధారపడి ఉన్నదని అర్థం. ఇది అస్వాభావికమైన ఆర్థిక నిర్మాణం. ఇండిగో సంక్షోభం ఒక సంఘటన కాదు, అది ఒక సందేశం. దేశ విమానయాన రంగాన్ని పూర్తిగా ప్రైవేటు ఆధీనానికి అప్పగించినప్పుడు ఏమి జరుగుతుందో ఇది స్పష్టంగా చెబుతోంది. పబ్లిక్ రంగం మరింత బలపడాల్సిన అవసరం ఉంది. విమానయానాన్ని ప్రజా సేవగా తిరిగి నిర్వచించాల్సిన సమయం వచ్చింది. అప్పుడే ప్రజల ప్రయాణం సురక్షితం, అందుబాటు, సమానత్వం కలిగినదిగా ఉంటుంది. లేకపోతే ఇండిగో నేటి సంక్షోభం రేపటి మరింత పెద్ద దుర్ఘటనలకు పునాది మాత్రమే అవుతుంది.

# హక్కుల హననం మానవతకు వ్యతిరేకం

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచిపొయ్యాయి. అయినా నేటికీ ప్రజలు న్యాయం కోసం, హక్కుల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. కోట్లాదిమంది ప్రజలు ఇంకా దారిద్ర్య రేఖకు దిగువనే జీవనం గడుపుతున్నారు. వీరికి హక్కులు, న్యాయం అందించాల్సిన బాధ్యత ఎవరిది.? ప్రపంచంలో బలవంతులు, బలహీనులు అని రెండురకాల వారున్నారు. గతంలోనూ ఉన్నారు. వర్తమానంలోనూ ఉన్నారు. భవిష్యత్తులోనూ ఉంటారు. సహజంగా మానవ నైజం కోరేదేమిటంటే, బలవంతుడైనవాడు తన శక్తిసామర్థ్యాలను దుర్వినియోగం చేయకూడదు. బలహీనుల పట్ల ప్రేమ, దయ, జాలి, సానుభూతి, సహకార వైఖరిని అవలంబించాలి. బలవంతుడి శక్తి, బలహీనుడి అశక్తతను దూరంచేసి, అతడి బలోపేతానికి, ఎదుగుదలకు దోహద పడాలి. కాని ఎక్కువ సందర్భాల్లో ఇలా జరగడంలేదు. బలవంతుల చేతిలోనే అనేక హక్కులు, అధికారాలు ఉండిపోతున్నాయి. బలహీనుడికి వాటిలో కొంతకూడా ప్రాప్తం కావడంలేదు. అడుగడుగునా అన్యాయం, అభద్రత, హక్కుల ఉల్లంఘనే అతనికి ఎదురవుతున్నాయి. తద్వారా హక్కులు అనుభవిస్తున్న వారు, హక్కుల నిరాకరణకు గురైనవారు వేర్వేరు వర్గాలుగా ఏర్పడ్డారు. ఒకవైపు సమస్త వనరులపై అధికారం కలిగిన బలవంతుల వర్గం, మరోవైపు దేనిపైనా ఏ అధికారమూ లేని బలహీనుల వర్గం. ప్రపంచ చరిత్రలో ఇలాంటి అసమానతా దృశ్యాలు అనేకం గోచరిస్తాయి. నిజానికి భూప్రపంచంపై నివసించే ప్రతి మానవుడికీ సహజంగానే కొన్ని హక్కులున్నాయి. మనిషి మనిషిగా జీవించడానికి ఇవి అత్యంత అవసరం. ఇందులో జాతి, కులం, మతం, భాష, ప్రాంతీయతలకు అతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన ఉద్దేశ్యం. అలాంటి మానవ హక్కుల దినాన్ని 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 10 వ తేదీని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా జరుపు కుంటున్నారు. ఏవిధమైనటువంటి వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే ఈ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ లక్ష్యం. అంటే 1948 కంటే ముందు మానవహక్కుల భావన లేదని అర్థంకాదు. అది ఐక్యరాజ్యసమితి అధికారిక ప్రకటన మాత్రమే. మానవహక్కుల్లో అన్నిటికన్నా అత్యంత ప్రాధాన్యత కలిగిన మౌలిక హక్కు జీవించేహక్కు. దీన్ని కాదనే హక్కు అధికారం ఎవ్వరికీలేదు. దీనిపైన్నే ఇతర హక్కులన్నీ ఆధారపడి ఉంటాయి. ఒకవేళ ఈ హక్కునే గనక భంగపరిచినట్లయితే, ఇక మరే హక్కులూ మిగలవు. భూప్రపంచంలోని సమస్త ప్రజాస్వామిక చట్టాలు దీన్ని ఒక సహజ సిద్ధమైన, ప్రకృతి సిద్ధమైన ప్రాథమిక హక్కుగా గుర్తించాయి. న్యాయశాస్త్రం, చట్టాల ప్రకారం ఏ ఒక్కరినీ ఈ హక్కుకు దూరంచేయడం సాధ్యంకాదు. మానవుడు తాను నివసించే సమాజంలో చలన రహితంగా జీవితం గడపాలని అనుకోడు. క్రియాశీలంగా, ప్రభావ వంతంగా తన పాత్రను పోషించాలని కోరుకుంటాడు. ఇది అతని సహజమైన హక్కు. సమాజం ప్రగతి పథంలో పయనించాలంటే ఇది అవసరం. ప్రతివ్యక్తి తన శక్తి సామర్థ్యాలకనుగుణంగా కృషి చేసే స్వేచ్ఛాయుత అవకాశాలున్నప్పుడే ఇదిసాధ్యం. నేటి ప్రజాస్వామ్య యుగంలో భావ ప్రకటనా స్వేచ్ఛను మానవుడి ప్రాథమిక హక్కుల్లో ఒకటిగా గుర్తించడం జరిగింది. ప్రతి వ్యక్తికీ తనభావాలను, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కూ, అధికారం ఉంటుంది. అభిప్రాయాలను ప్రకటించడానికి ఎంత స్వేచ్ఛా, అధికారాలున్నాయో, తిరస్కరించడానికి కూడా అంతే హక్కు ఉంటుంది. అయితే ఈ భావ ప్రకటనా స్వేచ్ఛను హద్దులు మీరి వినియోగిస్తే సమాజానికి హానికరం. మానవుడు తన వైయక్తిక జీవితంలో స్వేచ్ఛ, హక్కు కలిగి ఉండాలన్నది అంగీకృత విషయమే. అందులో బయటి వ్యక్తుల జోక్యం ఏవిధంగానూ ఉండకూడదన్నదీ సర్వసమ్మతమే. ఇది అతని హక్కు. ఇందులో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ ఉండదు. ఈ విధంగా సమాజంలో మానవుడికి అనేక హక్కులు ప్రాప్తమైఉన్నాయి. సాధారణంగా ప్రపంచంలో మానవ హక్కుల భావన మాగ్నాకార్టాతో ప్రారంభమైందని చెబుతారు. కాని వేయిన్నర సంవత్సరాల నాడే నాటి ఆటవిక సమాజంలో మానవ హక్కుల్ని నిర్వచించి, మానవులందరికీ హక్కులు ప్రసాదించారు ముహమ్మద్ ప్రవక్త. జాతి, వర్ణం, లింగం, కులం, మతం, భాష, ప్రాంతం, రాజకీయం .. లేదా ఇతర కారణాలతో ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు, భావ ప్రకటనా సేచ్ఛహక్కు, తనకిష్టమైన మతధర్మాన్ని ఆచరించే, అనుసరించే, ప్రచారం చేసుకునే హక్కు, చిత్రహింసలు, క్రూరత్వం నుండి రక్షణ పొందే హక్కు, వెట్టిచాకిరీ, బానిసత్వం లాంటి దుర్మార్గాల నుండి రక్షణ పొందే హక్కు , సరైన కారణం, రుజువులు, సాక్ష్యాలు లేకుండా నిర్బంధించబడకుండా ఉండేహక్కు, నేరస్తులని అనుమానమున్నప్పటికీ, నిందితులని తేలే వరకు వారు నిరపరాధులే, కేవలం అనుమానం కారణంగా దోషులుగా, నేరస్తులుగా నిర్ధారించే అధికారం ఎవ్వరికీలేదు. ఇదివారిహక్కు. ఒక అభియోగం ఆపాదించబడినప్పుడు, పక్షపాత రహితంగా విచారణ పొందే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో గాని, విదేశాల్లో గాని పర్యటించే హక్కు, సురక్షిత ప్రాంతంలో ఏకాంతంగా జీవించే హక్కు, ఇవికాక, జీవించే హక్కు, సామాజిక భద్రతాహక్కు, భావ స్వాతంత్ర్యహక్కు, విద్యాహక్కు, పిల్లలు ఆడుకొనే హక్కు, బంధుత్వహక్కు. ప్రజాస్వామ్య హక్కు, కాపీరైటు హక్కు, జాతీయతా హక్కు, ఏ మత ధర్మాన్నయినా స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కు. ఇలాంటి అనేక రకాల హక్కులు మానవులకు ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు యావద్దేశ ప్రజలూ స్వతంత్ర భారతావనిలో తమ భవిష్యత్తు మహోజ్వలంగా ఉండగలదనీ, సకల జనులకూ ఈ సమస్త హక్కులు లభ్యం కాగలవనీ ఆశించారు. భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు కూడా ప్రజలు కలలు గన్న ఈ సుందర స్వప్నాన్ని సాకారం చెయ్యడానికి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సారధ్యంలో భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. భారత దేశాన్ని ఒక సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దాలని రాజ్యాంగ ప్రదాతలు దీక్షబూనారు. ఈ బృహత్ సంకల్పంతోనే వారు భారత రాజ్యాంగ్యాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా మలిచారు. రాజ్యాంగం ఇంత పెద్ద ఉద్గ్రంధం కావడానికి ముఖ్యకారణం, ఇందులో దేశం, దేశ ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఒక్కొక్క అంగాన్ని, శాఖను గురించి విపులంగా చర్చించడమే. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా అతి ముఖ్యమైన, ప్రధానాంగాలు మూడుంటాయి. అవి : శాసన వ్యవస్థ, పాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ. ఈ మూడు అంగాలూ సమన్వయంతో పని చేస్తేనే ఏ దేశమైనా సంక్షేమ రాజ్యంగా ఆవిర్భవిస్తుంది. ఈ మూడు వ్యవస్థలు తమ హక్కులు, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజల హక్కులు పరిరక్షించ బడతాయి. కాని దురదృష్టం ఏమిటంటే, మన దేశంలో ఈ మూడు వ్యవస్థలే ప్రజలకు ఏమాత్రం జవాబుదారీగా వ్యవహరించడంలేదు. అందుకే మానవ సమాజంలో వివక్ష, అణచివేత, అసమానత, హక్కుల ఉల్లంఘన కనబడుతున్నాయి, కొనసాగుతున్నాయి. కంచే చేను మేసిన చందంగా వ్యవస్థే పక్కదారి పడితే ఇక రక్షణ ఎక్కడ ఉంటుది? చాలా దేశాల్లో మానవ హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితులు నేటికీ కనిపిస్తున్నాయి. మణిపూర్ లో, ఫలస్తీనా లో ఏంజరిగిందో, ఏం జరుగుతోందో మనం చూస్తున్నాం. రాచరిక , నియంతృత్వ పాలనలు అంతరించి, ప్రజాస్వామ్యాన్ని పూల మాలగా స్వీకరించిన భారత్ లో సైతం మానవ హక్కుల హననం నిరంతరాయంగా కొనసాగుతోంది. యూపీ సహా అనేక రాష్ట్రాల్లో మనమీ దుర్మార్గాలను చూస్తున్నాం. యుద్ధాలతో విలవిల్లాడుతున్న దేశాల్లో, రాచరిక పాలన కొనసాగుతున్న దేశాల్లో మానవ హక్కులకు భద్రత లేదంటే ఒక అర్థముంది. కాని, ప్రజాస్వామిక దేశాల్లో కూడా మానవ హక్కుల హననం కొనసాగడం కంటే దారుణం ఇంకేముంటుంది.? అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని గొప్పలు చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా మన పాలకుల్లో చలనం రాకపోవడం విడ్డూరం, విషాదం. కాని భారత ప్రజలు చేయగలిగింది, తమకు అన్యాయం జరుగుతోందని, తమ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని భావించినప్పుడు, వాటికి సంబంధించిన ప్రత్యేక కోర్టులను, కమిషన్‌లను ఆశ్రయించవచ్చు. కాని ఇదిఅన్ని వేళలా, అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. ఏది ఏమైనా మానవుల్లో నైతిక స్పృహ జాగృతమైననాడు హక్కుల ఉల్లంఘన గురించి భయపడాల్సిన అవసరం ఉండదు. కోర్టులు, చట్టాలు తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత పరిష్కారాలు కావు. పాలకుల్లో పరివర్తన, ప్రజల్లో చైతన్యం వచ్చి, నైతిక విలువలు పరిఢవిల్లిన నాడే హక్కులు పరిరక్షించబడతాయి.



- యండి. ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్టు

# జంతువుల హక్కులను పరిరక్షించడం సామాజిక బాధ్యత

> 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది.

హక్కులు కేవలం మనిషికే కాదు జంతువులకూ ఉండాలన్న ఉద్దేశ్యంతో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ అనిమల్ రైట్స్‌ని ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌ని 1998లో ప్రపంచ దేశాలు ఆమోదించాయి. మానవ హక్కుల దినమైన డిసెంబర్ 10న జంతువుల హక్కుల దినంగా చేయడంద్వారా మనుషులు, జంతువులు ఒకటేనన్న సందేశం అందరికీ అందించడమే ఈ దిన ప్రధాన లక్ష్యం.మాంసం కోసం, వినోదం కోసం మానవులు అనేక రకాలుగా జంతువుల ప్రాణాలు తీస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది.భూమి మీద మనుషులతో పాటు ఎన్నో రకాల జంతువులూ ఉన్నాయి. వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. జీవం నుండి జీవం రావడం మాత్రమే కాదు. ఒక జీవ జాతి అదే జీవ జాతి నుండి మాత్రమే ఉత్పన్నం అవుతుంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం,ప్రధానంగా జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది.భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్య ప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ జంతు దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. జంతు సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్య ప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.




ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం.జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు.జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, జంతువులకూ తగిన గౌరవాన్ని అందజేయడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం అవసరం, అనివార్యం...

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పెన్ను గన్నులతో పోరాడిన యోధుడు రావెళ్ళ వెంకట రామారావు

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న ఎందరో పోరాట యోధులు, త్యాగ ధనులు ఎన్నో పోరాట పంథాలను ఎన్నుకున్నారు. అలాంటి వారిలో రావెళ్ళ వెంకట రామారావు ఎన్నదగిన యోధుడు. తన పెన్ను, గన్ను ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని, పోరాట స్ఫూర్తిని కల్పించి ఎందరికో మార్గ నిర్దేశనం చేశాడు. ఆయన తొలితరం కవి. సాయుధ దళ కమాండర్.

రావెళ్ళ వెంకట రామారావు (జనవరి 31, 1927 డిసెంబర్ 10, 2013) తెలంగాణ గర్వించ తగిన సాయుధ పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో పాటు, తన రచనలు, పాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచాడు.

అయన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినేపల్లిలో 1927, జనవరి 31 న రైతు కుంటుంబంలో లక్ష్మయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించాడు. భూమి కోసం, భుక్తి కోసం, నిజాం రాచరిక పాలనకు చరమగీతం పాడేందుకు, నైజాం దమన కాండ అంతం కోసం తుపాకి పట్టి దళ కమాండర్‌గా ముందుకు దూసుకు వెళ్ళాడు. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై, రావెళ్ల 1944 లో ఆంధ్ర మహాసభలో చేరాడు. 1947 ప్రాంతంలో "నవభారత", "స్వతంత్ర భారత" పత్రికలలో నైజాంపాలనను విమర్శిస్తూ అభ్యుదయ జానపద శైలిలో రచనలకు శ్రీకారం చుట్టాడు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో "తొలిదళ కమాండర్"గా పెన్నూ గన్నూ చేతబట్టి బరిలోకి దూకి పీడిత ప్రజల పక్షాన నిలిచి పోరాడాడు. రహస్య జీవితం గడుపుతూ పోరాట ఉద్యమం నిర్వహించాడు. 1948 అక్టోబర్ నుంచి 1952 డిసెంబర్ వరకు గుల్బర్గా, ఔరంగాబాద్, బీడ్, ఢిల్లీ, ఖమ్మం తదితర జైళ్లలో గడిపి...జైళ్లలో దుస్థితిని మార్చాలని 16 రోజులు నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా చదవడం, రాయడం సౌకర్యాన్ని సాధించాడు. ఢిల్లీ కేంద్ర కారాగారంలో ప్రముఖ కమ్యూనిస్టు నేత ఇంద్రజిత్ గుప్తా, మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి దశరథదేవ్, కే ఎన్ సింగ్, బర్దన్, కెప్టెన్ మహ్మద్ తదితరులు రావెళ్లకు సహచరులుగా ఉన్నారు. 1952 డిసెంబర్ 8వ తేదీన ఆయన జైలు నుంచి విడుదల అయ్యాడు. నేలకొండపల్లి మండలం బోదుల బండలో క్యాంపు నిర్వహణ సమయాన ఓ సైనికుడు జరిపిన కాల్పుల్లో ఒక తూటా రావెళ్ల శరీరంలోకి దూసు కెళ్లింది. అయినప్పటికీ శక్తినంతటినీ కూడగట్టుకుని ఆయన కాల్పులు సాగించి, సైనికులను పలాయనం చిత్తగించేలా చేశాడు. "జయశ్రీ" అనే కలం



పేరుతో 1947లో తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించి, తర్వాత... పురాతన్, క్రిషిక్, తెలంగాణ్యుడు, ఆర్.వి.ఆర్. పేరుతో ఎన్నో రచనలు చేశాడు. తన ఇంటినే ఓ కవితా కుటీరంగా మలుచు కున్నడు. ఆతరువాత గోకినేపల్లి కవిత కుటీరంలో నిరాడంబర జీవితం గడుపుతూ రచనలు సాగించాడు. రావెళ్ల పద్యరచనతో పాటు అనేక వచన రచనలు కూడా చేశాడు. తెలుగు, ఉర్దూల్లో అద్భుతంగా రాయడంతో పాటు అనర్గళంగా మాట్లాడే వాడు. దాశరథి, ఆరుద్ర, శ్రీశ్రీ తదితర ప్రముఖుల సహచరుడు. రావెళ్ల కవితా ఖండికల్లో పల్లెభారతి, జీవనరాగం, అనలతల్పం, రాగజ్యోతులు, చైతన్య స్రవంతి తదితరాలు ఆయన పేరెన్నిక గన్న రచనలు. "మధుర కవి", "కర్షక కవి" అనే బిరుదులను పొందాడు. అలాగే "గురజాడ సాహితీ అవార్డు", "దాశరథీ సాహితీ పురస్కారం", "జాషువా సాహితీ అవార్డు"లను అందుకున్నాడు.

"కదనాన శత్రువుల కుత్తుకలనవలీల
నుత్తరించిన బలోన్మత్తులేలిన భూమి వీరులకు
కాణాచిరా.. తెలంగాణ ధీరులకు మొగసాలరా...
భూగర్భమున నిధులు.. పొంగిపొరెడి నదులు
శృంగార వనతతులు.. బంగారముల పంట
నా తల్లి తెలంగాణరా.. వెలలేని నందనోద్యానమ్మురా...
కలుపు మొక్కలు ఏరేస్తేనే చేనుకు బలం..రజాకార్లను
తరిమేస్తే తెలంగాణకు వరం"...

అంటూ తెలంగాణ వీరులకు కాణాచిగా, తరగని నిధులు, నదులతో రత్న గర్భగా ఉన్న స్థితిని, రజాకార్లను తరిమే యాల్సిన అవసరాన్ని పరమాద్భుతంగా కవిత్వీకరించాడు.

2013, డిసెంబర్ 10 న గ్రామీణ ప్రాంతంలో జీవించిన గొప్ప ప్రజా కవి, గోకినపల్లి లోని తన స్వగృహంలో తుదశ్వాస వదిలాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవ కారకులు రావిచెట్టు రంగారావు

**నిజాం ఇలాకాలో తొలి తెలుగు గ్రంథాలయ స్థాపకులు రావిచెట్టు రంగారావు**

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానాధిపతి రాజా పార్థసారథి అప్పా రావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరు నాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు.

1897 సంవత్సరంలో రంగారావు కొందరు మరాఠీ మిత్రుల సహ కారంతో చతుర్వేదములు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంథాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళా లోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం.రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 జూలై 3, 1910) తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహా రావు, వేంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు.తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది. తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రి నుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబుదారు' అయ్యారు. తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథా లయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించబడింది. దాదాపు ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతలవద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరువందల రూపాయలు నిలువ చేశారు.

హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 26న రాజా నాయిని వెంకటరంగారావు బహద్దూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904లో స్థాపించారు. ఆ గ్రంథా లయం కోసం అనేక ముద్రణా లయాలకు, గ్రంథ విక్రయ శాలలకు లేఖలు వ్రాసి అనేక గ్రంథాలు ఉచితంగా, కొన్ని సగం ధరకు, మరికొన్ని పాతికశాతం ధరకు తెప్పించి ఇచ్చారు. హనుమ కొండలో బ్రిటిష్ పోస్టాఫీసు లేనందున గ్రంథాలను, పత్రికలను తమ పేరున హైదరాబాద్‌కు తెప్పించి హనుమకొండకు పంపేవారు. అంతే కాకుండా భాషా నిలయానికి స్వంత గృహవసతి కల్పించడానికి కూడా రంగారావు చాలా కృషి చేశారు.మునగాల రాజు, కొమర్రాజు లక్ష్మణరావుల సహచర్యంతో రంగారావు మద్రాసుకు తరచూ వెళ్ళేవారు. అక్కడ 1905 లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి స్థాపించి పుస్తక ప్రచురణలు ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్రణ మద్రాసులో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఉండగా పుస్తకాలను చందాదారులకు చేర్చడం, వ్యాపార, రవాణా కార్యక్రమాలను రంగారావు హైదరాబాద్ నుండి స్వయంగా చేపట్టారు. కుటుంబ మంతా మద్రాసుకు తరలి వెళ్లి ఆర్నెల్లపాటు అక్కడే నివసిస్తూ గ్రంథ మండలిని అభివృద్ధికి కృషి చేశారు. రావిచెట్టు స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచి, స్వదేశంలో తయారైన వస్తువుల ప్రచారానికి దృఢ సంకల్పంతో పనిచేశారు.భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్ధానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాల కోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూత పడి పోయింది. లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటు పడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీ నరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు. ప్రతి శుక్రవారం వారి ఇంట్లోనే స్త్రీ విద్య, శిశుపోషణ, గృహ నిర్వహణ, పాతివ్రత్యము, ఐకమత్యము మొదలయిన అంశాలపై ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించే వారు.1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్రయులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచు కొని ఉన్నత చదువులు చెప్పించారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది. మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్పై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.

.రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# గోవా నైట్‌క్లబ్ ట్రేడ్ లైసెన్స్ 2024లోనే పూర్తి..!



గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం ఈతితీవ) పై దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్ గురించి కీలక విషయం వెలుగులోకి వచ్చాయి. ఈ క్లబ్‌కు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ 2024లోనే పూర్తయినట్లు తెలుస్తోంది. 2024 మార్చిలోనే ఈ నైట్‌క్లబ్ ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసింది. అయినప్పటికీ.. దీని నిర్వహణ ఇంకా కొనసాగుతుంది.


నిబంధనల ప్రకారం.. దీనిపై చర్యలు తీసుకునే అధికారం అక్కడి పంచాయతీ అధికారులకు ఉంది. అయినా వారు ఆ క్లబ్ గురించి పట్టించుకోకపోవడం గమనార్హం. ఇక, ప్రమాదంలో మరణించిన వారిలో 20 మందిని గుర్తించి వారి స్వస్థలాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఇక, ఈ క్లబ్ నిర్వాహకుల మధ్య వివాదాలు ఉన్నాయని, దీని కూల్చివేతకు గతంలో నోటీసులు జారీ చేశామని స్థానిక సర్పంచి రోషన్ రెడ్కర్ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే, కొంతమంది అధికారులు దానిని అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు.

ఇక, ఆదివారం తెల్లవారుజామున క్లబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 25 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ క్రమంలో రోమియో లేన్ పేరుతో ఉన్న మరో రెండు వాణిజ్య సంస్థలను కూడా అధికారులు సీజ్ చేశారు. ఈ నైట్‌క్లబ్ యజమానులైన గౌరవ్ లూథ్రా, సౌరభ్ లూథ్రాలను అరెస్ట చేసేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే, ఘటన జరిగిన వెంటనే వారు విదేశాలకు పారిపోయినట్లు వెల్లడైంది. వారిని వీలైనంత త్వరగా పట్టుకునేందుకు గోవా పోలీసులు సీబీఐలోని ఇంటర్‌పోల్ విభాగంతో సమన్వయం చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.

## లాభసాటిగా ఉన్నచోట నుంచే భారత్ చమురు కొంటుంది

మాస్కో: భారత్ ఒక సార్వభౌమ దేశమని, ఎక్కడ లాభదాయకంగా ఉందనుకుంటే అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛ ఆ దేశానికి ఉందని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ పేర్కొంది. భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకునే విధానానికి కట్టుబడి ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేసింది. రష్యా నుంచి చమురు కొంటోందన్న అక్కసుతో అమెరికా.. ఇండియా నుంచి వస్తున్న ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఆ నెల చివరినాటికి దాన్ని 50 శాతానికి పెంచింది. ఇటీవల భారత్‌లో పర్యటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. ప్రధాని మోదీతో చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చమురు అంశాన్ని కూడా ప్రస్తావించారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా రష్యా కొనసాగుతుందని పేర్కొన్నారు. "నాకు తెలిసినంతవరకూ భారత్.. తన ఆర్థిక ప్రయోజనలకు అనుగుణంగా నడుచుకుంటుంది" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ సోమవారం పేర్కొన్నారు.

# భారత్ బియ్యంపై అదనపు సుంకాలు



ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్- అమెరికా చర్చలకు సిద్ధమవుతుండగా ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ నుంచి దిగుమతయ్యే బియ్యం (ఎనిటతిజీని తీతిఇవ)పై అదనపు సుంకాలు విధించాలనే యోచనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీశ్రీట ్తీబీఎజూ) ఉన్నట్లు తెలుస్తోంది. చౌకైన విదేశీ వస్తువులు అమెరికా ఉత్పత్తిదారులను దెబ్బతీస్తున్నాయని అక్కడి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ అదనపు సుంకాల గురించి యోచిస్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. అమెరికా రైతుల కోసం 12 బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ ప్రారంభానికి వైట్‌హౌస్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న ట్రంప్ మాట్లాడుతూ.. పలు దేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్‌లోకి డంప్ చేస్తున్నాయంటూ వస్తున్న వాదనలను తమ ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు రైతులు సబ్సిడీ బియ్యం దిగుమతులు అమెరికా మార్కెట్‌లను దెబ్బతీస్తున్నాయని, దేశీయ ధరలను తగ్గిస్తున్నాయని వాదించారు. దీనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రంప్ మాట్లాడుతూ.. వారు (పలు దేశాలను ఉద్దేశిస్తూ) మోసం చేస్తున్నారని.. సుంకాల విధింపు మార్గాన్ని అనుసరించవచ్చని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కెనడా నుంచి ఎరువుల దిగుమతుల పైనా ఆయన ప్రస్తావించారు.ఓ రైస్‌మిల్ సీఈఓ మెరిల్ కెన్నెడీ మాట్లాడుతూ.. అగ్రరాజ్యానికి తమ ఉత్పత్తులను డంప్ చేస్తున్న దేశాల్లో భారత్, థాయ్‌లాండ్ (్రష్టజీతిశ్రీజీనిట), చైనాలు ప్రధానంగా ఉన్నాయన్నారు. చైనా (అష్ట్రతినిజీ) వస్తువులు ఏకంగా ప్యూర్టోరికోలోకి కూడా వెళ్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక సంవత్సరాలుగా తామే ప్యూర్టోరికోకు బియ్యం ఎగుమతులు చేయడం లేదని వెల్లడించారు. వీటన్నింటివల్ల దక్షిణాదిలో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విధించిన సుంకాలు పని చేస్తున్నాయని.. అయితే, వాటిని రెట్టింపు చేయాలని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. వివిధ దేశాలపై విధించిన సుంకాలను పెంచాలా అని అడిగారు. ఇందుకు రైతులు బదులిస్తూ ఇతర దేశాల నుంచి వచ్చే ఉత్పత్తులను నియంత్రించాలని కోరారు. అమెరికా రైతుల ఉత్పత్తులను దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని వాణిజ్య కార్యదర్శి స్కాట్ బెసెంట్‌ను ట్రంప్ ఆదేశించారు. స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. వీటిలో భారత్, థాయ్‌లాండ్, చైనాలు ముందున్నాయన్నారు. మరిన్ని దేశాలు కూడా ఉన్నాయని, దీనికి సంబంధించి పూర్తి జాబితా అందిస్తామని తెలిపారు. వీటిపై సత్వరం చర్యలు తీసుకుంటామని ట్రంప్ హామీ ఇచ్చారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చల ప్రారంభానికి ముందే ట్రంప్ అదనపు సుంకాల గురించి ఆలోచనలు చేయడం గమనార్హం. ఇక, భారత్-అమెరికాల మధ్య ట్రేడ్ డీల్‌కు సంబంధించిన చర్చలు ఈనెల 10 నుంచి దిల్లీలో జరగనున్నాయి. ఇందులో పాల్గొనేందుకు అమెరికా డిప్యూటీ వాణిజ్య ప్రతినిధి రిక్ స్విట్జర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మన దేశంలో పర్యటించనున్నారు. ఈ చర్చల్లో భారత్ తరఫున వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ పాల్గొనున్నారు.

# అనంతనాగ్ అడవుల్లో రహస్య స్థావరాలు




దిల్లీ : లో పేలుడు (ఆవశ్రీప్తతి ఃశ్రీజీబబి అజీబవ) కేసును దర్యాప్తు చేసే కొద్దీ అనేక విషయాలు బయటపడుతున్నాయి. ఈ కేసుకు సంబంధించిన ఓ విషయంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) మంగళవారం జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా అటవీ ప్రాంతంలో సోదాలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ నిందితులు డాక్టర్ అదీల్ అహ్మద్, జాసిర్ బిలాల్‌లను పోలీసుల సహాయంతో ఎన్ఐఏ అధికారులు అనంత్‌నాగ్‌కు తీసుకువచ్చినట్లు తెలుస్తోంది.

అనంత్‌నాగ్ జిల్లాలోని మట్టన్ అటవీ ప్రాంతంలో ఉగ్ర ముఠాలు ఆశ్రయం పొందే పలు రహస్య స్థావరాల సమాచారాన్ని నిందితులు అధికారులకు తెలిపినట్లు సమాచారం. వారు వెల్లడించిన వివరాల ఆధారంగా అటవీ ప్రాంతం నుంచి కొన్ని అనుమానిత వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కేసుతో సంబంధమున్న మరికొందరిని అదుపులోకి తీసుకునేందుకు స్థానిక పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (అఖీఖఈ) మద్దతుతో జమ్మూకశ్మీర్‌లోని వివిధ ప్రదేశాల్లో సోదాలు జరుపుతున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఈ కేసులో అరెస్టైన అనుమానితులకు సంబంధించిన ప్రదేశాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు.

# ఇండిగో సంక్షోభం..

## దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో తనిఖీలు




ఇండిగో సంక్షోభం (ఎనిటతిఉనీ ఇతీతిబతిబ) ఇంకా కొనసాగుతూనే ఉంది. రెండు, మూడు రోజుల నుంచి పరిస్థితులు మెరుగుపడుతున్నా వందల సంఖ్యలో విమానాలు ఇంకా రద్దవుతూనే ఉన్నాయి. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాల్లో పరిస్థితులను అంచనా వేయడానికి తనిఖీలు చేపట్టాలని (ఔజీబితినీనిలితిటవ ంతితీజూనీతీబి ఎనిబజూవఇబితినీనిబ) సీనియర్ అధికారులకు విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ (ఆఉఅం) ఆదేశాలు జారీ చేసింది. విమానాశ్రయాలను వ్యక్తిగతంగా సందర్శించి, విమానాల కార్యకలాపాలను పరిశీలించి, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ తనిఖీలలో భాగంగా ప్రయాణికులు లేవనెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించింది.

ఇండిగో సంక్షోభం వంటి పరిస్థితులు భవిష్యత్తులో తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ సిన్హా పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం తలెత్తిన వెంటనే ప్రభుత్వం స్పందించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని.. ఎయిర్‌లైన్స్, విమానాశ్రయాల్లోని ఇతర అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం వల్ల సమస్యను త్వరగా కొంతమేరకు పరిష్కరించగలిగామన్నారు. ఇతర విమానయాన సంస్థలు విమాన ఛార్జీలను పెంచకుండా పరిమితులు విధించినట్లు తెలిపారు. సంక్షోభంపై ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు నివేదిక 15 రోజుల్లో అందుబాటులోకి వస్తుందన్నారు. హైటెన్షన్ తీగలను ఢీకొని కూలిన 'విమానం'.. అంధకారంలో 90 గ్రామాలు!ప్రస్తుతం చేపట్టిన ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లో భాగంగా పలువురు సీనియర్ అధికారులు ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, పుణె, గువాహటి, గోవా, తిరువనంతపురం విమానాశ్రయాల్లో ప్రత్యక్ష తనిఖీలు చేపట్టినట్లు పౌర వైమానికశాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ సిన్హా తెలిపారు. విమానాల ఆలస్యం, రద్దు వల్ల ప్రభావితమైన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, రిఫండ్ వంటి విషయాలపై సంబంధిత వాటాదారులందరితో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు.సర్వీసుల్లో స్వల్ప మెరుగుదల..ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికీ తమ సర్వీసుల్లో మెరుగుదల కనిపిస్తుందని విమానయాన సంస్థ ఇండిగో వెల్లడించింది. డిసెంబర్ 8న తమ నెట్‌వర్క్‌లోని అన్ని గమ్యస్థానాల్లో కలిపి దాదాపు 1,800 విమానాలను నడిపినట్లు ప్రకటించింది. విమానాల సర్వీసులపై ప్రయాణికులకు ముందస్తు నోటిఫికేషన్లు పంపుతున్నట్లు తెలిపింది. కార్యకలాపాలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది.

## కేంద్రానికి మాత్రమే పుదుచ్చేరి, తమిళనాడు వేర్వేరు

**: టీవీకే అధినేత విజయ్**

పుదుచ్చేరి: కరూర్ తొక్కిసలాట ఘటన అనంతరం టీవీకే అధినేత విజయ్ (ుఎఇ ఇష్ట్రతివట ఎతితీజీఎ) మొదటిసారి ప్రజల ముందుకు వచ్చారు. పుదుచ్చేరిలో నేడు నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. సభలో విజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే పుదుచ్చేరి, తమిళనాడు వేర్వేరని.. కానీ తామంతా కలిసే ఉన్నామన్నారు. పుదుచ్చేరికి మద్దతు ఇవ్వడం తన బాధ్యత అని పేర్కొన్నారు. సీఎం రంగసామి నేతృత్వంలోని అక్కడి ప్రభుత్వం డీఎంకే ప్రభుత్వం వంటిది కాదని.. ప్రతిపక్ష పార్టీలతోనూ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రత్యర్థి అయినా తమ పార్టీ నిర్వహిస్తున్న ర్యాలీకి అడగగానే భద్రత కల్పించిందని తెలిపారు. రాష్ట్ర పాలనకు సంబంధించిన విషయాలను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పుదుచ్చేరి ప్రభుత్వం నుంచి నేర్చుకోవాలని.. కానీ ఆయన ఎప్పటికీ నేర్చుకోరని విజయ్ అసహనం వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. దివంగత మాజీ సీఎం ఎం.జి.రామచంద్రన్‌కు పుదుచ్చేరితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ.. ఆ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తి రాష్ట్ర హోదా ఇవ్వాలని పునరుద్ఘాటించారు. తమకు రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నో సంవత్సరాల నుంచి 16 తీర్మానాలను ప్రవేశపెట్టినా.. కేంద్రం పట్టించుకోవట్లేదని విమర్శించారు.

# బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ నేతలతో జెలెన్స్కీ భేటీ


## శాంతి ప్రణాళికపై చర్చ

లండన్: శాంతి ప్రణాళికకు అంగీకారం తెలపాలంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి పెంచుతున్న వేళ లండన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్‌లతో జెలెన్స్కీ భేటీ అయ్యారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై వారితో దాదాపు రెండు గంటల పాటు చర్చించారు. ఉక్రెయిన్‌కు ఐరోపాలో ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ సన్నిహిత మిత్రదేశాలు. ఐరోపాలో శాంతి నెలకొనేందుకు రాబోయే కొన్ని రోజులు అత్యంత కీలకమని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ పేర్కొన్నారు.

## థాయ్, కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తతలు

బ్యాంకాక్: ఆగ్నేయాసియా దేశాలైన థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరు దేశాల మధ్య ఆదివారం కాల్పులతో ప్రారంభమైన ఘర్షణ.. సోమవారం వైమానిక దాడులకు దారితీసింది. తాజా ఉద్రిక్తతల్లో ఓ థాయ్ సైనికుడు, నలుగురు కంబోడియా పౌరులు మృత్యువాతపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత ఉల్లంఘించింది మీరంటే మీరేనంటూ ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి. థాయ్‌లాండ్, కంబోడియాల మధ్య దీర్ఘకాలంగా సరిహద్దు వివాదాలు ఉన్నాయి. వాటి మధ్య ఈ ఏడాది జులైలో ఐదు రోజులపాటు పెద్దఎత్తున ఘర్షణలు చోటుచేసుకోగా.. పదుల సంఖ్యలో సైనికులు, సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య అక్టోబరులో శాంతి ఒప్పందం కుదిరింది. అయితే వాటి సరిహద్దుల్లో ఆదివారం మరోసారి కాల్పులు చోటుచేసుకున్నాయి. కంబోడియా సైనికులు తొలుత కాల్పులు జరిపారని, దీంతో తమ సైనికులు ఇద్దరు గాయపడ్డారని థాయ్ ఆరోపించింది. కంబోడియా దళాలు మరోసారి కాల్పులకు పాల్పడటంతో తమ సైనికుడొకరు మరణించారని, మరో 8 మంది గాయపడ్డారని తెలిపింది. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల నుంచి 50 వేలమందికిపైగా ప్రజలను సురక్షిత స్థావరాలకు తరలించామని పేర్కొంది.

# విదేశీ వృత్తి నిపుణులకు రష్యా సరికొత్త వీసా




విదేశీ వృత్తి నిపుణులను ఆకర్షించేందుకు రష్యా సరికొత్త వీసాలను ప్రకటించింది. ఈ కొత్త వీసా కింద పలు రంగాల నిపుణులకు ఆ దేశంలో మూడేళ్లపాటు తాత్కాలిక లేదా శాశ్వత నివాసం పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనకు ముందే పుతిన్ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఉత్తర్వులపై సంతకాలు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయని మీడియాలో కథనాలు వస్తున్నాయి భారత్- రష్యా మొబిలిటీ ఒప్పందాన్ని బలోపేతం చేసేందుకు ఆ దేశ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త వీసా కార్యక్రమం వచ్చే ఏడాది ఏప్రిల్ 15 నుంచి అందుబాటులోకి రానున్నట్లు ఓ అధికారి తెలిపారు. విదేశీయులు, వారి కుటుంబసభ్యులకు సైన్స్, ఆర్థిక, పారిశ్రామిక, విద్యా, సాంస్కృతిక, వ్యాపార, క్రీడలు వంటి పలు కీలక రంగాల్లో నిపుణులైన వారికి ఈ వీసాలు జారీ చేస్తామన్నారు. ఇమిగ్రేషన్ కోటాతో సంబంధం లేకుండా రష్యా భాషకు సంబంధించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోయినా మూడేళ్లు తమ దేశంలో తాత్కాలిక నివాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పిస్తామన్నారు.

ఈ వీసా కార్యక్రమం రెండు దశల్లో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. మొదట వీసా కోసం అభ్యర్థులు ఏజెన్సీల్లో అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత వారు ఈ వీసా పొందేందుకు అర్హులో, కాదో అధికారులు గుర్తిస్తారు. అర్హులుగా నిర్ణయించిన వారికి మూడేళ్లపాటు రష్యాలో తాత్కాలిక, శాశ్వత నివాసం కోసం వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇస్తారు. ఏజెన్సీల ఆమోదం ఏడాది పాటు చెల్లుబాటు అవుతుంది. ఈ క్రమంలో విదేశీయులు ఇమిగ్రేషన్ అధికారులకు తమ దరఖాస్తులు సమర్పించాలి. స్వదేశాల్లో ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఏజెన్సీల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు. వారికి ఆమోదం లభిస్తే.. అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు రష్యాలోకి వచ్చేందుకు ఒక ఏడాదికి గాను బిజినెస్ వీసాను మంజూరుచేస్తారు.

ఈ క్రమంలో వారు ఈ కొత్త వీసా కార్యక్రమానికి దరఖాస్తులు సమర్పించాలి. తాత్కాలిక, శాశ్వత నివాసం కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే.. అలాంటి విదేశీయులకు, వారి కుటుంబసభ్యులకు వర్క్ పర్మిట్ పొందేందుకు అర్హులుగా గుర్తిస్తామని అధికారి తెలిపారు. వీరి దరఖాస్తులను ఇమిగ్రేషన్ అధికారులు 30 రోజుల్లోపు ప్రాసెస్ చేస్తారన్నారు.

# షాంఘైలో భారత కొత్త కాన్సులేట్ భవనం

**ప్రారంభించిన చైనాలోని భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్**



బీజింగ్ : భారత్ ఆదివారం షాంఘైలో తన కొత్త అత్యాధునిక కాన్సులేట్ భవనాన్ని ప్రారంభించింది. 32 ఏండ్ల తర్వాత షాంఘైలో భారత కాన్సులేట్ స్థానం మారడం ఇదే మొదటిసారి. ఇది షాంఘైలోని భారత వ్యాపారులు, ముఖ్యంగా తూర్పు చైనాలోని యీవూ వంటి నగరాల్లో ఉన్న భారత వ్యాపార సమూహానికి ఈ కాన్సులేట్ సేవలు అందిస్తుంది. చాంగ్‌నింగ్ జిల్లాలోని ప్రముఖ డానింగ్ సెంటర్‌లో 1436 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ కొత్త భవనాన్ని చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ ప్రారంభించారు. ఈ ఏడాది భారత్-చైనా దౌత్య సంబంధాలకు 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ మార్పు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నదని చెప్పారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి 400 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. కాన్సుల్ జనరల్ ప్రతీక్ మాథుర్ మాట్లాడుతూ.. ఈ విస్తరణతో భారతీయులు, చైనా భాగస్వాములకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలమని చెప్పారు. ఇటీవలే భారత్-షాంఘై మధ్య డైరెక్ట్ విమానాలు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త కాన్సులేట్ సామర్థ్యం మరింత సమయోచితమైందని మాథుర్ తెలిపారు.

# జపాన్‌లో భారీ భూకంపం

## సునామీ హెచ్చరిక జారీ



టోక్యో: జపాన్ తీరం సోమవారం భారీ భూకంపంతో వణికింది. దీని తీవ్రత భూకంప లేఖినిపై 7.6గా నమోదైంది. సముద్రపు అలలు 3 మీటర్ల ఎత్తుకు ఎగసిపడ్డాయి.దీంతో జపాన్ వాతావరణ సంస్థ హ్వాక్కాయిడో, ఔమోరి, ఇవాటే ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలను జారీ చేసింది. భూకంపం ప్రభావం గురించి తెలిపే వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు.

ఒక నిమిషానికిపైగా భూమి కంపించినట్లు ఓ యూజర్ తెలిపారు. జపాన్‌లో తరచూ భూకంపాలు రావడానికి కారణం ఏమిటంటే, ఈ భూభాగం పసిఫిక్ ప్లేట్, ఫిలిప్పైన్ సీ ప్లేట్, యూరాసియన్ ప్లేట్, నార్త్ అమెరికన్ ప్లేట్ కలిసే చోట ఉంది.

## ఆచూకీలేని బెనిన్ బందీలు

పరారీలోనే సైనిక తిరుగుబాటు నేత

లాగోస్: పశ్చిమ ఆఫ్రికా దేశమైన బెనిన్‌లో ప్రభుత్వంపై తిరుగుబాటుకు యత్నించి పరారైన కమిటీ ఫర్ రీఫౌండేషన్ నేత, లెఫ్టినెంట్ కర్నల్ పాస్కల్ టిగ్రి ఆచూకీ తెలియరాలేదు. తిరుగుబాటుదారులు బంధించిన వారి క్షేమ సమాచారం కూడా తెలియలేదు. బందీల్లో సీనియర్ సైనికాధికారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తుపాకుల గర్జనలతో మార్మోగిన బెనిన్ పరిపాలన నగరం కొటోనౌలో సోమవారం ప్రశాంతత నెలకొంది. వీధుల్లో సైనికుల పహారా కొనసాగుతోంది. కర్నల్ పాస్కల్ టిగ్రి నేతృత్వంలోని కొందరు తిరుగుబాటు సైనికులు బెనిన్ ప్రభుత్వం టీవీ ఛానల్ స్టేషన్‌పై తెల్లవారుజామున దాడి చేసి, అధ్యక్షుడు ప్యాట్రిన్ టాలోన్‌ను తొలగించినట్లు ప్రకటించారు. అయితే, ఈ

# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు

మంత్రి కందుల దుర్గేష్
ప్రభుత్వంతో చర్చించి నిర్ణయిస్తామని వెల్లడి
బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపు
నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని,
విద్యార్థుల నడవడికను ఉపాధ్యాయులు,
తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచన
ఆటపాటలతో కూడిన విద్యా విధానంతో పాటు
విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా
చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్
విజయవాడ సిద్ధార్థ కాలేజీలో జరిగిన
అమరావతి బాలోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్





విజయవాడ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన "అమరావతి బాలోత్సవం"లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదపడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. విజేతలుగా నిలవడం ముఖ్యం కాదు ముందు ప్రయత్నం చేయడం ముఖ్యమని ఈ సందర్భంగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కేవలం చదువొక్కటే కాదు ఆటపాటల్లో సైతం విద్యార్థులు పాల్గొనాలని, అప్పుడే తమలో నిగూఢంగా దాగున్న శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లోని ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే పరిపూర్ణమైన విద్యార్థిగా ఎదుగుతారని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నడవడికను, వ్యవహార శైలిని, ఆలోచన ధోరణిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదామని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, విలువలతో కూడిన విద్యే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలో విద్యాశాఖ వినూత్న ఆలోచనలు, విప్లవాత్మక మార్పులతో ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచనల నుండి పుట్టిన మాక్ అసెంబ్లీ ఎలా జరిగిందో అందరూ చూశారని, విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియలు, శాసనసభ పనితీరుపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం, రాజ్యాంగ విలువలు, ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించి విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. మూడంచెల నాణ్యత తనిఖీతో విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో కిట్లను పంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద ఏటా రూ.15000 ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో సత్కరిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తుండటం గొప్ప పరిణామమన్నారు. తద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుస్తాయని, . దాని వల్ల వారిని మంచి మార్గంలో నడిపించేందుకు వీలవుతుందన్నారు.. అంతేకాదు బడి పరిస్థితులు, సమస్యలు అర్థమవుతాయని, వాటిని ఆధునికీకరించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు.. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు.. అంతేకాదు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశాం. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా విద్యాశాఖకు వన్నె తెచ్చే విధంగా బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం మంచి నిర్ణయమని, ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. దేశంలోనే విద్యా రంగాన్ని నెంబర్ వన్ గా చేయాలన్న సత్సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. తరగతి గదిలోనే అది నిర్మితమవుతుందని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్ తో ముందుకు వెళ్తేనే అద్భుతాలు సృష్టించగలమని, ఈ క్రమంలో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆటపాటలతో, ప్రయోగాలతో కూడిన విద్యా విధానం మంచిదని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత బయట పడుతుందన్నారు...

## నకిలీ మందులను అరికట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): నకిలీ మందుల ను అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కర్నూలు , విశాఖపట్నం రీజనల్ లేబరేటరీలను మరియు 9 డిప్యూటీ డైరెక్టర్ మరియు ఏడి కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభించారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈ నూతన భవనాలను, లేబరేటరీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా మందులను పరీక్షించి, అనవసర మందులు, నకిలీ మందులు నియంత్రించబడి, ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందుతాయని తెలియజేశారు.కర్నూలులో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో నూతనంగా రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మాణం చేసిన డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ మరియు రీజనల్ లేబరేటరీ భవనాలను ఫిజికల్ గా జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఔషధ దుకాణాల యజమానులతో మాట్లాడుతూ. ఔషధ దుకాణాలలో నకిలీ మందులను, కాలం చెల్లిన మందులను అమ్మ రాదన్నారు..ప్రజలు యాంటీ బయాటిక్స్ ను అధిక మోతాదులో, వారి ఇష్టానుసారం దుకాణాల నుండి కొని వాడుతున్నారని, వీటిని అధిక మోతాదులో వాడడం వల్ల రోగనిరోధక శక్తి క్షీణించి, ఇతర రోగాల బారిన పడి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే వాటిని అమ్మరాదని కలెక్టర్ దుకాణాల యజమానులను కోరారు. వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ల ద్వారానే మందులనే ప్రజలకు అందించాలని కోరారు. మరి కొద్ది రోజుల్లో ఈ లేబరేటరీకి ఇంకా అత్యాధునిక పరికరాలు వస్తాయని తెలిపారు. ఇక్కడకు అన్ని జిల్లాల నుండి వచ్చే మందులను పరీక్షించి, నకిలీ మందులు, కాలం చెల్లిన మందు ల వివరాలు ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాల కృషి చేస్తూ ఉన్నదని, అందులో భాగంగా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితముగా అందిస్తూ ఉందని తెలిపారు.. ప్రస్తుతం ప్రజలు ప్రతి అనారోగ్య సమస్యకు మందులు వాడుతున్నారని, దానిని తగ్గించుకోవాలని , ప్రకృతి పరంగా జబ్బును నయం చేసుకోవడం మంచిదని తెలిపారు. విదేశాలలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనే అవకాశమే లేదని కానీ మన దగ్గర విచ్చలవిడిగా మందులు కొని వాడుతున్నారని దీనిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఔషధ దుకాణాల యజమానులను కోరారు.లాబరేటరీ ని ప్రారంభించిన అనంతరం పరికరాలను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. అవి ఏ విధంగా వినియోగిస్తారు , వాటి వల్ల ఉపయోగాలను టెక్నిషియన్లు , అధికారులు వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్ , డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా , డిప్యూటీ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ నాగ కిరణ్ కుమార్ , అసిస్టెంట్ డైరెక్టర్ హరిహర తేజ , డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న , సిబ్బంది మరియు ఔషధ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేట గ్రామ సర్పంచ్ గా మట్టనికిత గౌడ్ గెలిపించండి

ఇంటింటి ప్రచారం నిర్వహించిన మట్ట కృష్ణ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు



ఊర్కొండ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊర్కొండపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మట్టనికితగౌడ్ కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించించాలని ప్రజలను కోరారు. కత్తెర గుర్తు కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం మన ఊర్కొండపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.

## కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్) ఆవరణలో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్నిజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కలెక్టర్ అన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాలప్రజల తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా మమేకమయ్యారని గుర్తు చేశారు.

## సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ? విజయానికి మెట్టు

గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రొనీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ






**సంగారెడ్డి జిల్లా, రుద్రారం ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి):** విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా నులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రొనీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెచ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కులలో భద్రతా సవాళ్లు, సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తినిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకుగా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు ? సాంకేతికత యొక్క మొత్తం జీవితచక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు.సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు, అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నింటిని వదిలేయడం కూడా అవశ్యమన్నారు. సంచార్ సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు.గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథాచారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంకోల్ సర్పంచ్ పోటీలో అబ్బెంద మమత



సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పరిధిలోని కంకోల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. ఈ ఎన్నికల్లో గ్రామానికి చెందిన అబ్బెంద మమత గారు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగడం గ్రామ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.సామాజిక సేవలతో గ్రామస్థుల్లో ఆదరణ సంపాదించిన అబ్బెంద మమత గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సంకల్పించారు. స్థానిక సమస్యలు, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువత అభివృద్ధి మరియు గ్రామ సదుపాయాల మెరుగుదల తన ప్రాధాన్యతలుగా ప్రకటించారు.
గ్రామ స్థాయిలో శుభ్రత, రహదారి సదుపాయాలు, పాఠశాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే నాయకత్వం అవసరమని భావిస్తున్న గ్రామ ప్రజలు మమత పోటీకి సానుకూలంగా స్పందిస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సింగార్ బేస్ లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



నారాయణపేట టౌన్ డిసెంబర్9( వుదయం ప్రతినిధి)స్థానిక సింగర్ బేస్ వీధిలోని 12వ పాదం అయ్యప్ప పడిపూజ జంగిటి రాఘవేందర్ ఇంట్లో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు అప్పి,కాకర్ల భీమయ్య, జంగిటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగింది. ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము సైతం అయ్యప్ప 12వ పాదపూజ కార్యక్రమాలు జంగిటి రాఘవేందర్,జంగిటి మల్లేష్ ఇంట్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురు స్వాములు బాబు, బొంబాయి బాలాజీ, యాదగిరి అంజి, శంకర్ రెడ్డి, ఎస్ సిరి, కాకర్ల అశోక్,రఘు, కాకర్ల మహేష్, అయ్యప్ప, కృష్ణ, సచిన్, బాలు, అశోక్ లతో పాటు అయ్యప్ప స్వామి భక్తులు, సివిల్ స్వాములు, సతీష్ గౌడ్, శివశరణప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుధాకర్, సాకలోనిపల్లి అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనాపురం సర్పంచ్ అభ్యర్థిగా విజయలక్ష్మి



సంగారెడ్డి జిల్లా సదాశివపేట ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): మండలంసంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కోనాపురం గ్రామంలో స్థానిక రాజకీయాలకు చైతన్యం నింపేలా సర్పంచ్ పదవి పోటీ హోరాహోరీగా సాగుతోంది. ఈ ఎన్నికల్లో 53 ఏళ్ల గల గట్లోళ్ల విజయలక్ష్మి గారు అభ్యర్థిగా రంగంలోకి దిగిన విషయం తెలిసిందే.విజయలక్ష్మి రాజకీయ ప్రవేశం కంటే ముందే సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామంలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. గత కొంతకాలంగా గ్రామ యువత కోసం క్రికెట్ మరియు వాలీబాల్ టోర్నమెంట్లను నిర్వహిస్తూ క్రీడాభివృద్ధికి తోడ్పడుతున్నారు. విద్య ప్రాముఖ్యతను గుర్తించిన ఆమె గ్రామ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేపట్టి, విద్యా వికాసం కోసం తన వంతు సేవను అందించారు.గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకోగల నాయకత్వం కలవారిగా ఆమె నిలిచారని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సబలీకరణ లక్ష్యంగా పనిచేయాలని విజ్ఞలక్ష్మి సంకల్పించారు.అభ్యర్థి నామినేషన్ సమర్పించుకున్న సందర్భంగా గ్రామస్తులు ఆమెకు భారీగా మద్దతు తెలిపి యూత్ మరియు మహిళా సంఘాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి పథాన్ని ఎంచుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కిష్టపురం గ్రామ ఉరుసు ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన

సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



**అలంపూర్** డిసెంబర్ 09 (వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు చేతుల మీదుగా కిష్టపురం గ్రామంలో త్వరలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ అల్లీ సాహెబ్ తాతా ఉరుసు ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. తదనంతరం గ్రామ ప్రజలు త్వరలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ అల్లీ సాహెబ్ తాతా ఉరుసు ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉరుకుందు, తిమ్మప్ప, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా జోరుగా సర్పంచ్ అభ్యర్థి రషీద్ ప్రచారం

గెలుపు లక్ష్యంగా పనిచేస్తూ ఇంటింటి ప్రచారం సీనియర్ నాయకులు





ఊర్కొండ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో జోరుగా సర్పంచ్ అభ్యర్థి రషీద్ ప్రచారం?.ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.. గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో తీసుకెళ్తానని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉండు మీకు సేవకుడిలా సేవలు అందిస్తానని ఊర్కొండపేట సర్పంచ్ అభ్యర్థి ఎండి రషీద్ అన్నారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మీ దయ ఉంటే గెలుపు సాధ్యం అవుతుందని, మీ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి X @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నెం.డిప్యూటీ సిఇ/జిఎస్/ఎస్‌సి/10/2025/ఓటి తేది: 05.12.2025 PUB/1567
భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం. 01 ఇ-టెండరు నెం.: 10_జిఎస్_ఎస్‌సి_25_ఓటి. పని పేరు: ప్రస్తుత అక్కౌంట్స్ డిపార్ట్‌మెంట్ & గతిశక్తి యూనిట్ కొరకు ఆఫీసు వసతి మరియు ఉత్తమమైన స్పేస్ యుటిలైజేషన్ సాధించుటకు లేఖా భవన్ భవనము యొక్క రీఆర్గనైజేషన్. సుమారు టెండరు విలువ (₹): 13,20,74,951/-. ఇఎండి (₹): 8,10,400/-. పూర్తి చేయు కాలం నెలల్లో: 06 నెలలు, స్టాండర్డ్ అర్హతా ప్రాతిపదిక నిమిత్తం ఇదే తరహా పరిశీలించబడే పనులు: సి-2: ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పనులు. (ట్రాక్ పనులు/జొనల్ పనులు మినహా). బిడ్ ముగింపు తేది: 29.12.2025.
1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు ఎటువంటి మాన్యువల్ ప్రతిపాదనలు పరిశీలించబడవు.
2. టెండరు షరతులు/ఇతర వివరాలు ireps.gov.in వద్ద ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైట్‌పై టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి. వీటిని డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును, పాల్గొనవచ్చును మరియు ఏవేని మార్పులు ఉంటే వీక్షించవచ్చును.
3. భావి టెండరుదారులందరూ ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే ఇఎండి జమ చేయవలసినదిగా కోరడమైనది.
4. టెండరు ప్రకటన సిపిఎం/జిఎస్/ఎస్‌సి, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ యొక్క కార్యాలయములో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడును, దీనిని అన్ని పనిరోజులలో చూడవచ్చును.
5. ఏ కారణం చూపకుండానే టెండరు రద్దు చేయు హక్కు రైల్వే వారు కలిగి ఉన్నారు.
6. భావి టెండరుదారులందరూ జిఎస్‌టి ఐఎన్ గుర్తింపు నెం.లు పొంది మరియు వారి ఆఫరుతోపాటు సమర్పించవలసినదిగా కోరడమైనది.
డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/గతిశక్తి/సికింద్రాబాద్

టెండరు నెం.జిటిఎల్-ఇఎం-56-2025-26 తేది: 09.12.2025 PUB/1568
భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
టెండరు నెం.: జిటిఎల్-ఇఎం-56-2025-26, పని పేరు: గుంతకల్: 1. 11 యూనిట్ల టైప్-IV స్టాఫ్ క్వార్టర్లు యొక్క ప్రతిపాదిత నిర్మాణం - ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. 2. అధికారుల కొరకు సిబ్బంది క్వార్టర్లు టైప్-V - 4 యూనిట్ల యొక్క ప్రతిపాదిత నిర్మాణం - ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. సుమారు విలువ (₹): 86,89,076.17.
ముగింపు తేదీ మరియు సమయం: 30.12.2025న 15.00 గం.లు.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in నకు లాగాన్ కండి. టెండరుకు ఏదేని సవరణ ఉంటే ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండరు డాక్యుమెంట్లను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

టెండరు నెం.జిటిఎల్-ఇఎం-62-2025-26 తేది: 09.12.2025 PUB/1569
భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
టెండరు నెం.: జిటిఎల్-ఇఎం-62-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్: 1. గుంతకల్ వద్ద ఎసి సౌకర్యంతో మహిళల టిటిఇల విశ్రాంతి గదికి ఇంప్రూవ్‌మెంట్స్ - ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. 2. గుంతకల్ వద్ద టిటిఇలు - పురుషుల విశ్రాంతి గది వద్ద ఎసి సౌకర్యం కొరకు ఏర్పాటు కిచెన్, డైనింగ్, శానిటరీ అరేంజ్‌మెంట్స్ మరియు క్యూబికల్స్‌కు ఇంప్రూవ్‌మెంట్స్, ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్లు. 3. సౌకర్యములతో పాటు క్యూబికల్స్‌తో కొత్త టిటిఇల విశ్రాంతి గది 30 పడకల సామర్థ్యం యొక్క ఏర్పాటు - ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్. సుమారు విలువ (₹): 93,94,382.67.
ముగింపు తేదీ మరియు సమయం: 30.12.2025న 15.00 గం.లు.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in నకు లాగాన్ కండి. టెండరుకు ఏదేని సవరణ ఉంటే ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండరు డాక్యుమెంట్లను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

నెం. ఇ29సిటిఆర్‌డిఎస్‌సి_03-2025-26ఇపిసి1 తేది: 09.12.2025 PUB/1570
భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్మాణం, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క రెండు ప్యాకెట్ సిస్టంలో దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
క్ర.సం.: 01 ఎన్ఐటి నెం.: ఇ29సిటిఆర్‌డిఎస్‌సి_03-2025-26ఇపిసి1 తేది: 04.12.2025 పనిపేరు: టెండరు నెం. ఇ29సిటిఆర్‌డిఎస్‌సి_03-2025-26ఇపిసి1 తేది: 04.12.2025 ఇపిసి పద్ధతిన "దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్ యొక్క ప్రస్తుత 1×25 కెవి టిఎస్ఎస్ (రోటెగావ్ & వడాగావ్ నిలా) లో మోడిఫికేషన్ పనులు మరియు 2×25కెవి టిఎస్ఎస్ (రోటెగావ్ & వడాగావ్ నిలా) కొరకు ఎఎఫ్ఎల్ లు యొక్క ఏర్పాటు, గంగాఖేర్/ఎస్‌పిఎస్‌పి & పర్లివైజ్యనాథ్/ఎస్‌ఎస్‌పి వద్ద 2 నెం.ల ఎస్‌ఎస్‌పి లు (2×25కెవి), అకోట్ & అమలాకుర్డ్ వద్ద 2 నెం.ల టిఎస్-ఎస్ (2×25కెవి) యొక్క రూపకల్పన, సరఫరా, స్థాపించుట, పరీక్షించుట & పని చేయించుట" కొరకు ప్రతిపాదన కొరకు అభ్యర్థన (ఆర్ఎఫ్‌పి). అంచనా విలువ: (₹): 73,14,84,776.91, ఇఎండి/బిడ్ సెక్యూరిటీ (₹): 38,07,400.00 డాక్యుమెంట్ ధర (₹): ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పూర్తిచేయు కాలం: 18 నెలలు. ముగింపు తేది: 09.03.2026న 15.00 గం.లు.
1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in నకు లాగిన్ కండి.
2) బిడ్డరు IREPS.gov.in ద్వారా బిడ్ సెక్యూరిటీ ఇవ్వవలెను లేదా షెడ్యూలు కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంకు గ్యారంటీ బాండ్‌గా సమర్పించవచ్చును. బ్యాంకు గ్యారంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు కాలం 90 రోజులపైగా కాల వ్యవధి కొరకు చెల్లుబాటు కావాలి. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రశీదులు, ఎఫ్‌డిఆర్ మొదలగు వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపు అనుమతించబడదు.
3) టెండరుదారు టెండరు ముగింపునకు 15 రోజుల కాలవ్యవధి అయిన టెండరు సమర్పించు కాలంలో వారి ఆఫరును ఆన్‌లైన్‌లో సమర్పించాలి.
4) టెండరుదారు టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కొరకు దయచేసి గమనించగలరు.
A1984 చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్మాణం, సికింద్రాబాద్
తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించాలి

ఆదిలాబాద్,: ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సోమవారం ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో పోస్టల్ బ్యాలెట్ సహాయ కేంద్రాలు, పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈ ఆదేశాలు వర్తిస్తాయి.

# ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలి

బెల్లంపల్లి: స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నడుచుకోవాలని తహసిల్దార్ కృష్ణ, జిల్లా ఆడిట్ ఆఫీసర్ రాజేశ్వర్, ఎంపీడీవో మహేందర్ బెల్లంపల్లిలో తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ర్యాలీ, కరపత్రాల ముద్రణకు తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ హనోక్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు:

హుజూరాబాద్,: గ్రామ పంచాయతీ పోరు నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ ఏసీపీ మాధవి అన్నారు. సోమవారం కేశవపట్నంలోని రైతు వేదిక భవనంలో గ్రామాల సర్పంచి అభ్యర్థులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. ఎన్నికల ప్రక్రియ చివరి రోజున విజయోత్సవ ర్యాలీలను నిషేధించామన్నారు. సమావేశంలో తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, హుజురాబాద్ గ్రామీణ సీఐ వెంకట్, ఎస్సై శేఖర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప ఆరట్టు వేడుక

జగిత్యాల, జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో అయ్యప్ప ఆరట్టు వేడుక భక్తిశ్రద్ధలతో సాగింది. స్థానిక అయ్యప్ప ఆలయం నుంచి అయ్యప్ప స్వామిని ప్రత్యేక పూలరథంలో ఊరేగించారు. కేరళ వాయిద్యాలు, కోలాటాల మధ్య స్వామి వారి రథాన్ని భక్తిశ్రద్ధలతో వీధుల్లో ఊరేగించారు. ఈ వేడుకలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భజన పాటలకు నృత్యాలు చేస్తూ స్వామి వారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కమిటీ అధ్యక్షులు గంగుల వివేక్ స్వామి, ఆలయ గురుస్వామి మంత్రి అంజయ్య, ఆలయ అధ్యక్షుడు దొమ్మటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా భారం.. సేవలకు దూరం

ధర్మపురి, : ఉమ్మడి జిల్లాలో డయాలసిస్ రోగుల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వం జగిత్యాల, ధర్మపురి, పెద్దపల్లి, కోరుట్ల, మంథని, కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినా.. ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవటం లేదు. ప్రతి కేంద్రంలో నిత్యం ఒక్కొక్క రోగికి 4 గంటలు ఉచితంగా సేవలందిస్తున్నారు. రోగులు వారానికి రెండు నుంచి మూడు సార్లు ఈ సేవలు పొందాల్సి ఉండగా.. దగ్గర్లలోని కేంద్రాలను కాదని.. కరీంనగర్, హైదరాబాద్ నగరాలకు వెళ్తున్నారు. దీంతో శారీరక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక కేంద్రాల్లో ఇంకా పది మంది వరకు సేవలు పొందొచ్చు.

# విధుల్లో ఓ ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం

ఖమ్మం, ): కారేపల్లి మండలంలోని శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడి కారణంగా 9వ తరగతి విద్యార్థి సాగర్ హాస్టల్ నుంచి బయటకు వెళ్లి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. వ్యక్తిగత పనుల నిమిత్తం స్నేహితులతో కలిసి వెళ్తున్నప్పుడు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఉన్నతాధికారులు పాఠశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఉపాధ్యాయ బృందం ఈ సంఘటనను గోప్యంగా ఉంచుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏటిడిఓ స్పందించలేదు.

# ఖమ్మం 6వ డివిజన్ కార్పొరేటర్ తల్లి మృతి

మధిర, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తల్లి నాగండ్ల లక్ష్మి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కోటేశ్వరరావు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన కృష్ణాపురం గ్రామస్తులు



మధిర,డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి): మధిర మండలం,కృష్ణాపురం గ్రామం నందు మల్లు భట్టి విక్రమార్క గ్రామ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు ఇచ్చినారు. భవిష్యత్తు లో కృష్ణాపురం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినందున మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో గడ్డిగోపుల వెంకటరత్నం,సాంబత్తిని వెంకటేశ్వర్లు వారి అధర్వ్యం లో 10 కుటుంబాలు బి ఆర్ స్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న భూక్యా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్,పోచేపల్లి శంకర్ రావు,వేల్పుల చెంచయ్య,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, కొత్తపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ లో పోలింగ్ బూత్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



మధిర,డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం బోనకల్ మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ కేంద్రాల్లో జరిగే ఏర్పాట్లు,భద్రతా చర్యలు, సదుపాయాలు మొదలగు అంశాలను ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి పోలింగ్ బూత్‌లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి. వికలాంగులు,వృద్ధులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలి. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలి అని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ బూత్‌లో నీటి సదుపాయం,ర్యాంపులు,విద్యుత్, షెడులు వంటి అంశాలను పరిశీలించారు. రాబోయే ఎన్నికల్లో శాంతి భద్రతల విషయంలో కూడా పోలీస్ అధికారులతో చర్చించారు. పరిశీలనలో తహసీల్దార్,ఎంపీడీవో,మండల విద్యాశాఖ అధికారులు పోలీస్ అధికారులు,ఎన్నికల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# భరణిపాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పర్సా ప్రసాద్ రావు


- గెలిపించండి అభివృద్ధి చేస్తా





వేంసూరు డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి ) వేంసూర్ మండల పరిధిలోని భరణిపాడులో ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పర్సా ప్రసాద్ రావు తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి అభ్యర్థించారు. ఈ సందర్భంగా తనను గెలిపిస్తే ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని , అర్హులకు ప్రభుత్వ పథకాలు, చేయూత పెన్షన్లు మంజూరయ్యే విధంగా చేస్తానని, నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ,గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.

# దుద్దెపూడి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మోరంపూడి అనసూయ



వేంసారు డిసెంబర్ 9(వుదయం ప్రతినిధి ) వేంసారు మండల పరిధిలోని దుద్దెపూడి గ్రామంలో మోరంపూడి శ్రీధర్ మోరంపూడి ముత్తయ్య మోరంపూడి శీను మోరంపూడి మోహన్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోరంపూడి అనసూయ వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి తనకు కేటాయించిన గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను ఆదరించి గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు అర్హులకు మంజూరు చేయిస్తానని , గ్రామ అభివృ ద్ధే లక్ష్యంగా పనిచేస్తానని , గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని సిసి రోడ్డు డ్రైనేజీలు నిర్మిస్తానని తెలిపారు.

# షేక్ సైదులును గెలిపించండి: పోతినేని సుదర్శన్,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.



మధిర డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి): ఖమ్మంపాడు గ్రామంలోని సిపిఎం టిఆర్ఎస్, టిడిపి పార్టీలు బలపరిచిన షేక్ సైదులు ఎన్నికల ప్రచారాన్ని పరిశీలించడం కోసం ఖమ్మంపాడు వచ్చిన పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ గ్రామంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయి ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల తీవ్రమైన వ్యతిరేకతను కనపరుస్తున్నారు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది స్థానిక సంస్థల్లో గెలిచేందుకు ఓటర్లను అనేక ప్రలోభాలకు గురి చేస్తున్నారు, మరికొన్ని చోట్ల భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ముఖ్యమైన రైతు రుణమాఫీ రైతుబంధు కొత్త పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్ల పై గ్రామాల్లో వ్యతిరేకత కలిగిస్తున్నాయి అని అన్నారు. ఖమ్మంపాడు గ్రామ ప్రజలు షేక్ సైదులు తమ అభ్యర్థిగా ప్రకటించుకొని మంచి పని చేశారని అన్నారు. షేక్ సైదులు స్థానికంగా నివాసం ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరికీ సేవకుడిలా పని చేస్తున్నారని అన్నారు. సైదులను గెలిపించడం వల్ల గ్రామ ప్రజల యొక్క ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. షేక్ సైదులుని మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామపంచాయతీ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది కావాలని ఖమ్మంపాడు గ్రామ పెద్దలకు ప్రజలకు మహిళలకు యువజనలకు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఖమ్మంపాడు లాంటి గ్రామాలలో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా జరగాలంటే అదనపు బలగాలను కేటాయించి ఎన్నికలు సజావుగా జరిపించాలని అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు ఎన్నికల అధికారులు పోలీసులు లొంగిపోవద్దని ప్రజాస్వామ్య పద్ధతిని కాపాడాలని ఎన్నికల అధికారులకు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



మధిర,డిసెంబర్ 9,(వుదయం ప్రతినిధి): సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయం లో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా, దేశ ప్రజాస్వామ్య విలువలకు అచంచల కట్టుబాటుతో సేవలందిస్తున్న భారత ప్రభుత్వం రాజకీయాలలో అత్యున్నత స్థానాన్ని సంపాదించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ దేశ ఏకత, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆమె నాయకత్వం అనేక తరాలకు ప్రేరణగా నిలిచింది. సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆమె చూపిన దూరదృష్టి దేశ రాజకీయాలను మారుస్తూ వచ్చింది. సోనియా గాంధీ78వ జన్మదిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా వద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్,చేకూరి నాగార్జున డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు,నాగ బోయిన రామారావు, బండారు నరసింహారావు,మైలవరపు చక్రి, నూర్ మొహమ్మద్, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట పంచాయితీ ఎన్నికల్లో టిడిపి మద్దతు బిఆర్ఎస్ కే.

- టిడిపి అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర



అశ్వరావుపేట డిసెంబర్ 9(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మేజర్ పంచాయతీలో జరుగుతున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో వంద శాతం టిడిపి మద్దతు బిఆర్ఎస్ పార్టీకే అని అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర మీడియా సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో అలాగే గ్రామాలలోని పంచాయితీలో మంచి వ్యక్తులుగా గుర్తింపు కలిగిన వారికి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలపై అవగాహన కలిగిన నాయకులకు మద్దతు పలికి ఎన్నుకోవాలనే సంకల్పంతో మేజర్ పంచాయతీ అయిన దమ్మపేటలో సిపిఎం,బిఆర్ఎస్, పార్టీలతో కలిసి టిడిపి మద్దతు తెలిపిందని. ఈ పార్టీలో మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన దారా రోహిణి అలాగే వార్డు మెంబర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కట్రం స్వామి దొర కోరారు.. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా, గ్రామ అధ్యక్షులు చిర్రా ధర్మారావు, టిడిపి బలపరిచిన వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రచారంలో ముమ్మరంగా దూసుకెళ్తున్న వార్డు మెంబర్

- వార్డు అభివృద్ధి కోసం గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటయ్యండి
- సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేయండి కందిమల్ల గోపాల్ రెడ్డిని గెలిపించండి
- నీర్నెముల 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్



నకిరేకల్ డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి ):రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఈ తరుణంలో కాంగ్రెస్ 6వ వార్డు అభ్యర్థి ముత్యాల కిషన్ తన గ్యాస్ స్టవ్ గుర్తు మీద ప్రజల అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా దూసుకు వెళ్తున్నారు. అదేవిదంగా గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకుంటే నీర్నెముల గ్రామాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అభివృద్ధి చేస్తామని పలు హామీలు ఇస్తున్నారు. గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చిన్నలు పెద్దలు భారీ జన సందోహం మధ్య ప్రచార హోరు సాగుతుంది.

# ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఏ ఈ



వెల్దండ డిసెంబర్ 9( వు దయం ప్రతినిధి) 15000 లంచం తీసుకుంటూ మండల విద్యుత్ ఇంచార్జ్ ఏ ఈ వెంకటేశ్వర్లు ఏసీబీ చేతికి చిక్కిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే వెల్దండ మండల కేంద్ర పరిధిలోని చొక్కన్న పల్లి గ్రామ సమీపంలోనీ ఓ ఫామ్ హౌస్ లో విద్యుత్ మీటర్ ఏర్పాటు కోసం విద్యుత్ ఏ ఈ వెంకటేశ్వర్లు రూ. 20 వేలు డిమాండ్ చేయగా ఫిర్యాదు దారుడు రూ. 15 వేల కు ఒప్పందం కుదిరించుకొని ఫామ్ హౌజ్ లో నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడు ఈనెల 5వ తేదీన ఎసిబి అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పూర్తిస్థాయి ఆధారాలతో దాడులు నిర్వహించి కష్టడీలోకి తీసుకున్నట్లు ఎసిబి డిఎస్పి పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిబి డిఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు ఎవరైనా పనులు చేయడానికి లంచం డిమాండ్ చేసినట్లయితే ఏసీబీ అధికారుల టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేసి సమాచారం అందజేయాలని ఏసిబి డిఎస్పి సూచించారు. అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులు వస్తే ఆ ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టి అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటామని పేర్కొన్నారు. ఈనెల 3 నుండి 9వ తేదీ వరకు ఎసిబి శాఖ ఆధ్వర్యంలో ఏసీబీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిఎస్పి పేర్కొన్నారు. వారోత్సవాలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో గోడపత్రికలు , స్టిక్కర్లు అంటించడం జరిగిందని వాటిపై ఏసీబీ శాఖ క్యూఆర్ కోడ్ ఉందని ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే ఆ క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి దాడులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫేస్బుక్ ద్వారా, ట్విట్టర్ ద్వారా సైతం ఫిర్య

# కత్తెర గుర్తుకు ఓటెయ్యండిఆదర్శవంతమైన పాలన అందిస్తాఎన్నికల్లో ఉల్లిగపల్లె తిమ్మప్ప గెలుపు ఖాయం



గద్వాల డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) గట్టు మండలం ఆలూరు గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఉల్లిగపల్లె తిమ్మప్ప బరిలో ఉన్నారు. గ్రామస్తులు ఈసారి ఉల్లిగపల్లె తిమ్మప్పను సర్పంచిగా గెలిపించుకుంటామని ఆయన తరపున ప్రజలే ప్రచారం చేస్తున్నారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ఆయన తెలిపారు. కత్తెర గుర్తుకు ఓటెయ్యండి, బాధ్యతాయుతమైన పరిపాలన ప్రజలకు అందజేస్తానని ఆయన వివరించారు. గ్రామంలో రోడ్ల మరమ్మత్తు లు డ్రైనేజీ పునరుద్ధరణ సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అయన వివరించారు. ఉల్లిగపల్లె తిమ్మప్ప ప్రచార యాత్రలో ప్రజలంతా బ్రహ్మ రథం పడుతున్నారు. ఉల్లిగపల్లె తిమ్మప్ప మద్దతుగా ప్రజలే ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. గడపగడప తిరుగుతూ ప్రజలతో మమే కమవుతూ ఆయన స్థానిక సంస్థల బరిలో నిలిచారు. ఖచ్చితంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచి ప్రజా సేవ కు ముందు ఉంటానని ప్రజ లందరికీ అందు బాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి, అవకాశం కల్పించాలని మీా సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. కష్టపడే వారిని ప్రజలు గుర్తించాలని, ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసు కోవాలని ఆయన హితవు పలికారు. ఎన్నికల్లో కత్తెర ప్రభంజనం కొనసాగు తుందని ప్రజలే బహిరంగంలో చెప్పడం కోసం గెలుపు. ఈసారి ఖచ్చితంగా ఉల్లిగపల్లె తిమ్మప్ప గెలవడం ఖాయమని గ్రామస్తులు విశ్వసి స్తున్నారు

# పేర పళ్ళ లో పేట బిజెపి నాయకుల ప్రచారం



నారాయణపేట టౌన్ డిసెంబర్9 (వుదయం ప్రతినిధి) :నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోభారతీయ జనతా పార్టీ బలపరిచిన జీకే నరసింహులు యాదవ్, పంచాయతీ మెంబర్ అభ్యర్థుల తరఫున మంగళవారం నారాయణపేట బిజెపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరుగుతుందనీ ఓటర్లకు విన్న వించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదని వివరించారు.ఎం పి డి కే అరునమ్మ సహకారంతో అభివృద్ధి చేసుకునేందుకు బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమాంలో మాజీ కేంద్ర ప్రభుత్వం సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, సీనియర్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్,సర్పంచ్ అభ్యర్థి గొల్ల నర్సింహులు యాదవ్, బోయిని రాములు,నర్సింలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఎస్. ఆర్ రెడ్డి



నారాయణపేట టౌన్ డిసెంబర్9( వుదయం ప్రతినిధి)ఏకగ్రీవమైన ఇరువురు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సర్పంచులను మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి మంగళవారం శాలువాతో సన్మానించారు. దామరగిద్ద మండలం బాపన్ పల్లి, నారాయణపేట మండలం ఊటకుంట తండా సర్పంచి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గా గవినోళ్ళ శ్రీనివాస్, నారాయణపేట మండలం ఊటకుంట తండాకు చెందినా సర్పంచ్ వెంకట్ నాయక్ లు ఇద్దరు బిఆర్ఎస్ పార్టీ వారు కావడంతో వీరికి నారాయణపేట జిల్లా కేంద్రం క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు యస్.రాజేందర్ రెడ్డి శాలువా, పూల మాలతో సన్మానించారు. గ్రామాలను అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, గురునాథ్ గౌడ్ లతోపాటు పార్టీ నాయకులు ఉన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులను భయపెట్టిస్తున్న కాంగ్రెస్

- రెండేళ్లలో చేసిన అభివృద్ధి ఎంత...?
- తప్పు చేసిన వారిని ఎవరిని వదలను...!
- మాజీ ఎమ్మెల్యే సుంకి రాజేందర్ రెడ్డి



నారాయణపేట ,డిసెంబర్9 (వుదయం ప్రతినిధి)ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ఆయా గ్రామాలలోని సర్పంచ్ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపెట్టిస్తున్నారని వారు ఎంత భయపెట్టిన భయపడే వారు ఎవరు లేరని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే,బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సుంకి రాజేందర్ రెడ్డి అన్నారు. యాదగిరి రోడ్డు లోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రారంభం నాటి నుండి నేటి వరకు అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తూ భయపెట్టిస్తున్నారని ఇది వారి పాలనకే సిగ్గుచేటు అని ఆయన అన్నారు. వారు ఎంత భయపెట్టించిన భయపడే వారు ఇక్కడ ఎవరు లేరని సర్పంచు స్థానాలు బి ఆర్ యస్ కె ఎక్కువ దక్కుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రెండేళ్లలో చేసిన అభివృద్ధి ఎంత....?కాంగ్రెస్ పాలన అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన నేటి వరకు ఏ ఒక్క గ్రామంలో కూడా ఒక్క మొక్క నాటలేదని మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో రెండేళ్లలో ఎంత అభివృద్ధి చేశారని ఆయన ప్రశ్నించారు.సీఎం సభలో ఏడ్చిన మంత్రి....!తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటనలో వచ్చిన సందర్భంగా సీఎం బహిరంగ సభకు జనాలు రాక మంత్రి వాకిటి శ్రీహరి ఏడ్చారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన నియోజకవర్గంలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తే ప్రజలు రాకపోవడంతో మంత్రి వాకిటి శ్రీహరి జనాల ముందు ఏడవడం కాంగ్రెస్ పాలనకే సిగ్గుచేటు అన్నారు. ఓ మంత్రి స్థాయిలో ఉండి ముఖ్యమంత్రి సభకు ప్రజలు రాలేదని వారి ముందే చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ నాయకులకు గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, రాబోయే రోజులలో బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని ఎస్ ఆర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.తప్పు చేసిన వారిని ఎవరిని వదలను...గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులను భయపెట్టిస్తున్నారని అక్కడక్కడ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పులు తన దృష్టికి వచ్చాయని వాటిని దృష్టిలో ఉంచుకొని తప్పు చేసిన వారిని ఎవరిని వదలని ఆయన అన్నారు. రాబోయే రోజులలో బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల డిసెంబర్ 09 (వు దయం ప్రతినిధి) :ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా గద్వాల కలెక్టర్ కార్యాలయంలోని ఆవరణలో 10 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గతేడాది ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది జయ జయహే తెలంగాణ గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, పరిపాలన అధికారి భూపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బింగిదొడ్డిలో రింగే..... కింగ్

**సర్పంచు అభ్యర్థి పుష్పవతి గోపాలకృష్ణని ఎన్నుకోవాలి**



అలంపూర్ ,డిసెంబర్ 09 (వు దయం ప్రతినిధి) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామంలో బిజెపి పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నిలుచున్న పుష్పావతి గోపాలకృష్ణ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు.హౌఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు ఇచ్చే సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పిస్తున్నారు. గతంలో అన్ని పార్టీలు సర్పంచ్ అభ్యర్థులుగా నిలుచుని గెలుపొంది కూడ గ్రామ అభివృద్ధి కొరకు ఏ ఒక్కరు కూడ కృషి చేయలేదని, అభివృద్ధి మాత్రం ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉందని ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గమనించాలని వారు అన్నారు. ఈ సారి బింగిదొడ్డి గ్రామంలో పోటీదారులు ఎంతమంది ఉన్నా బిజెపి పార్టీ అభ్యర్థిని పుష్పవతి గోపాలకృష్ణ ఉంగరం గుర్తుకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నామని అన్నారు. కావున ఎన్నికలలో రింగే(ఉంగరం) కింగ్ అవుతుందని తెలిపారు.

# శాంతియుత ఎన్నికలే ధ్యేయం కట్టుదిట్టమైన భద్రతతో గద్వాల్ పోలీస్ సర్వ సిద్ధం

**ఎస్పీ టి.శ్రీనివాసరావు**



గద్వాల ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) : డిసెంబర్ 11వ తేదీన జరగనున్న మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జులు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోను కాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం/డబ్బు/ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా ఉంచాలి. ప్రతి ఓటరు స్వేచ్ఛగా, ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి.చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి. అత్యవసర సమాచారం అందిన వెంటనే పై అధికారులను అప్రమత్తం చేస్తూ, సమన్వయాన్ని పటిష్ఠంగా కొనసాగించాలి.సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లు, తప్పుడు సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా, ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం. శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను కఠినంగా అణచివేస్తాం. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలి" అని సూచించారు. మొదటి విడత మొత్తం గ్రామ పంచాయతీల్లో 106లో14 ఏకగ్రీవం కాగా, 92 గ్రామపంచాయతీల్లో జరిగే స్థానాలలో 35 సమస్యాత్మక,56 సాధారణ, 109 పోలింగ్ లొకేషన్ లలో 839 పోలింగ్ స్టేషన్లను ఉండగా దీనికి గాను 28 రూట్ మొబైల్ పార్టీలు, 4 స్ట్రైకింగ్ ఫోర్స్, 2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు, క్యూ ఆర్.టి.లు 4, రూట్ ఇంచార్జ లు 13 గా సిబ్బందిని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కె. శంకర్, డిఎస్పీ. వై మొగిలయ్య, అర్.ఐ వెంకటేశ్, గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల సిబ్బంది నియామకం

**జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్**



గద్వాల ,డిసెంబర్ 09 (వు దయం ప్రతినిధి):గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బందిని కేంద్రాలకు కేటాయించే మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి మొదటి విడత పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్‌ను జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూగద్వాల్, ధరూర్, గట్టు, కేటీదొడ్డి మండలాల్లో కలిపి ఉన్న మొత్తం 974 పోలింగ్ స్టేషన్లు ఈ ర్యాండమైజేషన్‌లో భాగమయ్యాయని, వీటికి సంబంధించిన 1,50,672 మంది ఓటర్ల డేటాను సమగ్రంగా పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో మొత్తం 974 పోలింగ్ కేంద్రాల్లో 135 కేంద్రాలు ఏకగ్రీవ గ్రామాలకు చెందినందున, మిగతా పోలింగ్ స్టేషన్లకు కావాల్సిన సిబ్బంది టీముల కేటాయింపు పూర్తిచేయబడిందని తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో 2 మంది సభ్యులతో 601 టీములు, 3 మంది సభ్యులతో 238 టీములు మొత్తం 839 పోలింగ్ టీములు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలోని పోలింగ్ స్టేషన్ల సంఖ్య, గ్రామపంచాయతీల సంఖ్య, ఓటర్ల వివరాలు, అవసరమైన పోలింగ్ సిబ్బంది వంటి అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకుని సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా పోలింగ్ టీములను కేటాయించినట్లు వివరించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్, ఈడియం శివ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'విజయ దివస్' వేడుకలు



సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): పటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 'విజయ దివస్' వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో మైలురాయిగా నిలిచిన 2009 డిసెంబర్ 9 సందర్భాన్ని పురస్కరించుకొని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 'విజయ దివస్'ను భారీ స్థాయిలో నిర్వహించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు పిలుపు మేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ గారు స్థానిక ఐ.బి బంగ్లా ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేసి రాష్ట్ర సాధనలో తెలంగాణ తల్లి పాత్రకు ఘన నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి వందనాలు సమర్పించారు. తరువాత పటాన్‌చెరులోని ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర సాధన ప్రజల ఆకాంక్ష. 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ప్రకటించడం తెలంగాణ చరిత్రను మార్చిన రోజు. ఆ రోజును గుర్తుచేసే 'విజయ దివస్' కార్యక్రమం ప్రతి తెలంగాణ వ్యక్తికి గర్వకారణం. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ,

రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కలిసి ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ గారు, తెల్లపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ తొంటే అంజయ్య గారు, శ్రీధర్ చారి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు MPR యువసేన సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు, యువత భారీగా హాజరై 'జై తెలంగాణ' నినాదాలతో కార్యక్రమాన్ని సందడిగా మార్చారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచు అభ్యర్థులను గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి**



అలంపూర్ ,డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో బాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని మేడికొండ, పులికల్, బైనపల్లి గ్రామాలలో రెండో విడతలో జరిగే సర్పంచ్ ఎన్నికలలో కాగ్రెస్ పార్టీ తరుపున బలపరిచిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి కలిసి ప్రచార వివరాలు తెలుసుకొని, అనంతరం ప్రచారం జోరుగా కొనసాగించాలన్నారు. ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు చెప్పాలన్నారు. ముఖ్యంగా వార్డు మెంబర్లు చాకచక్యంగా, చురుకుగా ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేయువిధంగా వాటిపై దృష్టి సారించాలని, అప్పుడే గెలుపుపై నమ్మకం కలుగుతుందన్నారు. వారి కృషే గెలుపుకు బాటలని ఈ సందర్భంగా అభ్యర్థులకు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ పెద్దలతో మాట్లాడి గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండురంగ, సుందర్రాజు, తెలుగు వీరన్న, పులికల్లు దేవన్న, మేడికొండ అభిషేకం, బైనపల్లి అరుణ్ మరియు వార్డు నెంబర్లు, సర్పంచి అభ్యర్థులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటెయ్యండి

**బాధ్యతాయుతమైన పాలన అందిస్తా**

**గెలుపు బాటలో కురువ నరసింహులు**

**చిన్నోని పల్లి ఎన్నికల్లో కురువ నరసింహులుదే గెలుపు ఖాయం అంటున్న గ్రామస్తులు**



గద్వాల ,డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి): గట్టు మండలం చిన్నోని పల్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి గా కురువ నరసింహులు బరిలో ఉన్నారు గ్రామస్తులు ఈసారి కురువ నరసింహులనే సర్పంచిగా గెలిపించుకుంటామని ఆయన తరపున ప్రచారమే చేస్తున్నారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని ఆయన తెలిపారు. బ్యాటు గుర్తుకు ఓటెయ్యండి, బాధ్యతాయుతమైన పరిపాలన ప్రజలకు అందజేస్తానని ఆయన వివరించారు. చిన్నోని పల్లి గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అయన వివరించారు. కురువ నరసింహులుప్రచార యాత్రలో ప్రజలంతా బ్రహ్మ రథం పడుతున్నారు కురువ నరసింహులకు మద్దతుగా ప్రజలే ఇంటింటా ప్రచారాన్ని ఘనంగా నిర్వ హిస్తున్నారు. గడపగడప తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ కురువ నరసింహులు స్థానిక సంస్థల బరిలో నిలిచారు. ఖచ్చితంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచి ప్రజాసేవకు ముందు ఉంటానని ప్రజ లందరికీ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఆశీర్వదించి, అవకాశం కల్పించాలని మీ సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నా రు కష్టపడే వారిని ప్రజలు గుర్తించా లని, ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. ఎన్నికల్లో బ్యాట్ ప్రభంజనం కొనసాగుతుం దని ప్రజలే బహిరంగంలో చెప్పడం కోసం మెరుపు. ఈసారి ఖచ్చితంగా కురువ నరసింహులు గెలవడం ఖాయమని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు.

## 1332 యూరియా బస్తాలకు రైతులకు టోకెన్లు పంపిణీ



- మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్.

**ఖానాపురం, (వుదయం ప్రతినిధి):**

మండలంలోని మొక్కజొన్న, ఆయిల్ పామ్, మిర్చి సాగు చేస్తున్న రైతుల కోసం మండలంలోని నాలుగు గ్రామాలలోని 1332 యూరియా బస్తాలకు టోకెన్లను రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రస్తుతం మొక్కజొన్న, ఆయిల్ ఫామ్, మిర్చి పంటల రైతులకు యూరియా బస్తాలను అందిస్తున్నట్లు తెలుపుతూ, యాసంగి వరి పంట పొలాలకు సంబంధించి రైతులు ఇప్పటినుంచి యూరియా బస్తాలను తీసుకోవద్దని యాసంగి పంట పొలాల కోసం సంక్రాంతి పండుగ నుండి రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం సప్లై చేస్తుందని తెలుపుతూ, మంగళవారం మండలంలోని నాలుగు గ్రామాలు అశోక్ నగర్ రైతువేదికలో 333 బస్తాలకు, దబ్బీర్పేటలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో 111 బస్తాలకు, ధర్మరావు పేటలో రైతు వేదిక వద్ద 444 బస్తాలకు, రాగంపేటలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 444 బస్తాలకు టోకెన్లు రైతులకు ఆయా గ్రామాల ఏఈవోలు పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా
- కాంగ్రెస్ నేతలు దొమ్మాటి సాంబయ్య, బొచ్చు చందర్

**పరకాల, డిసెంబర్ 09 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

కాంగ్రెస్ పార్టీ అధినేత, పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, హనుమకొండ కాంగ్రెస్ సేవాదాల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ హాజరయ్యారు.మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం సాంబయ్య మాట్లాడుతూ పార్టీ అధినేత అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే ఒకే ఒక్క కుటుంబం మొత్తం కూడా దేశం కోసం హత్యలకు గురైనారని, వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు. అలాంటి కుటుంబంలో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు, అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా వుంటదని అవహేళన చేసిన మూర్ఖులు బీజేపీ నాయకులు. ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని బొచ్చు చందర్ అన్నారు. దేశంలో రూపాయి పతనం, ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి ప్రజల తప్పుదోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దుమ్మటి కవిత, టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లక్కపేట మామునూరి రాజు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ క్రాంతి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ధూమల కిషోర్, మాజీ వార్డ్ మెంబర్ దుమ్మాటి శ్రీనివాస్, చార్లెస్ దొమ్మాటి దాస్ యూత్ కాంగ్రెస్ అల్లం శ్రీరామ్, అల్లం సత్యనారాయణ, అల్లం రామరాజు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుంట వినోద భారీ మెజార్టీతో గెలిపించాలి

- గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం...
- ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాలి...

**రాయపర్తి డిసెంబరు 9 (వుదయం ప్రతినిధి):**



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ప్రజలు డప్పు, చప్పుళ్ళు, కోలాటాలు, డీజే లతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిమాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500 రూపాయల బోనస్,వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి సెంటర్ లైటింగ్ కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు.ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికి ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ఆకుల సురేందరావు, మచ్చ లక్ష్మీనారాయణ, నీలయ్య, మల్యాల నరసింహమూర్తి, పిరని ప్రవీణ్ ,వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకుడు సస్పెండ్

- గ్రామ పార్టీ అధ్యక్షుడు కమాలుద్దీన్.

**ఖానాపురం, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని మను బోతులగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారబోయిన రాములు కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే విధంగా అవలంబిస్తున్నందుకు గాను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమక్షంలో రాముల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంకా ఎవరైనా ఇలాంటి సంఘటనలకు పాల్పడితే ఎంతటి నాయకుడైన కార్యకర్త అయిన వ్యక్తి అయినా పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి వెనుకాడేది లేదని గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న శివరాత్రి జయమ్మవెంకటయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల వరదయ్య, శివరాత్రి ఎల్లస్వామి, గోవిందు కుమారస్వామి, ఎస్ కే యాకూబ్, ఎస్కే కరీంపాషా, భూక్య రాములు, భూక్య నరసింహనాయక్, పోదాసు రాజయ్య, మంచే వెంకన్న, మంచే అశోక్, రాంబాబు, యాకయ్య, శేఖర్, శ్రీను, గంగయ్య, సాయి, రాము, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- విగ్రహావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ : 9 డిసెంబర్ 09 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు ఈ విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి

**హనుమకొండ, డిసెంబర్ 09 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ డీసీసీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు,పార్లమెంట్ సభ్యురాలు సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. మొదట కేక్ కట్ చేసి హనుమకొండ జిల్లా ,వరంగల్ జిల్లా ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పార్టీ గౌరవ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తు, హనుమకొండ,వరంగల్ జిల్లా ప్రజల, పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచంలోనే ఒకే ఒక్క కుటుంబం మొత్తం కూడా దేశం కోసం హత్యలకు గురైనారని,వారి త్యాగం చిరస్మరణీయమని అన్నారు.అలాంటి కుటుంబంలో నుంచి వచ్చిన సోనియా గాంధీని బీజేపీ నాయకులు ఎన్నో సార్లు అపనిందలు,అవమానాలు చేసిన నిలదొక్కుకున్న విషయాన్ని గుర్తు చేశారు.మెట్టినింటికి వచ్చి గాంధీ వారసత్వం ఎలా వుంటదని అవహేళన చేసిన మూర్ఖులు బీజేపీ నాయకులు.ఆనాడు దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పుడు కూడా మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేసిన నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు.దేశంలో రూపాయి పతనం,ఇండిగో విమానాల రద్దును ప్రజల నుంచి ప్రజల తప్పుదోవ పట్టించేలా ప్రధాని మోడీ నెహ్రూను విమర్శించడం సరికాదన్నారు.దేశంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభం పై బీజేపీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గాంధీజీ ని చెప్పిన గాడ్సే గొప్పోదనడం సిగ్గుచేటు అని ,మీరూ మీ పార్టీ దేశానికి చేసింది ఏంటని అన్నారు. రూపాయి పాతనానికి కారణం బీజేపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలే అని అన్నారు.ఈ వేడుకలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు బొద్దిరెడ్డి ప్రభాకర్,ఈవీ శ్రీనివాస్ రావు,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం 51 వ డివిజ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలో పాల్గొని స్థానికంగా వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.స్థానికంగా అరటిపండ్లు పంపిణీ చేశారు.



## అధికారంలో ఉన్న లేకున్నా అందరినీకాపాడుకుంటా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి డిసెంబర్ 9(వుదయం ప్రతినిధి):**



మండలంలోని కేంద్రంతో పాటు మైలారం శివరాంపురం గ్రామాలలో స్థానిక సంస్థల అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.రాయపర్తి మండల కేంద్రంలో పార్టీ అభ్యర్థి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారాన్ని తిరుగుతూ రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సవతి తల్లి మాటలు నమ్మి, కన్నతల్లి లాంటి దయన్నను మోసం చేశారని ఇప్పుడు రాయపర్తి ప్రజలు మోసపోయారని తెలుసుకున్నారు.

అధికారంలో ఉన్న, లేకున్నా ప్రజాసేవలో ఎల్లవేళలా అందుబాటులోఉంటానన్నారు.ఇందిరమ్మ చీరలపై 450 కోట్ల రూపాయలు మహిళా సంఘాల పేరుతో రుణాలు తీసుకున్నారని, 300 విలువ చేసే చీరను 1200రూపాయలుగా చెబుతూ.. 500రూపాయలు కమిషన్ రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో మహిళలకు 2500, పెన్షన్ పెంపు, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం తో పాటు అనేక హామీలను కాంగ్రెస్ విస్మరించారన్నారు. కెసిఆర్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో తెలంగాణనుఅభివృద్ధిచేశారన్నారు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఊరికించి తరిమికొట్టాలని, ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు భారీ మెజార్టీతో గెలిపించాలి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి , మండల ఇంచార్జ్ గుడిపూడి గోపాలరావు, జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, లేతకుల రంగారెడ్డి ,ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, సిల్వర్ సాయి గౌడ్, గజవెల్లి ప్రసాద్, గారె గారే నర్సయ్య, అయిత రామచందర్, సుధాకర్ రాము తదితరులు పాల్గొన్నారు.



## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య.

**రాయపర్తి, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి) :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్యా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగు నీరు సీసీ రోడ్లు,సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు.ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని,వారి నమ్మకం కోసం బాండ్ రూపంలో రాసిస్తానని అన్నారు.

# మౌనంగా ప్రశ్నిస్తుంది మన మహాదేవపూర్

- పాలకుల నిర్లక్ష్యం దేనికి?
- రైతుల కన్నీరు పెట్టాలా?
- ఉపాధి వలసలు కావాలా?
- ప్రశ్నించే గొంతుకగా వస్తున్న ఆదరించండి

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి);**

పాలకుల నిర్లక్ష్యం వలన మౌనంగా ప్రశ్నిస్తుంది మన మహాదేవపూర్ పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు కన్నీరు పెట్టాలా ఉపాధి అవకాశాలు లేక వలసలు పోవాలా ప్రజా గొంతుకగా ప్రశ్నించేందుకు బిఆర్ఎస్ పార్టీ నుండి మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి ఆశీర్వదించండి అని మహాదేవపూర్ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కేదారి గీత అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ మహాదేవపూర్ కు వచ్చిన అనేక ప్రభుత్వ కార్యాలయాలు కాటారం మండలానికి తరలించారని మహాదేవపూర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు మండల కేంద్రంలోని సమస్యలను తీర్చి గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలోని ప్రధానమైన కోతుల సమస్యను సర్పంచ్ గా గెలిచిన నెల రోజుల్లోనే పరిష్కరిస్తానని అన్నారు.వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో అనేక మంది ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని,ప్రతీ సంవత్సరం కోట్ల రూపాయల టర్నోవర్ జరుగుతుందని, మహారాష్ట్రా,ఛత్తీస్గఢ్ నుండి వచ్చే కూలీలతో ఈ ప్రాంతం కళకళలాడు తుందని అన్నారు.దీంతో అక్రయవిక్రయాలు పెరిగి వ్యాపారాలు సాగి అనేక మంది ప్రజలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు.రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతర కృషి చేస్తానని అన్నారు.చిన్న కాళేశ్వరం కాలువను ఆపడానికి ప్రత్యేక చొరవతో తీసుకుంటానని కలువతో ఈ ప్రాంతానికి ఎలాంటి లాభం లేదని కాలువ వల్ల రైతులు తమ భూములు కోల్పోయి ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు.గోదావరి పరీవాహక ప్రాంతం కావడంతో నీటికి కొదవ లేదని వ్యవసాయానికి సరిపడా నీరు ఉందని గుర్తించిన రైతులు ఈ ప్రాంతంలో కాలువ అవసరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. గ్రామంలో కాలువలు,రోడ్ల నిర్మాణంతో పాటు వివిధ సమస్యలను గుర్తించి గ్రామ పెద్దల సలహాలు సూచనల మేరకు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించాడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,నాయకులు పెండ్యాల మనోహర్, కూరాతోట శ్రీహరి,తోపాటు వార్డ్ మెంబర్ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పెద్దవంగర, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి);**



స్థానిక ఎన్నికల ప్రచారంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం మండలంలోని ఎల్బీ తండా, బీసీ తండా, చిన్నవంగర, భావోజితండా ,చిట్యాల, బొమ్మకల్, పోచారం గ్రామాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం వారు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న నాదుడే లేరని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. రైతు రుణమాఫీ, రేషన్ కార్డు లు ,సన్న బియ్యం, గృహలక్ష్మి , ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని ఇచ్చిన హామీలను నేర్చుకుంటూ ముందుకు సాగుతుందని తెలిపారు. పార్టీ అభ్యర్థులను కేటాయించిన గుర్తులకు ఓటేసి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు, మహిళలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 09 (వుదయం జిల్లా ప్రతినిధి):**

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సమక్షంలో మంగళవారం పెద్దంపేట్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు మహదేవపూర్ మండలం పెద్దంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాడి స్వప్న మహేష్ మరియు వారితో పాటు బిసుల స్వామి, గావిడి చౌదరి, దుర్గం బానయ్య, జనగామ చంద్రయ్య, జాడి పోచక్క లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 2047నాటికి చేపల ఉత్పత్తిలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ

- సదస్సులో పాడిపరిశ్రమ అభివృద్ధి,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ డిసెంబర్9, (వుదయం ప్రతినిధి);**



తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 లో భాగంగా రైతుల ఆదాయ వనరుల అభివృద్ధి కి తీసుకోవలసిన చర్యల పై హైదరాబాద్ లో జరిగిన సదస్సులో రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక,మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి,కృష్ణ నదుల మధ్య ఉన్న తెలంగాణలో నీటి వనరులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 26 వేల నీటి వనరులు కలిగిన తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపద ఉత్పత్తి కి చాలా అనుకూలమైన ప్రదేశం అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రిజర్వాయర్లు చెరువులల్లో 122 కోట్ల బడ్జెట్ తో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చెరువులలో చేప పిల్లలను ఒక నిష్పత్తి ప్రకారం వదులడం జరిగిందని మంత్రి తెలియజేశారు. ఈ సంవత్సరం 8 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ మత్స్య సంపద ద్వారా రాష్ట్రానికి అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. తెలంగాణ చేపను ఒక బ్రాండ్ గా ప్రపంచానికి పరిచయం చేస్తామన్నారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్ర మత్స్య సంపదను అగ్ర బాగానా నిలబెడతామని తెలిపారు. మత్స్య పరిశ్రమలో ఐదు లక్షల కుటుంబాలు జీవనోపాధి కొనసాగిస్తుందని జీవనోపాధి కొనసాగిస్తున్నాయని మంత్రి తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం లో పాల ఉత్పత్తిలో విజయ డైరీ ని మరింత ఆధునీకరిస్తామన్నారు. రాష్ట్రంలో రోజు కు 95 లక్షల లీటర్ల పాలు అవసరం ఉండగా ప్రస్తుతం 35 లక్షల లీటర్ల ఉత్పత్తి మాత్రమే జరుగుతుందని తెలిపారు. దీనిని అధిగమించడానికి రైతులకు పాల ఉత్పత్తి పెంచే గేదెలను ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. 2047 నాటికి పాల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రానికి సరిపోయి మిగతా పాలను దేశంలో వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డైరీ సెక్టార్ లో బిజినెస్ కు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాల ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు మంత్రి వాకిటి శ్రీహరి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరితోపాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, నిఖిల ఐ.ఏ.ఎస్, గోపి ఐ.ఏ.ఎస్, చంద్ర శేఖర్ రెడ్డి ఐ.ఏ.ఎస్,శ్రీనివాసన్ ఆసియ డెవలప్మెంట్ బ్యాంకు అడ్వైజర్, విజయ్ గుప్త, జె ఎస్ యాదవ్, ఎండి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్ అగ్రికల్చర్, కేకే సింగ్ హార్టికల్చర్ ఐ సి ఏ ఆర్ సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు


- మద్యం దుకాణాలు మూసివేత

**మహబూబ్ నగర్ ,డిసెంబర్9 (వుదయం ప్రతినిధి);**

మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే గండీడ్, నవాబ్ పేట రాజాపూర్,మహమ్మదాబాద్,మహబూబ్ నగర్ అనే ఐదు మండలాల పరిధిలో మంగళవారం (డిసెంబర్ 9) సాయంత్రం 5:00 గంటల కు ప్రచారం ముగిసిందని అధికారులు తెలిపారు.నిషేధాజ్ఞల అమలు... ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఐదు మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. మద్యం దుకాణాలు బంద్.....మంగళవారం(డిసెంబర్ 9) సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 11 వ తేదీ పోలింగ్ ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పోలింగ్ జరిగే ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.పోలింగ్ వివరాలు... పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.ఓట్ల లెక్కింపు...పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుందని,లెక్కింపు పూర్తి అయిన తర్వాత ఫలితాల వెల్లడి జరుగుతుంది అని అధికారులు తెలిపారు.

## వ్యాధితో దుక్కిటేద్దు మృతి

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామానికి చెందిన కలుగూరి లచ్చిమల్లుకు చెందిన దుక్కిటేద్దు రెండు రోజులు అనారోగ్యంకు గురై మంగళవారం మృతి చెందింది.ఈ సందర్భంగా బాధితుడు లచ్చిమల్లు మాట్లాడుతూ ప్రైవేట్ మందులు కూడా తీసుకు వచ్చి వేశానని, అయినా సకాలంలో మందులు అందక వైద్యులు అందుబాటులో లేక తన ఎద్దు మృతి చెందిందని ఆరోపించారు తనకు వ్యవసాయం జీవనాదారమణి యాభై వేల దుక్కిటేద్దు మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ మండలంకు ప్రత్యేకంగా పశువుల వైద్యడు, మండలంకు పశువుల దవాఖానా ఏర్పాటు చేయాలని, అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడిన మండలంలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. నిత్యం ప్రజలు గొర్రెలు, పశువులు, మేకలు, గేదెలు తదితరులు మందుల అవసరాలకోసం గారేపల్లి, పరకాల, భూపాలపల్లి పోవాలిసి వస్తుందని, అందుకే మండలంలో పశువుల దవాఖానా ఏర్పాటు చేయాలని, నష్ట పోయిన రైతుకు ప్రభుత్వం తరుపున సహాయం అందించాలని కోరారు.

# బిజినెస్

# దలాల్ స్ట్రీట్‌కు ఎఫ్ఐఐ సెగలు

- సెన్సెక్స్ 600 పాయింట్ల పతనం
- రూ.7 లక్షల కోట్ల సంపద ఆవిరి
- ఇండిగో షేర్ల కుదేలు




ముంబయి : భారత స్టాక్ మార్కెట్లపై విదేశీ మదుపర్లు ముఖం చాటేస్తోన్నారు. వరుస అమ్మకాలతో దలాల్ స్ట్రీట్‌కు సెగ లు పుట్టిస్తున్నారు. రూపాయి రికార్డ్ పతనం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పం దంపై సానుకూల సంకేతాలు కానరాక పో వడం, విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐ ఐ) అమ్మకాలతో సెన్సెక్స్, నిఫ్టీ లు కుప్పకూలాయి. బీఎస్ఈ సెన్సెక్స్ రోజ ంతా నష్టాల్లోనే కొనసాగి.. తుదకు 610 పాయింట్లు లేదా 0.71 శాతం పతనమై 85,103కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ ఈ నిఫ్టీ కూడా 226 పాయింట్లు లేదా 0.86 శాతం కోల్పోయి 25,961 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయి ంట్లకుపైగా నష్టపోయింది. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కె ట్ విలువ దాదా పు రూ.7 లక్షల కోట్లపైగా ఆవిరై రూ. 463 లక్షల కోట్లకు తగ్గింది. దీంతో ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద రూ.7లక్షల కోట్లు కరిగిపోయినట్లయ్యింది. సెన్సెక్స్ 30సూచీలో టెక్ మహీంద్రా, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మినహా మిగిలిన 27 షేర్లు ప్రతికూలతను చవి చూశాయి. బీఈఎల్, ఎటెర్నెల్, ట్రెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ అధికంగా నష్టపో యాయి. యూఎస్ ఫెడ్ ఈ నెల 10న వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించా రు. భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి శుక్ర వారం ఒక్క పూటలోనే రూ.439 కోట్ల ను ఉపసంహరించుకోగా డిసెంబర్‌లో ఇప్పటి వరకు రూ.6,584 కోట్ల విలువైన స్టాక్స్‌ను తరలించుకుపోయారు. ఇది మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచిందని నిపుణులు భావిస్తున్నారు. ఇండిగోలో నెలకొన్న సంక్షో భంతో దాని మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవి యేషన్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్లలో భారీగా క్షీణించాయి.

. ఇప్పటికే గత ఐదు సెషన్లలో 9శాతానికి పైగా నష్టపోగా.. సోమవారం సెషన్‌లో ఏకంగా 8.28 శాతం లేదా రూ.444.75 నష్టంతో రూ.4,926.55 వద్ద ముగిసింది.

# అనంత్ అంబానీకి గ్లోబల్ హ్యుమానిటేరియన్ అవార్డ్



వాషింగ్టన్ డీసీ: వంతారా పేరిట వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న అనంత్ అంబానీకి (ంనిజీనిబి ంఎజీనితి) అరుదైన గౌరవం లభించింది. అమెరికాకు చెందిన గ్లోబల్ హ్యూమన్ సొసైటీ ఆయనకు గ్లోబల్ హ్యూమానిటేరియన్ అవార్డును ప్రదానం చేసింది. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్న పిన్న వయస్కుడిగా, ఆసియాకు చెందిన మొదటి వ్యక్తిగా అనంత్ అంబానీ నిలిచారు. వాషింగ్టన్ డీసీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. వన్యప్రాణుల సంరక్షణలో అత్యంత ప్రముఖంగా భావించే ఈ అవార్డు అనంత్ అంబానీకి దక్కడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన జాన్ ఎఫ్ కెన్నడీ, బిల్ క్లింటన్‌లకు ఈ అవార్డును ప్రదానం చేశారు. షెర్లే మెక్‌లైన్, జాన్ వేన్, బ్రెట్టీ వైట్ వంటి ప్రముఖ నటులనూ ఈ అవార్డు వరించింది. వంతారాను స్థాపించడంతో పాటు వన్యప్రాణులపై ఆయనకున్న ప్రేమ, కరుణ అనంత్ అంబానీకి ఈ అవార్డును తెచ్చిపెట్టాయి. వంతారాను అత్యుత్తమ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంగా తీర్చిదిద్దమే కాకుండా.. వాటికి సకల సౌకర్యాలు, వైద్యం అందించడంలో అనంత్ అంబానీ అంకిత భావం కనిపిస్తోందని గ్లోబల్ హ్యూమన్ సొసైటీ అధ్యక్షుడు, సీఈఓ డాక్టర్ రాబిన్ గాంజెర్ట్ అన్నారు. వంతారా ద్వారా ఆయన ఓ బెంచ్‌మార్క్‌ను సృష్టించారని ఆమె కొనియాడారు.

# ఫిబ్రవరి వరకు సర్వీసులు తగ్గించండి

## ఇండిగోకు డీజీసీఏ ఆదేశం?


ఫిబ్రవరి వరకు రోజువారీ విమాన సర్వీసులను తగ్గించుకోవాల్సిందిగా ఇండిగోను విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ కోరే అవకాశం ఉంది. పైలట్ల కొరత కారణంగా తలెత్తిన సమస్యలతో ఈ నెలలో ఇప్పటివరకు 5000కు పైగా ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. తన దగ్గర ఉన్న విమానాలతో, ఇంతకుముందు వరకు రోజుకు 2300 సర్వీసులను ఇండిగో నడిపింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో శీతాకాల షెడ్యూల్ కింద రోజుకు 300 విమాన సర్వీసులను తగ్గించుకోమని డీజీసీఏ ఆదేశించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మార్చి చివరి వరకు శీతాకాల షెడ్యూల్ నడవనుంది. ఫిబ్రవరి కల్లా 158 మంది పైలట్లను అదనంగా నియమించుకుంటామని ఇండిగో తెలిపినందున, అప్పటివరకు సర్వీసులు తగ్గించుకోవాలని డీజీసీఏ కోరనుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే శీతాకాలంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కనుక, డిమాండ్‌కు అనుగుణంగా విమాన సర్వీసులు పెంచాల్సిందిగా ఎయిరిండియా, ఇతర విమానయాన సంస్థలను కేంద్రం ఆదేశించొచ్చని అంటున్నారు. సిబ్బంది కొరతతో పాటు నిర్వహణ పరమైన అంశాల కారణంగా నవంబరులో 755 సర్వీసులు, ఈ నెలలో ఇప్పటికే 5,000 సర్వీసులను రద్దు చేసిన దేశీయ విమానయాన సంస్థ ఇండిగో.. ఆదాయపరంగా నష్టపోతోంది. రద్దయిన సర్వీసులకు సంబంధించి, ప్రయాణికులకు టికెట్ల రిఫండ్ కింద రూ.610 కోట్లు జారీచేస్తున్నట్లు సంస్థ ఆదివారం ప్రకటించడం గమనార్హం. పైలట్లు అలసిపోకుండా, సర్వీసులకు అనుగుణంగా మరింతమందిని నియమించుకోవాలని 22 నెలల క్రితమే తెలిసినా, కొత్త వారిని నియమించుకోవడంలో ఇండిగో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఈనెలలో అసాధారణ స్థాయిలో రోజూ వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయి, కంపెనీ ఆదాయ నష్టం చవిచూస్తోంది. లక్షల మంది ప్రయాణికులను ఇబ్బంది పెట్టినందుకు, ప్రభుత్వ జరిమానాకు కూడా సంస్థ గురికావాల్సి వస్తుందని మూడీస్ రేటింగ్స్ సోమవారం పేర్కొంది. ఈ పరిస్థితులన్నీ సంస్థ రుణ రేటింగ్‌కు ప్రతికూలమని పేర్కొంది. నూతన నిబంధనల అమలు నుంచి ఇండిగోకు తాత్కాలికంగా ఉపశమనం లభించినా, కొత్త విమానయాన నిబంధనలను




సమర్థంగా అమలు చేయడంలో కంపెనీ వైఫల్యం.. రేటింగ్‌కు ప్రతికూలమని విశ్లేషించింది. 'విమానాల రద్దు, ప్రయాణికులకు టికెట్ ఛార్జీల రిఫండ్ - ఇతర పరిహారాల కారణంగా ఇండిగో ఆదాయం గణనీయంగా తగ్గనుంది. ఇవన్నీ రుణ రేటింగ్‌పై ప్రభావం చూపుతాయి. డీజీసీఏ విధించబోయే పెనాల్టీలు ఇందుకు తోడవ్వనున్నాయి' అని మూడీస్ వివరించింది. ప్రస్తుత పరిస్థితికి ఇండిగో ప్రణాళికలు, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో లోపాలు కారణమయ్యాయని తెలిపింది. ప్రయాణికులకు ఎయిరిండియా బాసటఇండిగో సర్వీసులు రోజూ వందల సంఖ్యలో రద్దవుతూ, వేలమంది ఇబ్బంది పడుతున్న తరుణంలో.. ప్రయాణికులు బాసటగా నిలిచేందుకు ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ముందుకొచ్చాయి. అర్హత గల ప్రయాణికులకు తేదీల మార్పిడి, కేన్సిలేషన్ ఫీజుపై వన్-టైం మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపాయి. డిసెంబరు 4 వరకు టికెట్లు బుక్ చేసుకుని, డిసెంబరు 15 వరకు ప్రయాణాలు ఉన్నవారికి ఎటువంటి చెల్లింపులు లేకుండా ప్రయాణ తేదీలను మార్చుకునే వీలు కల్పిస్తున్నట్లు తెలిపాయి. పూర్తి రిఫండ్‌తో టికెట్ రద్దుకూ అవకాశం ఇచ్చాయి. డిసెంబరు 8 వరకు తేదీల మార్పు, రద్దుకు ఈ ప్రయోజనాలు అందుతాయి. ఒక వేళ మార్చిన ప్రయాణ తేదీలో ఎక్కువ ధర ఉంటే ఆ తేడాను ప్రయాణికులు చెల్లించాలి. ఇందు కోసం తమ 24నీ 7 కాల్ సెంటర్లు లేదా ట్రావెల్ ఏజెంట్లను ప్రయాణికులు సంప్రదించొచ్చని తెలిపింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కస్టమర్లు తమ చాట్‌బాట్ టియానూ వినియోగించుకునే అవకాశం ఉందని వివరించింది.

విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, సాయుధ దళాల సిబ్బందికి ప్రస్తుతం అందిస్తున్న తగ్గింపు ధరలు కొనసాగుతాయని ఎయిరిండియా స్పష్టం చేసింది. నష్టపోయిన ఇండిగో షేరువిమాన సర్వీసుల రద్దు, టికెట్ ఛార్జీలను భారీగా రిఫండ్ ఇస్తున్న నేపథ్యంలో ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు బీఎస్ఈలో సోమవారం 8.28% నష్టపోయి రూ.4,926.55 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఒక దశలో రూ.4,842.20 స్థాయిని తాకింది. గత 6 ట్రేడింగ్ రోజుల్లో ఈ షేరు 16.4% క్షీణించి, సంస్థ మార్కెట్ విలువ రూ.37,000 కోట్ల మేర తగ్గింది.

# ఇండస్ట్రీలో మొదటి సారిగా పర్సనలైజ్ డ్ డిస్కౌంట్ క్రియేషన్ ఫీచర్ ను ఆవిష్కరించిన రెడ్ బస్




హైదరాబాద్ : ప్రపంచం లోనే అతి పెద్ద ఆన్ లైన్ బస్ టికెటింగ్ ప్లాట్ ఫామ్ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది రెడ్ బస్. ఇప్పటికే ఎంతో మంది వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న రెడ్ బస్.. ఇప్పుడు తాజాగా, 'కూపన్ క్రియేటర్'ను ప్రారంభించింది. ఇది వినియోగదారులు వారి సొంతంగా పర్సనలైజ్ డ్ రెడ్‌బస్ కూపన్‌లను సృష్టించడానికి మరియు ఇతరులకు పంచుకోవడానికి అనుమతించే మొట్టమొదటి పర్సనలైజ్ డ్ డిజిటల్ ఫీచర్. దీనిద్వారా, మన ప్రయాణాన్ని ప్రత్యేక సందర్భాలను జరుపుకోవడానికి కొత్త మార్గంగా మార్చుకోవచ్చు. ఉదాహరణకు, వధువులు, వరులు లేదా వారి స్నేహితులు అతిథుల కోసం కూపన్‌లను సృష్టించవచ్చు, వారి వివాహ హ్యాష్‌ట్యాగ్‌లను సరిపోల్చడం ద్వారా వారు సులభంగా ప్రయాణించడానికి సహాయపడుతుంది; లేదా విద్యార్థులు కళాశాల ఉత్సవాలకు ప్రయాణించడానికి స్నేహితులను ఆహ్వానించవచ్చు. రెడ్‌బస్ ఆండ్రాయిడ్ యాప్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న ఈ ఫీచర్ ఏ వినియోగదారుడైనా కస్టమ్ కూపన్ కోడ్‌ను సృష్టించి, బహుళ గ్రహీతలతో పంచుకోవడానికి అనుమతిస్తుంది. ప్రతి కూపన్ పంపినవారికి ఎటువంటి ఖర్చు లేకుండా సృష్టించబడుతుంది. గ్రహీతలకు ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తుంది. కొత్త వినియోగదారులకు 15% తగ్గింపు (?400 వరకు) మరియు రిపీటెడ్ వినియోగదారులకు 2% తగ్గింపు (?400 వరకు) వస్తుంది. కూపన్ క్రియేటర్‌తో, రెడ్‌బస్ ప్రయాణం ద్వారా జీవిత వేడుకలను పంచుకోవడానికి సరళమైన కానీ ఆలోచనాత్మకమైన మార్గాన్ని పరిచయం చేస్తుంది. పుట్టినరోజులు మరియు వివాహాలు లేదా కళాశాల ఉత్సవాలు లేదా సాధారణ వేడుకల వరకు ప్రయాణ సందర్భం ఆధారంగా థీమ్‌ను ఎంచుకోవడం ద్వారా వినియోగదారులు కొన్ని దశల్లో సులభంగా వ్యక్తిగతీకరించిన కూపన్‌ను సృష్టించవచ్చు. ప్రత్యేకమైన కూపన్ కోడ్‌ను సృష్టించడం మరియు స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో తక్షణమే భాగస్వామ్యం చేయడం ద్వారా వారి బస్సు ప్రయాణాలలో ఆదా చేయడంలో వారికి సహాయపడుతుంది. ప్రతి వినియోగదారు నెలకు ఒక కూపన్‌ను మాత్రమే సృష్టించగలరు, ప్రత్యేకత మరియు అర్థవంతమైన ఉపయోగాన్ని నిర్ధారిస్తారు, అయితే క్రియేట్ చేసి కూపన్ సృష్టించబడిన తేదీ నుండి 30 రోజుల వరకు చెల్లుబాటులో ఉంటుంది. రెడ్‌బస్‌లో కూపన్‌ను ఎలా సృష్టించాలి

మీ పర్సనలైజ్ డ్ ప్రయాణ కూపన్‌ను సృష్టించడానికి మరియు భాగస్వామ్యం చేయడానికి ఈ సాధారణ దశలను అనుసరించండి:

1. రెడ్‌బస్ ఆండ్రాయిడ్ యాప్‌ను తెరవండి.
2. హోమ్ పేజీలో "కూపన్ క్రియేటర్" ఫీచర్‌కి వెళ్లండి
3. ఆఫర్ కార్డ్ లను అనుకూలీకరించడం, సందర్భ థీమ్‌ను ఎంచుకోండి? పుట్టినరోజు, వివాహం, కళాశాల ఉత్సవం మరియు వేడుకలు వంటి ఎంపికల నుండి ఎంచుకోండి.
4. మీ ప్రత్యేకమైన ఆఫర్ కోడ్‌ను సృష్టించండి (ఉదాహరణకు, ట్రావెల్‌హోమ్) మరియు మీ కాంటాక్ట్ నంబర్‌ను ఇవ్వండి.
5. మీ కూపన్‌ను మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో తక్షణమే షేర్ చేయండి, తద్వారా వారు చిష్ట్రజీబిబంజూజూ ద్వారా తమ బస్సు ప్రయాణాల్లో డబ్బు ఆదా చేసుకోవచ్చు.

ఒక వినియోగదారుడు రెడ్ బస్ లో కూపన్ కోడ్‌ను సృష్టించినప్పుడు, అది ప్లాట్‌ఫామ్ యొక్క బ్యాకెండ్ సిస్టమ్ ద్వారా సురక్షితంగా ప్రాసెస్ చేయబడుతుంది. ఇది క్రియేటర్ మరియు గ్రహీత వివరాలను ట్రాక్ చేసి సజావుగా డిస్కౌంట్ ను అందిస్తుంది. ఈ సాంకేతికత కొత్త మరియు ఇప్పటికే ఉన్న వినియోగదారుల మధ్య తేడాను ఆటోమేటిగ్గా చూపుతుంది, తదనుగుణంగా సంబంధిత తగ్గింపును వర్తింపజేస్తుంది.

ఈ సందర్భంగా రెడ్ బస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పల్లవి చోప్రా గారు మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ?: రెడ్ బస్ లో, మేము టిక్కెట్లను మాత్రమే కాకుండా అనుభవాలను పంచుకోవడం అంటే ఏమిటో తిరిగి ఊహించుకుంటున్నాము. కూపన్ క్రియేటర్‌తో, మేము అత్యంత వ్యక్తిగతీకరించిన కూపన్ సృష్టి మరియు భాగస్వామ్య అనుభవాన్ని అందించే పరిశ్రమలో మొదటి ఫీచర్‌ను ప్రారంభిస్తున్నాము. ఈ సమర్పణ కొత్తది ఎందుకంటే వినియోగదారులు ప్రత్యేకమైన కోడ్‌లను సృష్టించగలరు, ఇవి వ్యక్తి, కుటుంబం లేదా స్నేహితుల సమూహ స్థాయిలో వారికి అర్థవంతంగా ఉంటాయి, హైపర్-వ్యక్తిగతీకరించిన అనుకూలీకరణలో అంతిమతను అందిస్తాయి. మార్గదర్శక మరియు ఇంతకు ముందు ఎన్నడూ చూడని లక్షణాలను ప్రారంభించడానికి సాంకేతికతను ఉపయోగించడంలో రెడ్ బస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంది. ఈ ఆవిష్కరణ కస్టమర్ ఎంగేజ్ మెంట్ కు కొత్త మార్గాన్ని తెరుస్తుంది, భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రయాణ పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో తీవటఃబీబ పాత్రను మరింతగా పెంచుతుంది, అదే సమయంలో ప్రజలు బ్రాండ్‌తో ఎలా కనెక్ట్ అవుతారో బలోపేతం చేస్తుంది. ఈ ప్రారంభంతో, రెడ్‌బస్ ప్రయాణ రంగంలో ఆవిష్కరణలకు నాయకత్వం వహిస్తూనే ఉంది, ప్రజలను మరింత వ్యక్తిగత మరియు చిరస్మరణీయ మార్గాల్లో అనుసంధానించే సాంకేతికత ఆధారిత లక్షణాలను పరిచయం చేస్తుంది.




## వడ్డీ రేట్లు తగ్గించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీఎన్‌బీ

భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఇటీవల రెపో రేటులో కోత విధించిన నేపథ్యంలో బ్యాంకులు ఈ మేరకు ప్రయోజనాలను ఖాతాదారులకు బదిలీ చేస్తున్నాయి. తాజాగా ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) వడ్డీ రేట్లను సవరించాయి. దీనివల్ల రుణగ్రహీతలకు ఇళ్ల రుణాలపై కొంత ఉపశమనం లభిస్తుంది. గత శుక్రవార ఆర్‌బీఐ కీలక రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.50 శాతం నుంచి 5.25 శాతానికి చేర్చింది. బ్యాంకులు తమ ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్, ఆర్‌బీఎల్‌ఆర్, ఎంసీఎల్‌ఆర్ రేట్లను తగ్గించడంతో చాలా మంది కస్టమర్లకు ఈఎంఐ భారం తగ్గనుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేట్లను(ఎంసీఎల్‌ఆర్) 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ బెంచ్‌మార్క్‌తో అనుసంధానం ఉన్న రుణాలపై వడ్డీ దిగివస్తుంది. సవరించిన తర్వాత బ్యాంకు ఎంసీఎల్‌ఆర్ రేట్లు కాలవ్యవధిని బట్టి 8.30 శాతం నుంచి 8.55 శాతానికి చేరాయి.

ఇదివరకు ఈ రేట్లు 8.35-8.60 శాతం మధ్య ఉండేది. ఇక, పంజాబ్ నేషనల్ బ్యాంకు సైతం తన రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్)ను 8.35 శాతం నుంచి 8.10 శాతానికి తగ్గించింది.

## బడ్జెట్ స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్నారా?




చైనాకు చెందిన షావోమీ సబ్‌బ్రాండ్ పోకో తన సీ సిరీస్‌లో మరో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. సీ85 5జీ పేరిట కొత్త ఫోన్‌ను భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. 50 ఎంపీ కెమెరా, బిగ్ డిస్‌ప్లేతో ఈ ఫోన్‌ను తీసుకొచ్చింది. బడ్జెట్ ధరలో ఫోన్ కోసం చూసేవారు దీనిపై ఓ లుక్కేయొచ్చు. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 15తో కూడిన హైపర్ ఓఎస్ 2.2తో వస్తోంది. 6.9 అంగుళాల ఫ్లాట్ హెచ్‌డీ+ డిస్‌ప్లే ఇచ్చారు. 120ఊళి రిఫ్రెష్ రేటు ఉంది. ఐపీ64 రేటింగ్‌తో కూడిన డస్ట్, స్ప్లాష్ రెసిస్టెన్స్‌తో వస్తోంది. మీడియాటెక్ డైమెన్‌సిటీ 6,300 చిప్‌సెట్ అమర్చారు. వెనకవైపు 50 ఎంపీ కెమెరా, క్యూవీజీఏ కెమెరా ఇచ్చారు. ముందువైపు సెల్ఫీల కోసం 8 ఎంపీ కెమెరా ఇచ్చారు. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఇచ్చారు. ఇందులో 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. ఇది 33చి ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 10చి రివర్స్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది. 5 , 4 ఎల్‌టీఈ, వైఫై 5, బ్లూటూత్ 5.4, 3.5 ఎంఎం ఆడియో జాక్, యూఎస్‌బీఐ టైప్-సి పోర్ట్ ఉన్నాయి. ఈ ఫోన్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 4జీబీ+128జీబీ వేరియంట్ రూ.12,499, 6J;+128J వేరియంట్ ధర రూ.13,499, 8J;+128J; వేరియంట్ ధర రూ.14,999గా కంపెనీ నిర్ణయించింది. పరిచయ ఆఫర్ కింద ఈ మోడళ్లను రూ.10,999, రూ.11,999, రూ.13,399కు కొనుగోలు చేయొచ్చని పేర్కొంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులపై రూ.1000 డిస్కౌంట్ పొందొచ్చని తెలిపింది. డిసెంబర్ 16 నుంచి ఫ్లిప్‌కార్ట్ వేదికగా కొనుగోలు చేయొచ్చు. మిస్టిక్ పర్పుల్, స్ప్రింగ్ గ్రీన్, పవర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది.

## మళ్లీ పెరిగిన వెండి ధర.. బంగారం ధరలు



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. ఇక ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రెండు రోజుల నుంచి కాస్త తగ్గుముఖం పట్టాయి. దీంతో పసిడి ప్రియులు కాస్త ఊపిరి పీల్చుకునే లోపే మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి.

ఈ క్రమంలో నేడు బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.1,19,550 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.300 తగ్గి రూ. 1,19,250గా ఉంది. అలాగే నిన్న రూ.1,30,420 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.330 తగ్గి రూ.1,30,090 గా ఉంది. ఇక అటు వెండి ధర రూ.1000 పెరిగి కిలో రూ. 1,99,000గా ఉంది. దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల్లో బంగారం వెండి ధరలు ఇవే ఉన్నాయి.

నేటి బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతంటే?
22 క్యారెట్ల బంగారం ధర-రూ.1,19,250
24 క్యారెట్ల బంగారం ధర-రూ.1,30,090
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే?
22 క్యారెట్ల బంగారం ధర-రూ.1,19,250
24 క్యారెట్ల బంగారం ధర-రూ.1,30,090




## స్టార్‌లింక్ నెల చార్జి రూ.8,600

న్యూఢిల్లీ: అమెరికా కుబేరు డు ఎలన్ మస్క్ తన 'స్టార్‌లింక్' శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు భారత్‌లో భారీగా వసూళ్లు చేయాలని నిర్ణయించారు. నెలకు వేలల్లోనే చార్జి చేయనుంది.

నివా స నెలవారీ ప్లాన్ ధర రూ. 8,600గా చెల్లించాల్సి ఉంటుంద ని ఆ సంస్థ సోమవారం వెల్లడిం చింది. అదనంగా హార్డ్‌వేర్ ఉపక రణాల ధరను రూ. 34,000 నిర్ణ యించింది. ఈ ప్లాన్‌లో అపరిమి త డేటా లభిస్తుందని స్టార్‌లింక్ పేర్కొంది. 30రోజుల పాటు ఉచి త ట్రయల్స్‌ను ఇస్తున్నట్లు తెలి పింది. ఆ తర్వాత వసూళ్లను ప్రారంభించనుంది. ఇంత ధర చెల్లిస్తోన్నప్పటికీ ఎంత స్పీడ్‌తో నెట్ సేవలందించేదీ మాత్రం వెల్లడించలేదు. అదే విధంగా బిజినెస్ సబ్‌స్క్రిప్షన్ వివరాలు వెల్లడి కావాల్సి ఉంటుంది. నియ ంత్రణ సంస్థల నుంచి మరిన్ని అనుమతులు రావాల్సి ఉందని స్టార్‌లింక్ పేర్కొంది.

# కోపం వస్తోందా!



కోపం సర్వసాధారణమైన భావన. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో కోపం కట్టలు తెంచుకొని బయటకు రావటం ఖాయం. ఎంతో ప్రశాంతంగా, కూల్‌గా, సంయమనంతో ఉన్న వ్యక్తికి కూడా ఎక్కడో అక్కడ కోపం రాకుండా ఉండదు. కొంత మందికి మరీ ఎక్కువగా వస్తుంటుంది. మరికొందరు ఎంత ట్రైచేసినా దాన్ని కంట్రోల్ చేసుకోలేరు. ఇది వినటానికి చిన్న సమస్యే అయినా కొన్ని సందర్భాల్లో కోపం వల్ల మానసిక ఆరోగ్యం కోల్పోవడమే కాక, బీపీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ కోపానికి హార్మోన్లు కారణమని ఎంతమందికి తెలుసు? సాధారణంగా మనకు కోపం వచ్చినప్పుడల్లా.. శరీరంలోని రెండు ప్రధాన హార్మోన్లు, అడ్రినలిన్ కార్టిసాల్ అధిక మోతాదులో ఉత్పత్తి అవు తాయి. విపరీతమైన ఒత్తిడికి గురైనా లేదా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఈ హార్మోన్లను విడుదల అవుతాయి. వీటివల్ల హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కండరాలు ఉద్రిక్తంగా మారతాయి. ఆరోగ్యానికి చేటు చేసే ఈ కోపాన్ని తగ్గించుకోవడం చాలా మంచిది. ఎలా నియంత్రించుకోవాలంటే..

కోపం రాగానే లోతైన శ్వాస తీసుకోని నెమ్మదిగా గాలిని బయటకు వదలాలి. ఇలా చేయడం వల్ల మనస్సుకు ప్రశాంతం లభిస్తుంది. దీనివల్ల మెదడుకు పుష్కలంగా ఆక్సిజన్ అందుతుంది.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా కోపం వచ్చే అవకాశాలు తగ్గిపోతాయి. మానసిక ప్రశాంతత కూడా తోడవుతుంది.

తరచూ కోపానికి గురవుతుంటే మాత్రం, ఆ భావన ఎందుకు కలుగుతుందన్న విషయంపై లోతుగా ఆలోచించాలి. అంతలా ఇబ్బంది పెడుతోన్న అంశాన్ని తెలుసుకొని దాన్ని అధిగమించేందుకు ప్రయత్నించాలి.

భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడవచ్చు.

## చక్కని ఆరోగ్యం

# జిడ్డు సమస్య వేధిస్తోందా?



ఎంత శుభ్రం చేసుకున్నా, ఎన్ని జాగ్రత్తలు పాటించినా సరే.. కొంత మంది ముఖం జిడ్డుగానే ఉంటుంది. మాయిశ్చరైజర్‌తోపాటు మార్కెట్‌లో దొరికే అనేక రకాల క్రీములు వాడినా ఫలితం ఉండదు. ఇక జిడ్డు చర్మానికి తోడు మొటిమలు, మచ్చలు ఇబ్బందిపెడుతుంటాయి. అయితే జిడ్డు సమస్యతో ఇబ్బందిపడేవారు.. ఈ టిప్స్ పాటించడం వల్ల ఈజీగా బయటపడొచ్చని చెబుతున్నారు నిపుణులు. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.గ్రీన్ టీ: గ్రీన్ టీ కేవలం ఆరోగ్యానికే కాకుండా జిడ్డును తొలగించడానికి కూడా ఎంతగానో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీలో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. సీబమ్ ఉత్పత్తిని తగ్గిస్తాయని.. తద్వారా జిడ్డు తగ్గుతుందని చెబుతున్నారు.ఇవీ కూడా: గ్రీన్‌టీ మాత్రమే కాకుండా పాలు కూడా జిడ్డు తొలగిస్తాయని నిపుణులు అంటున్నారు. అందుకోసం పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక కడిగేసుకోవాలని.. ఫలితంగా చర్మంపై జిడ్డుదనం తొలగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అలానే జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకి వస్తుందని వివరిస్తున్నారు.వీటితోపాటు ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా.. నిమ్మరసంతో చేసిన ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని రుద్దుకున్నా మంచి ఫలితం ఉంటుంది.ఇవే కాకుండా కొబ్బరి పాలను ముఖానికి రాసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవడం వల్ల జిడ్డుదనం తగ్గుతుందని చెబుతున్నారు. అందులో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయన్నారు. కాబట్టి సాధారణ నీటితోనే రోజుకు రెండు లేదా మూడుసార్లు ఫేస్ క్లీన్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కూడా జిడ్డుదనం అదుపులోకి వస్తుందని చెబుతున్నారు.




# ప్రతిరోజూ ఈ పండు జ్యూస్ తాగడం వల్ల ఉపయోగాలు

ప్రస్తుతం ఉన్న ఉరుకులపరుగుల జీవితంలో ఆరోగ్యం పై శ్రద్ధ చాలా తగ్గిపోతుంది. దీంతో 40 ఏళ్లలోనే అనేక రోగాల బారిన పడి హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తుంది.అయితే ప్రస్తుతం చిన్నా పెద్దా అని తేడా లేకుండా హార్ట్ ఎటాక్ బారిన పడి లక్షల మంది చనిపోతున్నారు. అయితే ఈ జ్యూస్ తాగడం వల్ల మనం ఆ సమస్య నుంచి బయట పడవచ్చని నిపుణులు అంటున్నారు. మరి ఆ జ్యూస్ ఏంటిదో ఇప్పుడు మనం చూద్దాం. మనకు అరుదుగా లభించే దానిమ్మ జ్యూస్ గుండె రక్షణకు సహజ నివారణగా పనిచేస్తుంది. రోజూ ఒక గ్లాసు దానిమ్మ జ్యూస్ తాగడం గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటిది అని నిపుణులు అంటున్నారు దానిమ్మ జ్యూస్ యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-క్యాన్సర్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయ పడతాయి. అలాగే దానిమ్మ జ్యూస్ రక్తపోటును తగ్గించడానికి మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది,మరి ఆ జ్యూస్ ఏంటిదో ఇప్పుడు మనం చూద్దాం. మనకు అరుదుగా లభించే దానిమ్మ జ్యూస్ గుండె రక్షణకు సహజ నివారణగా పనిచేస్తుంది. ఇవి రెండూ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మరి ఆ జ్యూస్ ఏంటిదో ఇప్పుడు మనం చూద్దాం. మనకు అరుదుగా లభించే దానిమ్మ జ్యూస్ గుండె రక్షణకు సహజ నివారణగా పనిచేస్తుంది. రోజూ ఒక గ్లాసు దానిమ్మ జ్యూస్ తాగడం గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటిది అని నిపుణులు అంటున్నారు దానిమ్మ జ్యూస్ మెదడు పనితీరును మెరుగుపరచడానికి, మంచి జ్ఞాపకశక్తికి సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా దానిమ్మ జ్యూస్ శరీరాన్ని డీటాక్స్ చేసి, చర్మం రంగు మారకుండా రక్షిస్తుంది. ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల చర్మానికి పౌష్టికత అందించి ముడతలను తగ్గిస్తుంది. ఇది మెలనిన్ ఉత్పత్తిని తగ్గించి అందాన్ని కాపాడుతుంది. కాబట్టి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపున తాజా దానిమ్మ జ్యూస్ తీసుకుని మరింత ఆరోగ్యంగా ఉండండి.

# ఫైబ్రాయిడ్ ఉత్పత్తికి కారణాలు

## గర్భాశయంలో గడ్డలా..?



స్పష్టమైన కారణాలు ఇంతవరకు గుర్తించలేదు. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల అసమతుల్యత, జన్యుపరమైన మార్పులు, ఊబకాయం, ఆలస్యమైన రుతువిరతి, విటమిన్ డి లోపం, అధిక రక్తపోటు వంటివి కొన్ని కారణాలుగా ఉండొచ్చు. ఒక అధ్యయనం ప్రకారం పాలిసిస్టిక్ అండాశయ వ్యాధి (పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్) అనే హార్మోనల్ జబ్బుతో బాధపడుతున్న మహిళల్లో, జబ్బు లేని మహిళల కంటే 65 శాతం ఎక్కువ ఫైబ్రాయిడ్లను కలిగి ఉన్నారని తేలింది.

**ఫైబ్రాయిడ్లు పలు రకాలా?**

అవును.. ఫైబ్రాయిడ్లు గర్భాశయం బయటి, మధ్య, లోపలి పొరలలో దేని నుండి అయినా పెరగవచ్చు. కాబట్టి ఒక్కొక్కరిలో ఒక్కో రకంగా వృద్ధి చెందవచ్చు. గర్భాశయంలో స్థానికరణాన్ని బట్టి ఇంట్రామ్యూరల్, సబ్‌సెరోసల్, సబ్‌ముకోసల్, పెడున్క్యులేటెడ్, సర్వైకల్, బ్రాడ్ లిగమెంట్ ఫైబ్రాయిడ్లు అని ఆరు రకాలుగా వర్గీకరించబడ్డాయి.లక్షణాలు

గర్భాశయ ఫైబ్రాయిడ్ ఉన్న 80 శాతం మందిలో ఎటువంటి లక్షణాలు ఉండకపోవచ్చు. తరచుగా సాధారణ వైద్య తనిఖీలో బయటపడుతుంటాయి. కొందరిలో దీర్ఘకాలపు, తీవ్ర ఋతు స్రావం, నొప్పితో కూడిన సంభోగం (డిస్పేరూనియా), పొత్తి కడుపులో అసౌకర్యం, నొప్పి వంటివి సాధారణ లక్షణాలైతే తరచుగా మూత్రవిసర్జన, వాష్రూమ్ చేరేలోపలే మూత్రం కారిపోవడం వంటి తీవ్ర ఇబ్బందులు, మలబద్ధకం, సంతానలేమి, పునరావృత గర్భస్రావాలు, అసాధారణ పిండస్థానం, అకాల ప్రసవం వంటి సమస్యలు ఇంకొందరిలో తలెత్తవచ్చు. గర్భధారణ సమయంలో ఫైబ్రాయిడ్ మెలితిప్పబడటం (రెడ్ డీజెనెరేషన్) అనేది తీవ్రమైన సమస్యలలో ఒకటి. పైన పేర్కొన్న సబ్‌సెరోసల్, పెడన్క్యులేటెడ్ ఫైబ్రాయిడ్ మెలితిరగడం వల్ల మరిన్ని సమస్యలు తలెత్తవచ్చు. మూత్రవిసర్జన నిలుపుదల, తీవ్రమైన ఇబ్బంది, మూత్రపిండాల వైఫల్యం, యోని/ఇంట్రా-పెరిటోనియల్ అంతర్గత రక్త స్రావం, మెసెంటెరిక్ సిరలో రక్తం గడ్డ కట్టడం, పేగు గ్యాంగ్రీన్ అనగా ప్రేగులకు రక్త ప్రసరణలో అంతరాయం ఏర్పడి, ప్రేగులు చనిపోవడం వంటివి రెడ్ డీజెనెరేషన్ వల్ల జరుగవచ్చు.

**చికిత్స ఎప్పుడు అవసరం**

ఫైబ్రాయిడ్ అనగానే గర్భసంచిని తీసివేయడం చికిత్స కానే కాదు. చాలా సందర్భాలలో వీటికి చికిత్స అవసరం పడదు. పలు రకాల గర్భాశయ ఫైబ్రాయిడ్స్ కాలక్రమేణా వాటంతట అవే తగ్గిపోతాయి. కొన్ని సంతానోత్పత్తి వయసులో అభివృద్ధి చెందుతుంటాయి. మరికొన్ని అలాగే ఉండిపోతాయి. రుతువిరతి (మెనోపాజ్) తర్వాత ఈస్ట్రోజెన్ స్టిమ్యులేషన్ లేకపోవడంతో అన్ని ఫైబ్రాయిడ్స్ సాధారణంగా పెరగడం ఆగిపోతాయి. అయితే రుతుక్రమం ఆగిపోయే వయసులో గర్భాశయ ఫైబ్రాయిడ్ల పెరుగుదలను, ఊబకాయం వంటివి ప్రేరేపించవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. రుతువిరతి తర్వాత కూడా ఫైబ్రాయిడ్స్ పెరుగుతుంటే చికిత్స తప్పక చేయించుకోవల్సిందే.

**చికిత్స ఎలా ఉంటుంది?**

స్త్రీ వైద్య నిపుణులు సాధారణంగా కడుపు నొప్పి, రక్తస్రావం వంటి ఇబ్బందులకు నాన్‌స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్, యాంటీఫైబ్రినోలైటిక్స్, గోనాడోట్రోపిన్ విడుదల చేసే హార్మోన్ అగోనిస్ట్ మందులు, విటమిన్, ఐరన్ సప్లిమెంట్స్, ప్రొజెస్టెరోన్ విడుదల చేసే గర్భాశయ పరికరాల వాడకం వంటి చికిత్సా విధానాలతో గర్భాశయ ఫైబ్రాయిడ్స్ పెరుగుదలను, వాటివల్ల కలిగే సమస్యలను అరికట్టే ప్రయత్నం చేస్తారు. చాలా సందర్భాలలో సఫలీకృతులౌతారు. ఆలా కాని పక్షంలో వాటివల్ల ప్రయోజనం లేకపోయినా/ సైజు పెరుగుతున్నట్టనిపించినా శస్త్రచికిత్సను ఎంచుకుంటారు. గర్భాశయ ధమని యొక్క ఎంబోలైజేషన్, రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్, హిస్టెరోస్కోపిక్ మైయోమెక్టోమీ, ఎండోమెట్రియల్ అబ్లేషన్, మైయోలిసిస్, మైయోమెక్టమీ %-% ఓపెన్, లాపరోస్కోపిక్ లేదా రోబోటిక్, ఉదర మయోమెక్టమీ లేదా లాపరోటమీ, టోటల్ హిస్టెరెక్టమీ %-% ఓపెన్, లాపరోస్కోపిక్ లేదా రోబోటిక్ ఇలా మహిళ ఆరోగ్య స్థితి, వయసు, ఫైబ్రాయిడ్ రకం సైజు/సూచికల తీవ్రత/ సంక్లిష్టతల దృష్ట్యా ఏ శస్త్రచికిత్స చేయాలో నిర్ణయిస్తారు. ఎంబోలైజేషన్ చికిత్స వల్ల గర్భాశయ ఫైబ్రాయిడ్‌కి రక్తసరఫరా ఆగిపోతుంది. అటువంటప్పుడు తగు మోతాదులో రక్తం అందక ఫైబ్రాయిడ్ క్షీణించి, కాలక్రమేణా కుంచించుకొని, కనుమరుగైపోతుంది. ఒకవేళ చాలా పెద్ద ఫైబ్రాయిడ్ అయితే దానిలో కాల్షియం చేరి, నిక్షేపణ జరిగి గట్టిపడుతుంది. పరిమాణం కూడా తగ్గక, కాలక్రమేణా కాల్సిఫైడ్ యుటెరైన్ ఫైబ్రాయిడ్‌గా రూపాంతరం చెందుతుంది. బరువు, ఒత్తిడితో కలిగే సమస్యలు పునరావృతం కావొచ్చు! ఇది ప్రధానంగా రుతుక్రమం ఆగిపోయిన మహిళల్లో, వారెప్పుడో చేయుంచుకొన్న చికిత్సకు సంబంధించిన దీర్ఘ కాలిక పరిణామంగా దీన్ని భావించవచ్చు.


**నివారణ సాధ్యమేనా?**

క్రమశిక్షణతో కూడిన ఒత్తిడిలేని జీవనశైలి, పౌష్టికాహారం తీసుకోవడం, క్రమం తప్పని వ్యాయామం, శరీర బరువు, ఎత్తు, బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) పరిధిలో ఉండేటట్టు చూసుకుంటే సాధ్యమే అంటున్నాయి అధ్యయనాలు. తీపి పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారిలో సమస్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఒక అధ్యయనం వెల్లడించింది. బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, టర్నిప్ వంటి బీటా-కెరోటిన్, ఫోలియేట్, ఫైబర్, విటమిన్ సి, ఇ, కె, అలాగే ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా లభించే తాజా కూరగాయలు ఆహారంలో చేర్చుకుంటే గర్భాశయ ఫైబ్రాయిడ్‌ను తగ్గించవచ్చు. గర్భాశయ ఫైబ్రాయిడ్‌లను నివారించడంలో ఐరన్, మెగ్నీషియం వంటి సప్లిమెంట్స్ సహాయపడతాయి.

**నిర్ధారణ ఎలా చేస్తారు?**

లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే సాధారణ కటి పరీక్షలో ఫైబ్రాయిడ్‌లు గుర్తించబడతాయి. చికిత్స ప్రారంభించే ముందు ఫైబ్రాయిడ్ల రకాన్ని తెలుసుకోవడానికి రక్త పరీక్షలు, ఉదరం, పెల్విస్ అల్ట్రాసౌండ్, ట్రాన్స్ వెజైనల్ అల్ట్రాసోనోగ్రఫీ, కంప్యూటెడ్ టోమోగ్రఫీ, మాగెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్, హిస్టెరోస్కోపీ, హిస్టెరోసల్పింగోగ్రఫీ, సోనోహిస్టెరోగ్రామ్ వంటి పరీక్షలు నిర్వహిస్తారు.

# ప్రజారోగ్యానికి కొత్త ముప్పు



తెలంగాణ బ్యూరో: రాష్ట్రంలో నకిలీ స్కిన్ స్పెషలిస్ట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తీరు తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారింది. సోషల్ మీడియాలో రీల్స్, ఫాలోవర్స్, గ్లామర్ సలహాలతో స్కిన్ ఎక్స్‌పర్ట్స్‌గా కనిపించే చాలా మంది అసలు వైద్య అర్హతలు లేని వ్యక్తులన్నది తాజాగా వెలువడిన ఒక రాష్ట్రవ్యాప్త సర్వేలో బయటపడింది.వీరిపై నమ్మకం ఉంచిన ప్రజలు లేజర్ బర్న్స్, కెమికల్ పీల్స్ వల్ల వచ్చే గాయాలు, అన్‌స్టెరైల్ ఇంజెక్షన్ల ఇన్ఫెక్షన్లు, స్టెరాయిడ్ దుర్వినియోగం వంటి ప్రమాదాలతో శాశ్వత నష్టాలను ఎదుర్కొంటున్నారని మెడివాయిస్ సర్వేలో తేలింది. తాజా గణాంకాలు పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తున్నాయి. ప్రభుత్వ-ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఎండీ (డీవీఎల్) డెర్మటాలజిస్టుల్లో 86 శాతం మంది గత రెండేళ్లుగా నకిలీ క్లినిక్‌లు, బ్యూటీ పార్లర్లు, ఇన్‌స్టా స్కిన్ గురు అకౌంట్‌ల కారణంగా తీవ్రమైన చర్మ సమస్యలతో వచ్చిన రోగులను చికిత్స చేశామని చెప్పారు. ప్రతి వారం డీప్ లేజర్ బర్న్స్, చెరగని పిగ్మెంటేషన్, ఫిల్లర్‌ల కారణంగా రక్తనాళాలు మూసుకుపోయిన కేసులు నమోదవుతున్నాయి. సోషల్ మీడియాలో చెలరేగుతున్న నకిలీలు.. సోషల్ మీడియా ప్రకటనలు ఈ సమస్యను మరింత పెంచుతున్నాయి. 20 నుంచి 35 ఏళ్ల మధ్య ఉన్న మహిళల్లో 78% మంది ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో కనిపించే "మిరాకిల్ ట్రీట్మెంట్"ల నమ్మకంతో నకిలీ స్కిన్ సెంటర్లకు వెళ్తున్నారు. ఇందులో విద్యార్థినులు, యువతులు, ఐటీ రంగంలో పనిచేస్తున్న మహిళలే ఎక్కువ. ఏమాత్రం అర్హత లేని టెక్నీషియన్లు ఆన్‌లైన్‌లో కొన్న చిప్ లేజర్ పరికరాలతో ముఖాల మీదే ప్రమాదకర ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో పరిస్థితి ఆందోళనకరంగా మారిపోతోంది. వైద్యులు చెబుతున్న ప్రకారంగా.. ఇది సాధారణ నిర్లక్ష్యం కాదు, ప్రజల ఆరోగ్యంపై జరుగుతున్న వినాశకరమైన వైద్య ప్రయోగం. తెలిసీ తెలియని వైద్యం వల్ల గాయపడ్డ రోగుల్లో అత్యధికులు అవమానం, ఆత్మన్యూనత, డిప్రెషన్ వంటి తీవ్రమైన మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. నకిలీ స్కిన్ ఎక్స్‌పర్ట్స్ పై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలకు దిగాలని డెర్మటాలజిస్టులు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ లేజర్ సెంటర్లపై దాడులు, ప్రతి క్లినిక్‌లో ఎండీ (డీవీఎల్) అర్హతల ప్రదర్శన తప్పనిసరి చేయడం, బ్యూటీ పార్లర్లలో మెడికల్ ప్రొసీజర్‌ల నిషేధం, సోషల్ మీడియాలో వైద్య ప్రకటనలపై కఠిన పర్యవేక్షణ వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని వారు సూచిస్తున్నారు. "ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, వాట్సాప్... నకిలీ స్కిన్ డాక్టర్లకు ఇవే కేంద్రాలుగా మారుతున్నాయని... మెడికల్ కౌన్సిల్ ఇలాంటి వాటిపై ఉపేక్షించవద్దని కొండాపూర్ కు చెందిన సీనియర్ డెర్మటాలజిస్ట్ డా. వేమన్ హెచ్చరించారు. మీ చర్మం శాశ్వతం... నకిలీ డాక్టర్లు మాత్రం మీకు శాశ్వత ప్రమాదం.. అని హెచ్‌ఆర్డీఏ సీనియర్ ప్రతినిధి డా. బండారి రాజ్ కుమార్ తెలిపారు. నకిలీ డాక్టర్లు మీ జీవితాన్ని నాశనం చేస్తారని ... సరైన అర్హతలున్న వైద్యులను మాత్రమే నమ్మాలని ఆయన కోరారు.

# ముఖం డల్‌గా మారితే..



చర్మానికి కొన్ని జాగ్రత్తలను క్రమం తప్పకుండా తీసుకుంటేనే అందంగా, ఆరోగ్యంగా ఉంచుకోగలుగుతాం. కానీ, చర్మాన్ని కాపాడుకునేందుకు తగిన సమయం కూడా దొరకని పని ఒత్తిడిలో కొందరు మునిగిపోతున్నారు. అయితే వారాంతాల్లో క్రమం తప్పకుండా కొన్ని ఫేస్ ప్యాక్‌లను అప్లై చేయడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది. స్కిన్ టోన్ మెయింటెయిన్ అవుతుంది. చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవచ్చు.

**పసుపు, పెరుగు ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం ఓ గిన్నెలో ఒక టీస్పూన్ పసుపు, రెండు టేబుల్ స్పూన్లు పెరుగు కలపండి. తర్వాత దీన్ని ముఖం, మెడ భాగంలో అప్లయి చేసి 20 నిమిషాల పాటు ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ ఫేస్ ప్యాక్ ను వారానికి రెండు సార్లు ఉపయోగిస్తే చర్మంపై ఉన్న నల్లటి మచ్చలు తొలగిపోయి చర్మం కాంతివంతంగా ఉంటుంది.

తేనె, నిమ్మకాయ ఫేస్ ప్యాక్

ఈ ఫేస్ ప్యాక్ కోసం ఒక గిన్నెలో ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టీస్పూన్ నిమ్మరసం కలపండి. తర్వాత దీన్ని ముఖానికి పట్టించి 15-20 నిమిషాల పాటు ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు, చర్మం నల్లబడటం పోయి ముఖం కాంతివంతంగా ఉంటుంది.

**ఓట్ మీల్, పాలు ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం, ఒక గిన్నెలో రెండు టేబుల్ స్పూన్ల వోట్ పౌడర్ తీసుకొని, అవసరమైన మొత్తంలో పాలు వేసి పేస్ట్ చేయండి. తర్వాత దీన్ని ముఖం, మెడ వంటి ప్రాంతాల్లో అప్లయి చేసి, కాసేపు మృదువుగా మసాజ్ చేయాలి. ఇప్పుడు 15-20 నిమిషాల పాటు ఉంచుకొని తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. దీనివల్ల చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి.

**బొప్పాయి, తేనె ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం ముందుగా కాస్త పండిన బొప్పాయిని తీసుకుని మెత్తగా చేసుకోవాలి. తర్వాత అందులో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి కలపాలి. ఇప్పుడు దీన్ని ముఖం, మెడ భాగంలో అప్లయి చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ ఫేస్ ప్యాక్ చర్మంలోని మలినాలను ఎఫెక్టివ్‌గా తొలగించి, చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతుంది.

**కలబంద, దోసకాయ ఫేస్ ప్యాక్**

ఈ ఫేస్ ప్యాక్ కోసం మీరు రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్, పావు కప్పు దోసకాయను తీసుకొని మిక్సర్ జార్‌లో రుబ్బుకోవాలి. తర్వాత దీన్ని ముఖం, మెడ భాగం లో అప్లై చేసి 20-30 నిమిషాల పాటు ఉంచుకొని తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేయాలి. ఈ ఫేస్ ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మం తాజాగా, కాంతివంతంగా ఉంటుంది.



# చికెన్ తింటున్నారా. ఈ జాగ్రత్తలు పాటించండి

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు మన పెద్దలు. కానీ ఆరోగ్యం పట్ల ఎవరు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఈ మధ్యకాలంలో బయట ఫుడ్ విపరీతంగా తిని అనారోగ్యం పాలవుతున్నారు.ఇక మరికొంతమంది ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో తరచూ చికెన్ తినేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు వైద్యులు.

మటన్ ధరలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎక్కువ శాతం జనాలు చికెన్ కొనుగోలు చేస్తారన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చికెన్ వండుకునేటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే, ఎలాంటి రోగాలు రావని చెబుతున్నారు వైద్యులు. చికెన్ షాప్ నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని వండేటప్పుడు, కచ్చితంగా ఒకసారి ఉప్పుతో కడగాలని సూచిస్తున్నారు. దానివల్ల చికెన్ పైన ఉన్న క్రిములు, ముఖ్యంగా బ్యాక్టీరియా చనిపోతుందట. అప్పుడు చికెన్ ఫ్రెష్ గా ఉంటుందని చెబుతున్నారు. అలా తినడం వల్ల స్కిన్ ఎలర్జీ, జుట్టు రాలడం, చుండ్రు సమస్యకు చెక్ పెట్టవచ్చుట.అలాగే స్కిన్ తో కాకుండా స్కిన్ లెస్ చికెన్ మాత్రమే తినాలని చెబుతున్నారు వైద్యులు. ఇక చికెన్ కనీసం 74 డిగ్రీల వరకు పూర్తిగా ఉడికేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువ వేడికి బ్యాక్టీరియా చనిపోతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే చికెన్ కడగకపోతే, ఎక్కువసేపు ఉడికిస్తే సరిపోతుందని కూడా వైద్యులు సూచనలు చేస్తున్నారు. మటన్ కంటే చికెన్ తొందరగా జీర్ణం అవుతుంది. కాబట్టి చికెన్ ఎలాంటి వయసు ఉన్న వారైనా చికెన్ తినవచ్చని స్పష్టం చేస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి
# పంబ ఆరట్ అంబరాన్నంటేనా సంబరం

- గరుడపక్షి రూపంలో అయ్యప్ప స్వామి దర్శనం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా పంబా ఆరాట్టు, జలక్రీడలు, మహా అన్నదానం.
- వేలాదిమంది హాజరైన మాలాదారులు, భక్తులు.
- అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగిన పల్లె పట్నం.
- కేరళ సాంప్రదాయ పద్ధతిలో, అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంబ ఆరాట్ మహోత్సవం.
- మంగళ నీరాజనాలతో అయ్యప్పస్వామికి భక్తుల స్వాగతాలు.
- పంబా ఆరాట్ వేడుకల స్పెషల్ గా శబరిమలై మేల్ శాంతి శంకరన్ నంబూద్రితో పూజలు.





**నర్సంపేట డిసెంబర్ 9. (వుదయం ప్రతినిధి):**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్రా అయ్యప్ప స్వామి దేవాలయంలోని మణికంఠుడు శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పకు చేసిన పంభాఆరట్, జలక్రీడ వేడుకలు అంబరాన్నంటాయి. కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో నిర్వహించే విధంగా అయ్యప్పస్వామికి జలక్రీడలను నిర్వహించినారు. అనంతరం అష్టాభిషేకాలు కన్నుల పండుగగా జరిగాయి. అష్టాభిషేకాలైనా నీరు, తేనె, నెయ్యి, పంచదార, పంచామృతం, జీడిపప్పు , బాదం, పిస్తా, పాలు, పెరుగు విభూది, కుంకుమ, పసుపు చందనంలతోపాటు 24 రకాల అభిషేకాలను వేద పండితులు తాంత్రికవేత్త, శబరిమలై దేవాలయ మేల్ శాంతి శ్రీమాన్ బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి, నర్సంపేట దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా ల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామిదేవాలయంలో సిల్వర్ జూబ్లీ 25 వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా మంగళవారం మాధన్నపేట సరస్సులో నిర్వహించిన పంభా ఆరాట్ మహోత్సవాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు దాతలుగా అంగరంగ వైభవంగా జరిపించారు. శ్రీధర్మ శాస్తా అయ్యప్ప సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా అధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా ల అధ్యక్షతన కమిటీ సభ్యుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి కుమారుడు నిధర్శన్ రెడ్డి, కూతురు,ఆ పార్టీ నాయకులతో కలిసి దేవాలయంలో అర్చకులు దేవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. గర్భ గుడిలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహాన్ని పంబ ఆరాట్ దాత బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులు పల్లకిలో మోస్తూ అలంకరించిన స్వామివారి ప్రత్యేక రథంలో ప్రతిష్టించారు. పెద్ది దంపతులు అయ్యప్పస్వామి రథాన్ని ఊరేగింపుగా నడుపుతు ప్రారంభించారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు నుత్యాలు కోలాటాలు, చప్పుళ్ళతో ఆటపాటలతో ఎంతగానో ఆనందింపజేశాయి. కేరళ సాంప్రదాయ డప్పు వాయిద్యాలు, మహిషి రాక్షసితో పాటు వివిధ వేషధారణతో చేసిన నృత్యాలు, సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మాదన్నపేట చెరువులో నిర్వహించిన పంబాఆరాట్ ఉత్సవం వేడుక కన్నుల పండుగగా కొనసాగింది. దేవాలయం నుండి పట్టణ పురవీదుల నుండి మాదన్నపేట చెరువు వరకు సాగిన ఊరేగింపులో ప్రజలు, మహిళలు మంగళహారతులతో నీరాజనాలతో స్వామివారికి స్వాగతం పలికారు. ఊరేగింపు జరుగుతున్న తరుణంలో గరుడపక్షి అయ్యప్ప స్వామి రూపంలో దర్శనం ఇవ్వడంతో భక్తులు అయ్యప్ప నామస్మరణతో తిలకించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 10 వేల మంది భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షా సన్మార్గంలో నడిపిస్తోందని, దీక్ష నియమ నియమాలు ఉన్నతమైనవని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్దే ముఖ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభవృద్ధి చెందేలా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసామని పాకాల, రంగాయాచెరువు ప్రాజెక్టులతో నర్సంపేట ప్రాంతం అభవృద్ధి చెందుతున్నదని, ఈ ప్రాజెక్టు ద్వారా తీసుకచ్చిన గోదావరి జలాలతో అయ్యప్ప స్వామి జల క్రీడలు పంబ ఆరాట్ జరగడం ఆనందదాయకమని తెలిపారు. ఈ నేపథ్యంలో మాదన్నపేట చెరువు ఆధ్యాత్మిక ప్రాంతంగా మారిందని చెరువుకట్టపైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు జరుగుతున్నాయని పెద్ది తెలిపారు. తెలంగాణ రాష్ట్రం, నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామికి పంబాఆరట్టు వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా 23 వ సారి పంబా ఆరాట్టు దాత, మహా అన్నదాన దాతగా అవకాశం ఇచ్చిన ఆలే కమిటీ భక్తులకు అభినందనలు తెలిపారు. గతంలో మొదటిసారి పంబఆటాట్ మహోత్సవంలో పాల్గొన్న క్రమంలో అయ్యప్పస్వామికి గోదావరి జలాలతో. అభిషేకాలు నిర్వహిస్తానని మాట ఇచ్చిన ప్రకారంగానే గత నాలుగు సంవత్సరాలుగా గోదారి జలాలతో అయ్యప్ప స్వామికి జల క్రీడల కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని పెద్ది వివరించారు. 25వ పంబఆరాట్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాన్ని నా చేతులమీదుగా జరుగడం అదృష్టంగా భావిస్తున్నానని, నా జీవితం ఉన్నంతవరకు అయ్యప్ప స్వామి పంబ అరాట్టు మహోత్సవాన్ని నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నర్సంపేట అయ్యప్ప దేవాలయ పంభారాట్ మహోత్సవం తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా మారిందని ఈ సందర్భంగా తెలియజేశారు. శబరిమలై అయ్యప్ప దేవాలయం మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి నిర్వహించిన తాంత్రిక పూజలు దేవాలయ సిల్వర్ జూబ్లీ మహోత్సవ పంబాఆరాట్ట్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి రవీందర్ రెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, నాయకులు నాగిశెట్టి పద్మ ప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, మండల శ్రీనివాస్, సుంకరి సంతోష్ రెడ్డి, సీఐలు సాయి రమణ, శ్రీనివాస్ ఎస్సైలు అరుణ్ రాజు, రవి కుమార్, రఘుపతి, రణధీర్, ఆలయ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇరుకు కోటేశ్వరరావు, పబ్బా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, చకిలం కృష్ణమూర్తి, తక్కలపల్లి యుగంధర్ రావు, బండారు పల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు బొద్దుల దివాకర్, వజినపెల్లి శ్రీనివాస్, సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్, బాల్నే సర్వేశం,చింతల నిరంజన్, బాబురావు, భూపతి లక్ష్మీనారాయణలు, ఆకుల ప్రభాకర్,దొడ్డ వేణు, మల్యాల రాజు, ప్రవీణ్, పోలీస్ శాఖ అధికారులలతో పాటు ప్రజా ప్రతినిధులు, భక్తులు తదతరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

- ఆశీర్వదించండిఅభివృద్ధి చేసి చూపెడుతా .

**భూపాలపల్లి, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని పర్ల పెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న అభ్యర్థి మంద రవీందర్ గౌడ్ బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పర్లపల్లి గ్రామ ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ. నేను పేదవాడినని పేదల పక్షాన పోరాడిన వ్యక్తినని అన్ని కులస్తులను సమానంగా గౌరవించే వ్యక్తినని అందరూ కులస్తులు నాకు ఒక అవకాశం కల్పించాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంగా ముందుకు వెళ్తానని గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి మండల రవీందర్ గౌడ్ గ్రామ ప్రజలకు తెలిపారు. మండలంలోని పర్లపల్లి గ్రామ సర్పంచి పదవి రిజర్వేషన్లో భాగంగా బిసి జనరల్ గా కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ఆశీర్వాదంతో గ్రామ ప్రజల మనోభావాలకు అనుగుణంగా గ్రామ ప్రజల విశ్వాసంతో గ్రామస్తుల నమ్మకంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడానికి గ్రామస్తుల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచిగా పోటీ చేస్తున్నట్లు అభ్యర్థి మంద రవీందర్ గౌడ్ తెలుపుతూ ఈ నెల 11న మన గ్రామంలో నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళే విధంగా గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని గ్రామ ప్రజలందరిని కోరుతున్నట్లు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి మంద రవీందర్ గౌడ్ తెలిపారు. ఎలాంటి పదవి లేకపోయినా గ్రామ ప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందించానని మరియు ఎన్నో ఆపత్ కార్యాల నుండి ఆదుకున్నానని అన్నారు. పదవిలో ఉన్న అభ్యర్థులు చేయలేకపోయిన పనిని అలాంటిది నేను ఏ పదవి ఆశించకుండా గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేశారని తెలియజేశారు. నేను అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే ద్వారా ఎన్నో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు.




# ఎన్నికల అధికారులకు ర్యాండమైజేషన్



**మహబూబ్ నగర్ డిసెంబర్9, (వుదయం ప్రతినిధి)ప**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారిణి కాత్యాయని దేవి సమక్షంలో, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో నిర్వహించారు.గండీడ్, మహమ్మదాబాద్,రాజాపూర్,నవాబ్ పేట,మహబూబ్ నగర్ మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ మండలాలలోని పోలింగ్ కేంద్రాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ జి.పి. లలో పోలింగ్ కేంద్రాలకు విధులు నిర్వహించే విధంగా రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్ తదితరులు హాజరయ్యారు.

# జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**కుత్బుల్లాపూర్ వుదయం, (ప్రతినిధి డిసెంబర్ 09):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్మల్కాజ్ గిరి జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం సూరారంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పాల్గొన్న 124 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికున్న జిల్లా కమిటీని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్, మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు, కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాల్ రాజ్ పటేల్, కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు. రెండేళ్ల కాలానికి గానూ ఎన్నికైన ఈ కమిటీకి రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9, (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,సీనియర్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహానీయ నాయకత్వం సోనియా గాంధీ దేనని అన్నారు. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని తెలిపారు. నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి, తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మ రెడ్డి, ఎన్.ఎమ్.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రకాష్, 132 అధ్యక్షులు బేకు శ్రీనివాస్, రంగయ్య, సయెద్ రఫాత్,హరియా నాయక్, మధుసూదన్ రెడ్డి, వీరబాబు, అజమ్, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగమ్, అచ్చమ్మ, లలిత, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు పోలీసులకు సహకరించాలి



- పలిమెల ఎస్సై జె. రమేష్

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి):**

పలిమెల మండలం లోరెండవ విడత జరుగు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతియుత ఎన్నికల కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని పలిమెల ఎస్సై జె. రమేష్సూచించారు.మంగళవారం పలిమెల గ్రామపంచాయతీ ఆవరణలో పలిమెల ఎం.పీ.డీ. వో పవన్ అధ్యక్షతన జరిగిన వార్డ్ మరియు సర్పంచ్ పదవులకు పోటీపడే అభ్యర్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయం లో సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేయవద్దని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి గొడవలకి పెట్టుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు పోలీసులకు, అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డ్ మెంబర్ అభ్యర్థులు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



**మహబూబ్ నగర్, డిసెంబర్9 (వుదయం ప్రతినిధి):**

మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి) ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధక అధికారి మధుసూదన్ గౌడ్,ఆర్&బి డిప్యూటీ ఈఈ సంధ్య,జిల్లా అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జిక్కుల నాగమణి



- గెలిపించండి అభివృద్ధి చేస్తాను

**వేంసూరు డిసెంబర్ 9 , (వుదయం ప్రతినిధి) ప**

వేంసూర్ మండల పరిధిలోని కల్లూరుగూడెంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జిక్కుల నాగమణి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన క్రికెట్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి అభ్యర్థిస్తున్నారు. అదేవిధంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ సహకారంతో కల్లూరుగూడెం గ్రామంను అభివృద్ధి చేస్తారని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# అంతర్గత పోరుతో గెలుపు సాధ్యమేనా.?

- తామంటే తాము కాంగ్రెస్ అంటూ ప్రచారం.?

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 09(వుదయం జిల్లా ప్రతినిధి):**

పంచాయతీ ఎన్నికలు మహాదేవపూర్ గ్రామంలో అధికార పార్టీకి తలనొప్పిగా మారాయి తామంటే తాము కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మంటూ ప్రచారం చేసుకుంటున్నా నేపథ్యంలో నామినేషన్ నుంచి విత్ డ్రా వరకు చోటు చేసుకుంటున్నా పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ నుండి మొదలైన ఎన్నికల హడావుడి విడ్రా తేదీ వరకు కాంగ్రెస్ పార్టీకి సమస్యగా మారింది. ముందుగా అధికార పార్టీ నుండి మాజీ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, హసీనాబాను అక్బర్ ఖాన్, చల్ల రమణ తిరుపతిరెడ్డి తోపాటు మాజీ ఎంపీపీ రాణి బాయి రామారావు సర్పంచ్ నామినేషన్ దాఖలు చేయగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చల్ల రమణ తిరుపతిరెడ్డి పోటీ నుండి తప్పుకోగా మరో అభ్యర్థి రాణి బాయి రామారావు పోటీపై ఆసక్తి చూపకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే ఇదిలా ఉంటే మిగిలిన ఇద్దరూ హసీనా భాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాస్ లలో ఎవరికి వారే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మంటూ ప్రచారం నిర్వహించుకుంటున్న క్రమంలో సోమవారం అధిష్టానం ఆదేశాలతో గుడాల అరుణ శ్రీనివాస్ కు మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు చర్చలు సాగాయి.ఈ నేపథ్యంలో మంగళవారం ఇద్దరు అభ్యర్థులు ఎవరు కూడా విడ్రా చేసుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎవరో అంటూ ఓటర్లలో క్లారిటీ రాకపోవడం ఓటర్లను గందరగోళానికి గురి చేస్తుంది.అధికారపార్టీ అభ్యర్థిని ఎంపిక చేయకపోవడం పట్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల్లో అసహనం వ్యక్తమవుతోంది. మరోవైపు మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు సంబంధించి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు దృష్టిలో ఉందా లేదా అనే చర్చలు కార్యకర్తల్లో జరుగుతున్నాయి కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు పార్టీ అభ్యర్థిగా మరొకరు రెబల్ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించి ఎన్నికల్లో పోటీ చేస్తే ఇతర పార్టీకి చెందిన అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచే అవకాశాలు ఉన్నాయని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి ఇదంతా గమనిస్తుంటే మచ్చలేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబుకు మచ్చ తెచ్చే విధంగా పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి.?

# ఎన్నికల సామాగ్రి గది నీ పరిశీలించించిన అడిషనల్

- కలెక్టర్ సంధ్యారాణి

**రాయపర్తి,డిసెంబర్9 (వుదయం ప్రతినిధి):**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మంగళవారం అకస్మికంగా సందర్శించి ఎన్నికల సామాగ్రి కలిగిన గదులను పరిశీలించారు.స్థానిక సంస్థల ఎన్నికలకు మొదటి విడతలో ఈనెల 11న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కోసం ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె కౌంటింగ్ రూమును, పోలింగ్ స్టేషనులను సందర్శించి సలహా సూచనలను అందించారు. గదుల పక్కనగల ఎక్స్ట్రా మెటీరియల్ తొలగించాలనిఆదేశించారు.పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా ఎన్నికలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఎంపీఓ కుసన ప్రకాష్, ఆర్ ఐ చంద్ర మోహన్, ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ,రిటర్నింగ్ ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా ధనసరి సురేష్ ఏకగ్రీవం

- 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం

**ఖానాపురం, డిసెంబర్ 9 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని దబిరిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధనసరి సురేష్ఏకగ్రీవంగా అన్ని పార్టీల సమక్షంలో గ్రామస్తుల సమక్షంలో గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిగా అందరి సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రవి తెలిపారు. అనంతరం నాలుగు కాంగ్రెస్ పార్టీకి, నాలుగు బీఆర్ఎస్ పార్టీకి వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఆల్ పార్టీల గ్రామస్తుల సమక్షంలో వార్డు సభ్యులను ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గం సర్పంచ్ అభ్యర్థిగా ధనసరి సురేష్ కాంగ్రెస్, వార్డు సభ్యులు మొదటి వార్డు సభ్యురాలు యాలం రజిత బీఆర్ఎస్, రెండవ వార్డు సభ్యుడు అన్నమనేని రవీందర్ రావు బీ ఆ ర్ ఎ స్ , మూడవ వార్డు సభ్యుడు పేరబోయిన కుమారస్వామి కాంగ్రెస్, నాలుగో వార్డు సభ్యురాలు ఈసం సారమ్మ కాంగ్రెస్, ఐదో వార్డు సభ్యురాలు తుటి పుల్లయ్య కాంగ్రెస్, ఆరో వార్డు సభ్యుడు బానోత్ నర్సులాల్ బీఆర్ఎస్, ఏడవ వార్డు సభ్యురాలు దామెర సబితా కాంగ్రెస్, ఎనిమిదో వార్డు సభ్యురాలు వంగ మౌనిక బీఆర్ఎస్ సర్పంచిని వార్డు సభ్యులను ఆల్ పార్టీస్ గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదే స్పూర్తి మండల వ్యాప్తంగా కొనసాగితే వృథా ఖర్చులు తప్పేవని ఆయా గ్రామాలను ఆయా సర్పంచ్లు పాలకవర్గం కలిసి అభివృద్ధి చేసే వారిని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**వెల్దండ డిసెంబర్ 9, (వు దయం ప్రతినిధి) ;**



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వెల్దండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మద్దతుగా నిర్వహించిన ప్రచార భాగంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ మూడేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు కల్లబొల్లి మాటలను నమ్మొద్దని పనిచేసే నాయకులను ఎన్నుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శీను, పురుషోత్తం, పుల్లయ్య. తో పాటు నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ ఎస్ ఈ ని సన్మానించిన బికేఎస్



**నారాయణపేట డిసెంబర్9, (వుదయం ప్రతినిధి):**

నారాయణపేట విద్యుత్ శాఖ జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ గా బదిలీపై నారాయణపేట ప్రమోషన్ లో వచ్చిన సందర్భంగా భారతీయ కిసాన్ సాంగ్ నారాయణపేట జిల్లా తరపున పూల బొక్కతో శాలువాతో సన్మానించిన భారతీయ కిసాన్ సాంగ్ నాయకులు. సన్మానించిన వారిలో బికేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు శాసమోల బాలప్ప, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, సహ కార్యదర్శి ప్రభు మిస్కిన్,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప స్వామి,ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ, బాపనపల్లి రాము, జాజాపురం లక్ష్మీకాంత్ ఉన్నారు. డి ఈ నరసింహారావు, డిఇటి జితేందర్ నాథ్, ఏడి ప్రదీప్ కుమార్,ఏఈ విజయభాస్కర్, వెంకటేష్ విద్యుత్ అధికారులు ఉన్నారు. నారాయణ పేటకు ఎస్సీ గా వచ్చిన సందర్భంగా గౌరవార్థం రైతుల సమస్యలపై మీకు అప్పుడప్పుడు పరిష్కరించి న్యాయం చేస్తా అని హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనని కలవవచ్చు విద్యుత్ సమస్యలు మా సంస్థల ద్వారా అందరికీ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు రైతు సంఘాల నాయకులు తెలిపారు.

# వ్యక్తిని హత్య చేసిన నలుగురు అరెస్ట్



**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 09(వుదయం ప్రతినిధి):**

మంత్రాల నెపంతో వ్యక్తిని హత్య చేసిన నలుగురిని అరెస్టు చేసినట్లు మహాదేవపూర్ సిఐ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు పలిమెల రక్షకభటుల నిలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ తల్లికి మంత్రాలు చేయడంతో ఆమె తరచూ అనారోగ్యపాలు కావడానికి కరణమౌతున్నాడని పంకెన గ్రామానికి చెందిన సోదరి బక్కయ్య (45)అనే వ్యకిని అదే గ్రామానికి చెందిన చిలుముల రాజయ్య (34) చిలుముల సంతోష్ (31)లు తమ బంధువులైన పాగే శ్రీనివాస్ (38) మరియు పాగే రామయ్య (40) అందరూ కలిసి తేదీ 25.11.2025 రాత్రి నడుచుకుంటూ తన ఇంటి వైపు వెళ్తున్న సోదరి బక్కయ్య పై నలుగురు వ్యక్తులు విచాక్షణరహితంగా దాడిచేయడం తో చికిత్స పొందుతూ తేదీ 07.12.2025 ఉదయం వరంగల్ ఆసుపత్రి లో బక్కయ్య మృతి చెందాడని కేసునమోదు చేసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారని దర్యాప్తులో భాగంగా నిందితులందరినీ అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా హత్య చేసినట్లు అంగీకరించారని సీఐ వెల్లడించారు. నిందితులను భూపాలపల్లి కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండ్ చేస్తూ కరీంనగర్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

# తాండ్ర గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

- సర్పంచ్ అభ్యర్థి కాయితి ఆశాదీప్ రెడ్డి

**కల్వకుర్తి డిసెంబర్ 9, (వు దయం ప్రతినిధి) ;**



తాండ్ర గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాయితీ ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం గ్రామస్తులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ళతో ఊరంతా ఆశాదీప్ వెంట నడిచింది ప్రజల ఆశలను నెరవేర్చడానికి, తాండ్ర ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని ప్రచారంలో బాగంగా మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటరినీ హృదయపూర్వకంగా అభ్యర్థించారు. ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై తమ విలువైన ఓటును వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారుప్రస్తుత ప్రతిపక్ష పార్టీల పెద్దలు వారి స్వంత లాభాలకు ఒకటై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని, నిజాలు తెలుసుకునీ విద్యావంతులు, పెద్దలు దీనిని గమనించాలని విజ్ఞప్తి చేశారు,గ్రామంలో తాగునీరు, రహదారులు, పారుదల, శానిటేషన్, పేదల సంక్షేమం వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని వెంటనే పరిష్కరించే బాధ్యత తనదేనని ఆశాదీప్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, వృద్ధులు-వివాహితులకు అవసరమైన ప్రభుత్వ పథకాల సకాల ప్రయోజనాలను అందించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# హైకోర్టు మెట్లెక్కిన యంగ్ టైగర్



టాలీవుడ్ అగ్ర నటుడు జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిత్వ హక్కుల ఉల్లంఘనపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా సోషల్ మీడియా, ఈ–కామర్స్ వేదికల్లో వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, 2021 ఐటీ నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్లాట్‌ఫామ్స్‌ను ఆదేశించింది. అన్నింటిపై మూడు రోజుల్లోగా స్పందించాలని కోర్టు సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేసింది.టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం ఇప్పుడు సినీ వర్గాల్లో పెద్ద చర్చకు కారణమైంది. సోషల్ మీడియా, ఈ–కామర్స్ వేదికల ద్వారా తన పేరు, ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుతూ వ్యక్తిత్వ హక్కులను ఉల్లంఘిస్తున్నారని ఎన్టీఆర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పేరు, ప్రతిష్ట, ఇమేజ్‌ను దుర్వినియోగం చేయడం వల్ల తనకు నష్టం కలుగుతోందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.ఇదే తరహాలో గతంలో పలువురు సినీ ప్రముఖులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నుంచి అజయ్ దేవగన్, అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ బచ్చన్ వంటి నటులు తమ వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించారు.

అలాగే దక్షిణాది సినీ పరిశ్రమ నుంచి మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున కూడా ఇలాంటి కేసుల్లో కోర్టు ఆదేశాలు పొందారు. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా అదే బాటలో నడవడం టాలీవుడ్‌లో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'డ్రాగన్'లో నటిస్తున్నారు. ఇందులో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది

# సూపర్‌హిట్ సినిమాకు సీక్వెల్

కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా వచ్చిన చిత్రం 'నరసింహ' . రమ్యకృష్ణ, సౌందర్య పాత్రలు హైలైట్‌గా నిలిచిన ఈ చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ రానుంది. ఈ విషయాన్ని రజనీకాంత్ అధికారికంగా ప్రకటించారు. టైటిల్ కూడా వెల్లడించడంతో అభిమానులు సంబరపడుతున్నారు.

డిసెంబర్ 12న ఈ సూపర్‌స్టార్ 75 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఈసందర్భంగా ఆయన సూపర్ హిట్ చిత్రం 'నరసింహ'ను రీరిలీజ్ చేయనున్నారు. ఈ రీరిలీజ్ ప్రచారంలో భాగంగా రజనీ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులో సీక్వెల్‌ను ప్రకటించారు. ''ఆడవాళ్లందరూ గేట్లు బద్దలు కొట్టి థియేటర్లలోకి వచ్చిన సినిమా 'నరసింహ'. అలాంటి ఈ చిత్రానికి సీక్వెల్ తీయనున్నాం. ఎన్నో సినిమాలు రెండు భాగాలుగా వస్తున్నాయి. అలాంటప్పుడు ఇంత సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ ఎందుకు తీయకూడదు అనిపించింది. 2.0 (రోబో సీక్వెల్), జైలర్ 2 చేసేటప్పుడు ఈ ఆలోచన వచ్చింది. నరసింహ రెండో భాగాన్ని 'నీలాంబరి' అనే టైటిల్‌తో మీకు అందిస్తాం. ప్రస్తుతం దీని స్టోరీపై చర్చలు నడుస్తున్నాయి'' అని రజనీకాంత్ చెప్పారు.నీలాంబరి పాత్ర కోసం ఐశ్వర్యారాయ్..ఈ సినిమాలో నీలాంబరి పాత్ర కోసం మొదట ఐశ్వర్యారాయ్‌ను సంప్రదించినట్లు రజనీకాంత్ తెలిపారు. ''ఈ నరసింహ కథను నేను రాశాను. నా స్నేహితుల పేర్లతో నిర్మించాను. ఇందులో ఎంతో పవర్‌ఫుల్ పాత్ర నీలాంబరి కోసం ఐశ్వర్యారాయ్‌ను సంప్రదించాం. కానీ, ఆమె ఆసక్తి లేదని తెలిపారు. ఆ తర్వాత శ్రీదేవి, మాధురీదీక్షిత్ పేర్లను కూడా పరిశీలించాం. అలా చాలామంది పేర్లు చర్చించుకున్న తర్వాత దర్శకుడు రమ్యకృష్ణ అయితే న్యాయం చేయగలరని చెప్పారు. దీంతో రమ్యను ఎంపిక చేశాం'' అని రజనీ తెలిపారు.



1999లో విడుదలైన 'నరసింహ' రజనీ కెరీర్‌లోనే బ్లాక్‌బస్టర్ హిట్‌లలో ఒకటిగా నిలిచింది. రజనీకాంత్ టైటిల్ పాత్ర పోషించగా ఆయన భార్య వసుంధర పాత్రలో సౌందర్య నటించారు. రమ్యకృష్ణ నటించిన నీలాంబరి పాత్ర చిత్రానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికి 26 ఏళ్లు అవుతున్నా ఈ పాత్ర నేటికీ సోషల్ మీడియా రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం రజనీకాంత్, రమ్యకృష్ణ 'జైలర్ 2'లో నటిస్తోన్న విషయం తెలిసిందే.

# ప్రభాస్ సేఫ్ అని క్లారిటీ

ప్రస్తుతం ప్రభాస్ జపాన్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా జపాన్ ఉత్తర తీరంలో భారీ భూకంపం సంభవించడంతో ఆయన అభిమానులు ఆందోళన చెందుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. వారికి దర్శకుడు మారుతి రిప్లై ఇచ్చారు. ప్రభాస్ క్షేమంగా ఉన్నారని తెలిపారు.

'జపాన్‌లో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మా హీరో ఎక్కడ ఉన్నాడు. ఈరోజు సాయంత్రం రిటర్న్ అవుతాడా?' అని ఓ అభిమాని మారుతిని అడుగుతూ పోస్ట్ పెట్టాడు. దీనికి ఆయన స్పందిస్తూ.. 'ప్రభాస్‌తో ఇప్పుడే మాట్లాడాను. భూకంపం వచ్చిన ప్రాంతంలో ఆయన లేరు. ఆయన క్షేమంగా ఉన్నారు. ఆందోళన చెందకండి' అని రిప్లై మారుతి పెట్టారు. దీంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. 'బాహుబలి: ది ఎపిక్' డిసెంబర్ 12న జపాన్‌లో విడుదల కానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా ప్రభాస్ అక్కడికి వెళ్లారు. అక్కడి అభిమానులతో కలిసి సందడి చేస్తున్నారు.జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ



ఇక మరోవైపు మారుతి–ప్రభాస్ కాంబోలో రానున్న 'ది రాజాసాబ్' ప్రచార పనులను షురూ చేసింది. ఈ మూవీ జనవరి 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దీనిలోని రెండో పాటను త్వరలోనే రిలీజ్ చేయనున్నట్లు సమాచారం

# ఊహించడానికే భయం వేసే చీకటి ప్రపంచం

'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' విజయాల తర్వాత నిర్మాతలు బన్నీవాస్, వంశీ నందిపాటి నుంచి వస్తున్న కొత్త చిత్రం 'ఈషా'. త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ సినిమాని శ్రీనివాస్ మన్నె తెరకెక్కించారు. కేఎల్ దామోదర్ ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.

''మీకు తెలియని.. మీరు ఊహించడానికే భయం వేసే చీకటి ప్రపంచం ఇంకొకటి ఉంది'' అంటూ పృథ్వీ చెప్పే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఇది అతీంద్రియ శక్తులకు, సైన్స్‌కు మధ్య జరిగే సంఘర్షణతో ముడిపడిన కథ. ఆత్మలు లేవని బలంగా నమ్మే నలుగురు స్నేహితులు ఓ చీకటి ప్రపంచంలోకి అడుగు పెడితే.. అక్కడ వాళ్లకి ఎదురైన భయానక అనుభవాలేంటి? అన్నది ట్రైలర్‌లో ఉత్కంఠభరితంగా చూపించారు. ఈ ప్రచార చిత్రాన్ని బట్టి.. సినిమాలో ఉలిక్కిపాటుకు గురిచేసే హారర్ అంశాలు, ట్విస్ట్‌లు చాలానే ఉన్నట్లు అర్థమవుతోంది. ''కళ్లు మూసుకున్నంత మాత్రానా గతం మారిపోదు'' అంటూ ఆఖర్లో వినిపించిన డైలాగ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాకి సంగీతం: ఆర్ఆర్ ధృవన్, ఛాయాగ్రహణం: సంతోశ్ సనమోని.

# మరో ప్రేమకథలో జాన్వీ?

'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారి కి తులసి కుమారి' లాంటి చిత్రాలతో ఇటీవలే తెరపై సందడి చేసింది బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె ఖాతాలోకి ఇప్పుడు మరో ప్రాజెక్టు చేరినట్లు తెలుస్తోంది. 'కిల్'తో మంచి విజయాన్ని అందుకొని ఈ ఏడాది 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో అలరించిన లక్ష్య హీరోగా 'లగ్ జా గాలే' అనే సినిమా రాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. రాజ్ మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీని ఎంపిక చేసిందట చిత్రబృందం. దీంతోపాటు ఈ చిత్ర షూటింగ్ కూడా ఇప్పటికే మొదలైనట్లు సమాచారం. ప్రేమ, ప్రతీకారం లాంటి అంశాలతో యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో టైగర్ ష్రాఫ్ ప్రతినా య క ఛాయలున్న పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం.





త్వరలో ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## సినిమా

## త్వరలోనే అధికారిక ప్రకటన

# మరో భారీ ప్రాజెక్ట్‌లో దీపికా పదుకొణె..



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, అట్లీ సినిమాతో అలరించేందుకు సిద్ధమైన ఆమె ఇప్పుడు మైథలాజికల్ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అమర్ కౌశిక్ తెరకెక్కించిన 'స్త్రీ 2' భారీ విజయం తర్వాత విక్కీ కౌశల్ హీరోగా 'మహావతార్' చిత్రం తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్‌లోకి చిత్రబృందం దీపికను తీసుకోనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది.

పరశురాముడి జీవితం ఆధారంగా తెరకెక్కనున్న ఈ సినిమాలో దీపిక పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని.. ఆమె కచ్చితంగా ఆ పాత్రకు వందశాతం న్యాయం చేస్తుందని మూవీ యూనిట్ భావించిందట. ఈమేరకు ఆమెతో చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఆరు నెలల నుంచి దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అని అన్నారు.సూపర్‌హిట్ సినిమాకు సీక్వెల్.. టైటిల్ కూడా చెప్పిన రజనీకాంత్

''నేను అరుణాచల్ ప్రదేశ్‌లోని స్కూల్‌లో ఉన్నప్పుడు పరశురామ్‌కుండ్ మాకు దగ్గరలోనే ఉండేది. నేను మా అమ్మని తరచూ పరశురాముడు ఎవరని అడిగేవాణ్ణి. ఆయన చాలా కోపంగా ఉంటాడని మాత్రమే నాకు చెప్పేవారు. అందుకే ఆ పాత్ర నన్ను బాగా ఆకర్షించింది. దీనిపై నేను ఎప్పుడైనా సినిమా తీయగలనా? అని ఆలోచిస్తూనే ఉన్నాను. ఇప్పుడు నేను వీఎఫ్ఎక్స్‌ని ఉపయోగించడంలో మంచి పట్టు సాధించాను. అది నాకు ఈ సినిమా ప్రారంభించడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది'' అని దర్శకుడు తెలిపారు.


# అన్యాయంగా నాపై నిందలు

చిన్న వయసులోనే ఎన్నెన్నో నిందలు అనుభవించాల్సి వచ్చిందని... తాను నటించిన సినిమాలు విజయవంతం కానప్పుడు సామాజిక మాధ్యమాల్లో అన్యాయంగా తనని లక్ష్యం చేసుకుని విమర్శించడం ఎంతో బాధించిందని కన్నీటి పర్యంతమైంది కృతిశెట్టి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన కథానాయిక ఆమె. తొలి చిత్రమే ఘన విజయం సాధించడంతో వరుస అవకాశాల్ని సొంతం చేసుకొంది. అయితే చెప్పుకోదగ్గ విజయాల్ని మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ నెల 12న కార్తితో కలిసి 'అన్నగారు వస్తారు' చిత్రంతో సందడి చేయనుంది. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన ప్రయాణం గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది కృతిశెట్టి. ''నటన అపారమైన భావోద్వేగ శక్తిని డిమాండ్ చేస్తుంది. అలాంటి సమయాల్లో ఎలాంటి కారణం లేకుండా ద్వేషాన్ని స్వీకరించాల్సి రావడం భరించలేని విషయం. మన నియంత్రణకు మించిన విషయాలపై కూడా విమర్శల్ని ఎదుర్కోవాలంటే బాధ కలుగుతుంద''ని తనపై వచ్చిన ట్రోల్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేసింది. ఆరంభంలో ఒక దశలో నట ప్రయాణం ఆపేద్దామని కూడా అనుకున్నానని చెప్పుకొచ్చింది కృతి. ''తొలి రోజుల్లో నాకూ, నా తల్లిదండ్రులకీ సినిమా గురించి పెద్దగా అవగాహన లేదు. నటిగా ఒక సినిమా విషయంలో నాకంటూ కొన్ని అంచనాలు ఉంటాయి. దాంతో తీవ్రంగా ఒత్తిడికి గురయ్యేదాన్ని. దాంతో జుట్టు కూడా రాలిపోయేది. చర్మ సంబంధిత సమస్యలూ చుట్టు ముట్టాయి. కష్టంగా ఉంటే సినిమాల్లో చేయొద్దని అమ్మానాన్నలూ చెప్పారు. నేనూ ఆ దిశగా ఆలోచించా. కానీ 'ఉప్పెన'తో దక్కిన ప్రేక్షకుల ఆదరణ నాకు ఉత్సాహాన్నిచ్చింద''ని చెప్పుకొచ్చింది కృతిశెట్టి. తన సినీ ప్రయాణంలో ఇంకా ఉత్తమ దశ రాలేదన్న ఆమె, భిన్న భాషల్లో కెరీర్‌ని మలుచుకోవడంపై దృష్టిపెట్టింది.



# రెండవ పాట వచ్చేస్తోంది

మాస్ మహారాజా రవితేజ.. కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు . ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ ,డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించిన మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. సెకండ్ సింగిల్ 'అద్దం ముందు' డిసెంబర్ 10న రిలీజ్ కానుంది. రవితేజ, డింపుల్ హయతిపై చిత్రీకరించిన ఈ సాంగ్ అదిరిపోయే మెలోడీ డ్యూయెట్. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రోమోలో రవితేజ, డింపుల్ హయతి కెమిస్ట్రీ చూడముచ్చటగా వుంది. ఫుల్ సాంగ్‌పై అంచనాలు పెంచింది. ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# సరికొత్త డార్క్ కామెడీ థ్రిల్లర్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 'గుర్రం పాపిరెడ్డి' సినిమా నుంచి 'పైసా దుమ్ దుమ్' సాంగ్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ "డార్క్ కామెడీ జానర్ లోనే కొత్తగా ప్రయత్నించాం. ఫుల్ ఫన్ ఉండే మా మూవీ ప్రేక్షకులకు పూర్తి వినోదాన్ని అందిస్తుంది"అని అన్నారు. హీరో నరేష్ అగస్త్య మాట్లాడుతూ "పైసా దుమ్ దుమ్' సాంగ్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. ఫరియా అబ్దుల్లా కూడా మా మూవీలో ఒక పాట పాడింది. ఆ పాటను త్వరలో వింటారు"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, జయకాంత్, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్ పాల్గొన్నారు.



# సోనియా గాంధీకి కోర్టు నోటీసులు..!

- పౌరసత్వం రాకముందే ఓటరు జాబితాలో ఆమె పేరు
- ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ
- వచ్చే ఏడాది జనవరి 6కు తదుపరి విచారణ



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి కోర్టు నోటీసులు జారీ అయ్యాయి. భారత పౌరసత్వం రాక ముందే ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారన్న ఆరోపణల నేపథ్యంలో దాఖలైన పిటిషన్‌పై రౌజ్ అవెన్యూలోని సెషన్స్ కోర్టులో మంగళ వారం విచారణ జరిగింది. అనంతరం సెషన్స్ కోర్టు సోనియాకు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది పవన్ నారంగ్ దీనిపై వాదిస్తూ.. సోనియాగాంధీకి పౌరసత్వం రాకముందే ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారని, అందుకోసం అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై పునఃపరిశీలన అవసరమన్నారు. 1980లో ఓటర్ల జాబితాలో పేరు కోసం కొన్ని నకిలీ పత్రాలను సృష్టించి ఉంటారని అనుమానం వ్యక్తంచేశారు. ఆ తర్వాత ఆమె పేరును తొలగించి.. మళ్లీ 1983లో తిరిగి చేర్చారన్నారు. ఈ రెండు కూడా సోనియాకు పౌరసత్వం రాకముందే జరిగాయన్నారు. దీనికి సంబంధించిన కొన్ని ఆధారాలను సమర్పించారు. వీటన్నింటినీ పరిశీలించిన కోర్టు.. వివరణ ఇవ్వాలని సోనియాతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 6న జరగనుంది. ఇక, గతంలో ఇదే విషయంలో మెజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనిని పిటిషనర్ సెషన్స్ కోర్టులో సవాల్ చేయగా.. ఈ నోటీసులు జారీ అయ్యాయి.

# ఎస్ఐఆర్ కొనసాగాల్సిందే

- రాష్ట్రాలకు స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
- బీఎల్ఓల భద్రతకు తగిన ఆదేశాలు జారీ చేస్తా
- అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటాం : ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఆ సవరణను సవాల్ చేస్తూ, దాని నిర్వహణలో ఎదురవుతోన్న పరిస్థితులపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్న బెంగాల్‌లో ఎస్ఐఆర్ జరుగుతోంది. ఈ ప్రక్రియలో భాగమైన బీఎల్ఓలు (బూత్ లెవెల్ అధికారులు), ఇతర అధికారులకు బెదిరింపులు రావడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనలను తమ దృష్టికి తీసుకురావాలని లేకపోతే గందరగోళ పరిస్థితులు ఎదురుకావొచ్చని హెచ్చరించింది. బీఎల్ఓలకు బెదిరింపులు, ఎస్ఐఆర్ ప్రక్రియలో అంతరాయాల గురించి తమ దృష్టికి తీసుకువస్తే.. వారి భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించింది. బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి పరిష్కార మార్గాలను అనుసరిస్తూ.. ఎస్ఐఆర్ జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ ప్రక్రియ నిర్వహణలో ఏవైనా అవాంతరాలు ఏర్పడితే.. అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటున్నామని ఎన్నికల సంఘం కోర్టుకు వెల్లడించింది. ప్రస్తుతం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండోదశ ఎస్ఐఆర్ కొనసాగుతోంది.

## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు

### ఇండిగో సంక్షోభంపై మోడీ



న్యూఢిల్లీ : ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని.. ప్రజలను వేధించడానికి కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్డీయే పక్ష సమావేశంలో ఆయన మాట్లాడారని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. "ప్రభుత్వం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలి. నియమనిబంధనలు మంచివే. అయితే వ్యవస్థను మెరుగుపర్చేందుకు వాటిని రూపొందించాలి. అవి ప్రజలను వేధించకూడదు'' అని ప్రధాని మాటలను కేంద్ర మంత్రి గుర్తుచేసుకున్నారు. "సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదు'' అని వెల్లడించారు. వారం రోజులకు పైగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దాంతో రోజుకు వందల సంఖ్యలో సర్వీసులు రద్దు, ఆలస్యమవుతున్నాయి. దాంతో ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే పడిగాపులు కాస్తూ ఇబ్బందిపడుతోన్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. ఇప్పటికీ అంతరాయాలు కొనసాగుతున్నాయి.

## ఇండోనేషియాలో అగ్నిప్రమాదం

### పలువురు మృతి



జకార్తా : ఇండోనేషియా రాజధాని జకార్తాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఏరియల్ సర్వే కోసం ఉపయోగించే డ్రోన్లు తయారు చేసే ఏడంతస్తుల కార్యాలయంలో మంగళవారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అనేకమంది అందులో చిక్కుకున్నట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ ఘటనలో 20మంది ప్రాణాలు కోల్పోగా అనేకమంది మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అగ్నికీలలు సమీపంలోని భవనాలకు వ్యాపించడంతో అక్కడి ప్రజలను ఇళ్లు ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. కార్యాలయ భవనంలోని మొదటి అంతస్తులో ఉన్న గోదాంలోని బ్యాటరీ పేలడంతో మంటలు అంటుకున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. మంటలు పైఅంతస్తులకు వ్యాపించడంతో భవనంలో అనేకమంది చిక్కుకున్నారని.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్నామని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలు ఆర్పడానికి శ్రమిస్తున్నాయన్నారు.

# రెండో రోజు వెల్లువలా పెట్టుబడులు



**మొదటి పేజీ తరవాత..**

రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది. ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది. అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3 వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.

హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9 వేలకి పైగా ప్రత్యక్ష–పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు. గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500–3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార–పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్ నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది.

పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు... ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ –రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ – రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్– రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) – రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) – రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ – రూ.300 కోట్లు, [illegible] ఇండియా (స్పెయిన్) – రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ – రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ – రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ – ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550–600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్–ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి.

మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది.

ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్ 20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ–స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరం టిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్–జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (సీఐబీసీ) తమ తొలి భారతీయ జీసీసీని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్–సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది. మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ–ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన–ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియో లో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌ను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ–యూఏఈ–ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు. బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్–సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ–ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు.



### ప్రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు...

ఫీఫా – ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకీ హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలిఫైయర్ 2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియా రోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.





# చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం

- అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- ఫ్యూచర్ సిటీలో స్టూడియోల ఏర్పాటుకు సహకరిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖులు సమావేశం

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి :**

తెలంగాణలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ –2025 రెండో రోజున "సృజనాత్మక శతాబ్దం – వినోద రంగం భవిష్యత్తు'' అన్న అంశంపై జరిగిన చర్చల్లో చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా వారు ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఫిల్మ్ డెవల్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో పాటు సినిమా పరిశ్రమకు చెందిన నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు. ప్రముఖ నటులు చిరంజీవితో పాటు రితేష్ దేశ్‌ముఖ్, సుభాష్ ఘాయ్, అల్లు అరవింద్, సురేష్ బాబు, నటులు జెనీలియా దేశ్‌ముఖ్, అక్కినేని అమల, అనిరుధ్ రాయ్ చౌదరి, శ్యాం ప్రసాద్ రెడ్డి, జోయా అక్తర్, చుంకీ పాండేలతో పాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ రంగానికి చెందిన ప్రముఖులు ఉన్నారు.

# ఆర్థిక రంగానికి బూస్టర్ డోస్ పర్యాటకమే

**మొదటి పేజీ తరవాత..**




ఇంజిన్‌గా చేసుకొని అద్భుతమైన ఆర్థిక పురోగతి సాధించాయి. తెలంగాణలోనూ ఈ రంగానికి అపారమైన సామర్థ్యం ఉంది," అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.హాస్పిటాలిటీ, హస్తకళలు, రవాణా రంగాల్లోని వేలాది ఎంఎస్ఎంఈలకు ఇది జీవనాధారమని చెప్పారు, తెలంగాణ పర్యాటక రంగాన్ని పునరుద్ధరించడానికి, ప్రాచుర్యం, ప్రచారం కల్పించాడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొత్త పర్యాటక విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడానికి విస్తృత స్థాయి ప్రోత్సాహకాలు ఉన్నాయని తెలిపారు. 2047 నాటికి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో పర్యాటక రంగం వాటాను 10%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ప్రకటించారు.

శాతవాహనుల కాలం నుంచి కాకతీయుల శిల్పకళ, కుతుబ్ షాహీ సమాధులు, చారిత్రక కట్టడాల వరకు రాష్ట్ర నిర్మాణ కళా వారసత్వాన్ని మంత్రి కొనియాడారు. కాకతీయ కళా తోరణం వంటి అద్భుతమైన నిర్మాణ సంపదను పర్యాటకులు తప్పక సందర్శించాలన్నారు.రాష్ట్ర పండుగలు, ఉత్సవాలు, హస్తకళలైన చేనేత, స్థానిక కళాకారుల పనితనం చిన్న వ్యాపారాలకు, సాంప్రదాయ జీవనోపాధికి మూలస్తంభాలని నొక్కి చెప్పారు. పోతన కవితల్లో ప్రతిబింబించే తెలంగాణ ప్రజల దయ, నిజాయితీ వంటి ఉన్నత విలువలను ప్రపంచానికి చాటిచెప్పాలన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఒక సాంస్కృతిక, సామాజిక విప్లవంగా మంత్రి అభివర్ణించారు. ఈ పథకం ద్వారా మహిళలు సులభంగా ప్రాంతీయ పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించడం, తద్వారా సాంస్కృతిక అవగాహన, సామాజిక సుసంపన్నత లభిస్తాయని ఆయన అన్నారు. పర్యాటకుల కోసం అత్యాధునిక మౌలిక సదుపాయాలు, భద్రత, వసతి సౌకర్యాలను కల్పించాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. లగ్జరీ నుండి బడ్జెట్ వసతి వరకు ఏర్పాట్లు, సుదీర్ఘ ప్రయాణాలకు అనుకూలమైన రోడ్డు పక్కన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. నూతన పర్యాటక వెబ్‌సైట్ ద్వారా రవాణా, వసతి, భద్రత, ఆకర్షణల గురించి సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు.. పెట్టుబడిదారులు.. పరిశ్రమ నిపుణులు.. అందరూ కలిసి తెలంగాణ పర్యాటక సంపదను జాతీయ–అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేద్దాం. సాంస్కృతికంగా సమృద్ధిగా, ఆతిథ్యంతో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తెలంగాణను నిలుపుదాం" అని మంత్రి జూపల్లి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు, అడిషనల్ పీసీసీఎఫ్ సునీతా భగవత్, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, ఎక్స్పీరియం చైర్మన్ రాందేవ్ రావు, ఆపరేషన్స్ (దక్షిణ & అంతర్జాతీయ), ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాత్ వర్మ, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ.వి.రావు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

- మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు ఎగ్జామ్స్
- రాష్ట్ర విద్యాశాఖ ప్రకటన
- ఒక్కో పరీక్షకు నాలుగు రోజులు గ్యాప్!



**మొదటి పేజీ తరవాత..**

మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే జరుగుతాయని తెలిపింది. చివరి 15 నిమిషాల్లోనే పార్ట్ బి ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుందని పేర్కొంది.

పరీక్ష తేదీల షెడ్యూల్...

మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్ (తెలుగు),మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్ (హిందీ),మార్చి 23న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్),మార్చి 28న గణితం,ఏప్రిల్ 2న భౌతిక శాస్త్రం,ఏప్రిల్ 7న జీవశాస్త్రం,ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్,ఏప్రిల్ 15న OSSC మెయిన్ లాంగ్వేజ్ పేపర్ I,ఏప్రిల్ 16న OSSC మెయిన్ లాంగ్వేజ్ పేపర్ I I,..ఒక్కో పరీక్షకు నాలుగు రోజుల గ్యాప్!ఈ సారి పరీక్ష తేదీల షెడ్యూల్లో అధికారులు స్వల్ప మార్పులు చేశారు. పరీక్షకు.. పరీక్షకు మధ్య ఒకట్రెండు రోజులు విరామం ఇవ్వనున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నారు. సీబీఎస్ఈ పరీక్షల్లోనూ ఇదే తరహా వ్యవధి ఇస్తున్నారు. దీంతో మన దగ్గర సైతం ఇదే పద్ధతి అనుసరించాలని నిర్ణయించారు. కొన్ని పరీక్షలకు ఒక రోజు.. మరికొన్ని పరీక్షలకు రెండు రోజుల గ్యాప్ రానున్నది. అయితే పరీక్షల మధ్యలో రంజాన్, ఉగాది, మహావీర్ జయంతి, శ్రీరామ నవమి వంటి పండుగలు రానున్నాయి. దీంతో కొన్ని పరీక్షలకు నాలుగు నుంచి ఐదు రోజులు గ్యాప్ ఉండనున్నది.



# నేడు గోబల్ సమ్మిట్‌కు స్కూల్ విద్యార్థులు

- ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులు మాత్రమే
- ఎంపిక బాధ్యత రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ది

**వుదయం, హైదరాబాద్ :**

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించడానికి ప్రత్యేకంగా ఎంపిక చేసిన కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆయా పాఠశాలలను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఎంపిక చేస్తారని, కేవలం ఎంపిక చేసిన ఈ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు అనుమతిస్తున్నట్లు ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి మిగిలిన రోజుల్లో ఎవరెవరికి ప్రవేశ ఉంటుందనే విషయమై బుధవారం వెల్లడిస్తామని ఆ ప్రకటనలో తెలిపారు.



# చెన్నుపాటి ఆశయాలను కొనసాగిద్దాం

**మొదటి పేజీ తరవాత..**

లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన చెన్నుపాటి లక్ష్మయ్య వర్థంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బ్రిటిష్ నియంతృత్వాన్ని ఎదురించి ఉపాధ్యాయ ఉద్యమం కోసం పోరాడిన నేతగానే కాకుండా సామాజిక స్పృహతో ప్రజల కష్టాల పట్ల కూడ పోరాటాలు చేసిన నేతగా చెన్నుపాటి గారు నిలిచారు. ఉపాధ్యాయులు నేడు పొందుతన్న పెన్షన్, ఇంక్రిమెంట్లు, నెలనెల జీతాలు ఇలాంటి అనేక సౌకర్యాలను పోరాటాల ద్వారా సాధించి పెట్టిన ఉద్యమ నేతగా ఆయనను గుర్తు చేసుకుంటూ, నేటి పాలకులు అవలంభిస్తున్న విధానాలు కూడ బ్రిటిష్ పాలనను పోలి ఉన్నాయని అందుకే చెన్నుపాటి గారు చూపిన బాటలో పోరాటం చేసి ప్రభుత్వ తిరోగమన విధానాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు యస్‌టిఎఫ్ఐ పూర్వ ఉపాధ్యక్షులు యం. సంయుక్త మాట్లాడుతూ మానవ సంబంధాలు నిలుపడంలో విద్యా ప్రైవేటీకరణను వ్యతిరేకించడం ప్రజలతో ఉపాధ్యాయులు సత్సంబంధాలు కలిగి ఉండడం లాంటి లక్షణాలు చెన్నుపాటి నుంచి నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పత్రిక ప్రధాన సంపాదకులు పి. మాణిక్‌రెడ్డి, ప్రచురణల కమిటీ కన్వీనర్ యస్‌వై. కొండల్‌రావు, సీనియర్ నాయకులు డి. మస్తాన్‌రావు, ఇంద్రజిత్, యన్. రమేష్, నరసింహారెడ్డి, యం. వెంకటేశ్వర్లు, టాప్రా ఉపాధ్యక్షులు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి

**మొదటి పేజీ తరవాత..**

అవినీతిపరులు కులం, మతం, విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులు బాబాలు ,సన్యాసులు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాస్వామిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. అందుకే తెలంగాణ విద్యా కమిషన్ తన సిఫార్సులలో తెలంగాణలోయూనివర్సిటీలలో ఎన్నికలు నిర్వహించాలని తెలిపిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే ఆగస్టు 25న ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన సభలో విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని అప్పుడే రాజకీయ వ్యవస్థలో అభివృద్ధి ,ప్రజాసేవ చేసే రాజకీయలు ఉంటాయని ప్రకటించారని గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో బుధవారం ముఖ్యమంత్రి సభకు హాజరవుతున్న సందర్భంగా కూడా విద్యార్థులు ఎన్నికలు నిర్వహణపై ప్రకటించి, విధివిధానాలు, ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## సీఎం ప్రజావాణిపై

# హరీశ్‌రావు నిరాధార ఆరోపణలు



**మొదటి పేజీ తరవాత..**

ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం కాలేదని హరీశ్‌రావు విమర్శించారని, అసలు ఆ వ్యక్తి ఎవరో తమ రికార్డుల్లో లేదన్నారు. హరీశ్‌రావు తన గౌరవాన్ని కాపాడుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. కనీసం కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేని ప్రగతి భవన్ ఇనుప కంచెలను బద్దలు కొట్టి ప్రజా భవన్‌గా మార్చి, సీఎం ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్పించారని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున తాను, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ రెగ్యులర్‌గా ప్రజావాణి నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చిన్నారెడ్డి వివరించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. **RNI No.: TELTEL/2000/00272.** E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.